
# ఉత్తమ పురుషుడు

## బ్రహ్మర్షి తటవర్తి వీరరాఘవరావు



బ్రహ్మర్షి పత్రీజీ ఆశీస్సులతో....

# ఉత్తమ పురుషుడు




రచన & ప్రచురణ : తటవర్తి వీరరాఘవరావు



ప్రథమ ముద్రణ : నవంబరు, 2024

కాపీలు : 2,000

వెల : రూ. 70/-



పుస్తకముల కొరకు

**తటవర్తి వీర రాఘవరావు**

తటవర్తివారి వీధి, భీమవరం-1. ప॥గో॥జిల్లా. ఆం.ప్ర.

సెల్ : 9440309812

## తటవర్తి దంపతుల Zoom కార్యక్రమాలు చూడాలంటే?

**a)** ప్రతిరోజూ ఉదయం **Zoom** లో **4 to 6.30 a.m. Silence Meditation** మరియు **6.30 to 7.30 a.m.** వరకు **ఆత్మజ్ఞాన సందేశాలు**

**Zoom I.D. :2413823868, Password : RAO**

**b)** పై కార్యక్రమము **6.30 to 7.30 a.m.** వరకు **Youtube**లో కూడా **Live** ఇవ్వబడుతుంది.

**c)** ఎవరైతే **TVR & TRL Whatsapp** గ్రూపులో వుంటారో వారికి **Zoom Link & You Tube Links** మరియు తటవర్తి దంపతుల క్లాసుల వివరాలు పంపడం జరుగుతుంది. వారు **సింధూర: 8555995217** నెంబరు తప్పనిసరిగా **save** చేసుకోవాలి.

**d)** తటవర్తి వారి వాట్సాప్ గ్రూపులో జాయిన్ కావాలనుకునేవారు వీరిని సంప్రదించండి. సింధూర: 85559 95217, మధు: 78939 17364 లేకపోతే **www.tst.org.in Open** చేసిన తర్వాత **Join in Whatsapp group** లింక్ మీద నొక్కండి.

## తటవర్తి దంపతుల YouTube ఛానెల్ Subscribe చేసుకోవాలంటే

**a) Whatsapp group** లో మీకు పంపబడుతున్న **Youtube** లింక్ మీద నొక్కినప్పుడు **Tatavarthy Veera Raghava Rao** ఛానెల్ **open** అవుతుంది. **Open** అవ్వగానే **subscribe** కనిపిస్తుంది. దాని మీద నొక్కితే **subscribe** అవుతారు. ప్రక్కనే వున్న **bell button** నొక్కితే ప్రతీ రోజు వచ్చే వీడియోలు చూడవచ్చు.

లేకపోతే **www.tst.org.in/videos/** ఓపెన్ అయిన తరువాత **I** లో **Tatavarthy Veera Raghava Rao** పేరు మీద నొక్కండి. **II & III** లో వున్న పేరు మీద నొక్కండి. ఛానెల్స్ **Open** అవుతాయి. **Open** అవ్వగానే **subcribe** కనిపిస్తుంది. దాని మీద నొక్కితే **subscribe** అవుతారు. ప్రక్కనే వున్న **bell button** నొక్కితే ప్రతీ రోజు వచ్చే వీడియోలు చూడవచ్చు.

# ఎవరు ఉత్తమ పురుషుడు?

గౌతమ బుద్ధుడు ఎన్నో బోధలు చేసేవాడు. ఆయన బోధించేది ప్రతీది ఆచరణీయమే. బుద్ధుని బోధలు అర్థం చేసుకుని ఆచరిస్తే ఎవరైనా దుఃఖం నుంచి బయటపడతారు. అంత గొప్పవి బుద్ధుని బోధలు. అందుచేత ఆయన చేసిన బోధలలో ప్రస్తుతం ఈ క్రింద చెప్పబడిన బోధ గురించి తెలుసుకుందాం.

**"అంధవిశ్వాసాల అంతు చూసినవాడు, నిర్వాణ తత్వ విజ్ఞాన మెరిగినవాడు, భవబంధముల సదా బదులు చేసిన వాడు, తృష్ణా రహితుడు, ఉత్తమ పురుషుడు".**

ముందు 'ఉత్తమ పురుషుడు' అంటే తెలుసుకుందాం. ఉత్తమ పురుషుడు అంటే చాలా ఉత్తమమైనవాడు, బాగా బుద్ధి పెంచుకున్నవాడు, జ్ఞానం సంపాదించుకున్నవాడు అని తెలుసుకోవాలి. అటువంటి ఉత్తమ పురుషుడి లక్షణాలు ఎలా వుంటాయో బుద్ధుడు చెప్పడం జరిగింది.

అంధవిశ్వాసాలు అంటే మూఢ నమ్మకాలు. అంతు చూసివారు అంటే మూఢ నమ్మకాలు వదిలేసిన వారు. నిర్వాణ తత్వ విజ్ఞాన మెరిగినవారు– అంటే మోక్షం యొక్క గొప్పతనం తెలిసినవారు. భవబంధముల అంటే సంసార భంధం నుండి సదా బదులు చేసిన వారు అంటే బయటపడిన వారు.

తృష్ణా రహితుడు అంటే కోరికలు లేనివాడు. ఉత్తమ పురుషుడు అంటే ఈ లక్షణాలు ఎవరికైతే ఉంటాయో వారు మానవులందరి కంటే గొప్పవాడు అని తెలుసుకోవాలి.

## 1) "అంధ విశ్వాసాల అంతు చూసినవాడు" :-

ఇక్కడ మళ్ళీ మనం ఆయన చెప్పినటువంటి ప్రతీ పదం యొక్క అర్థం తెలుసుకునే ప్రయత్నం చేద్దాం. అప్పుడు మనకి ఆ సందేశం యొక్క

అర్థం పూర్తిగా అవగాహన అవుతుంది. అంధ విశ్వాసాల అంతు చూసినవాడు అంటే మూఢనమ్మకాలు లేనివాడు అని చెప్పుకోవచ్చు. నేను పత్రి గారిని పదేపదే ప్రస్తావించడానికి ముఖ్య కారణం ఏమిటంటే ఆయన నుంచే ఇవన్నీ నేర్చుకున్నాను, అవగాహన చేసుకున్నాను.

పత్రి గారు ముందు అందరిలో ఉన్నటువంటి మూఢనమ్మకాలు తొలగించే ప్రయత్నం చేసేవారు. ఎందుచేతనంటే? ఈ మూఢనమ్మకాలు వున్నవారు ఏ పని చేసినా మూడు రకాలుగా చేస్తూంటారు.

1) పూర్వం నుంచి, తరతరాల నుంచి ఆచారంగా వస్తుందని చేస్తారు.

2) అందరూ చేస్తున్నారని చేస్తూ ఉంటారు.

3) ఎవరో పెద్దలు, పండితులు చెప్పారని చేస్తుంటారు.

మూఢనమ్మకాలతో ఉన్నవాళ్లు ఈ మూడు రకాలుగా ఉంటారు.

కొంతమంది తరతరాల నుండి వస్తుందని ఆచరిస్తూ వుంటే కొంతమంది ఎక్కువ జనం ఏది చేస్తుంటే అదే చేస్తూ ఉంటారు. ఇంకా కొంతమంది పెద్దపెద్ద వాళ్లు చెప్తున్నారు, అంత పెద్ద వాళ్ళు ఎందుకు చెప్తారు? అనే అభిప్రాయంలో వాటిని అనుసరిస్తూ ఉంటారు.

అందుచేత వారు అలా ఎందుకు ఆచరిస్తారంటే? వారిలో వివేకం లేకపోవడం వల్ల, అంటే ఆలోచించగలిగే శక్తి, నిర్ణయించుకో గల శక్తి వారికి లేదు. అలాగే బుద్ధి వికసించని వారికి వివేకం ఉండదు. ముఖ్యంగా ఎవరిలో అయితే తమో గుణ, రజోగుణ లక్షణాలు ఉంటాయో అలాంటి వారంతా ఈ రకంగా ప్రవర్తిస్తూ ఉంటారు.

సాత్విక గుణంలోకి వచ్చినా కూడా ఇంకా బుద్ధి బాగా వికసించక పోవడం వల్ల ఈ రకంగా ప్రవర్తిస్తూ ఉంటారు. తమోగుణంలో ఉన్నవారు పూర్వం నుంచి వచ్చేదే ఆచరిస్తూ ఉంటారు అదే కరెక్ట్ అంటారు, వాదిస్తారు కూడా. రజోగుణంలోకి వస్తే అందరూ చేస్తున్నారు కదా? అని అదే ఆచరిస్తారు.

సాత్విక గుణంలోకి వచ్చేసరికి ఏదో పండితులు, గొప్ప గొప్ప ఉప న్యాసాలు ఇచ్చేవారు, లేదా శాస్త్రాలలో ఉన్నటువంటి విషయాలు బట్టిపట్టి

అనర్గళంగాచెప్తూ ఉంటారు. అంత గొప్ప వారు చెబుతున్నప్పుడు, వాళ్ళు చెప్పింది కరెక్ట్ కాకుండా ఎలా ఉంటుంది? అనే అభిప్రాయంలో ఉంటారు. కానీ వివేకం ఉపయోగించరు.

ఎవరికైతే బుద్ధి బాగా వికసిస్తుందో! ప్రతి విషయం ఆలోచించ గలుగుతారో! వాళ్లు జాగ్రత్తగా ఆలోచిస్తారు. తాము అంతకు ముందు ఆచరించేది, ఇప్పుడు యోగుల లాంటివాళ్ళు, జ్ఞానులు చెప్పిన విషయాలు బేరీజు వేసుకుంటారు, మంచి చెడు విశ్లేషణ చేస్తారు.

అవసరమైతే కొన్ని గ్రంథాలు చదువుతారు. ఉపనిషత్తులని, వేదాలని, భగవద్గీతని, పురాణాలని, ఇంకా గొప్ప గొప్ప యోగులు చెప్పినటువంటి విషయాలు అవన్నీ కూడా వాళ్ళు చదువుతారు, అధ్యయనం చేస్తారు. అప్పుడు పండితులు చెప్పేది ఒకరకంగా, యోగులు చెప్పే సత్యం ఇంకొక రకంగా ఉంటుందని వాళ్ళకి అర్థం అవుతుంది.

పత్రిగారు పరిచయమైనప్పుడు ఆయన ఏమన్నారంటే? విగ్రహారాధన వద్దు, సత్యారాధన చేయాలన్నారు. సాధారణంగా ఈ మూఢత్వంలో, మూర్ఖత్వంలో ఉన్నవారు సత్యారాధన చేయమన్నా కూడా వదిలిపెట్టి విగ్రహారాధన ఎందుకు వద్దంటున్నారు? అన్నదే ఆలోచిస్తారు. మొదట్లో నాకు కూడా అదే ఆలోచన వచ్చింది.

ఎందుకంటే ఆచారంగా అందరూ విగ్రహారాధనే చేస్తున్నారు. అందుకే నేను వెంకటేశ్వరస్వామి మందిరం కట్టించాను. వెంకటేశ్వరస్వామి అంటే నాకు ఎంతో ఇష్టం. అక్కడ రోజూ పూజలు అవి చేస్తూ ఉంటే పత్రిగారు విగ్రహారాధన వద్దన్నాడు. ఇదేంటి ఈయన ఇలా చెప్పాడు అని చాలా గందరగోళ పడ్డాను.

కానీ సత్యం గురించి ఎవరూ చెప్పలేదు, అందుచేత పూజలే చేసేవాణ్ణి. పత్రిగారు ఎప్పుడైతే సత్యారాధన అన్నారో! అప్పుడు సత్యం అంటే ఏమిటి? అన్నది ఆలోచించాను! అప్పుడు తెలిసింది సత్యమంటే దైవమని తెలుసుకున్నాను. పత్రిగారు సత్యారాధన చేయమన్నాడు అంటే దైవాన్ని అరాధించమన్నాడు కాని, ఆరాధన మానమనలేదు కదా? అని అర్థమయ్యింది. అప్పుడు దైవమంటే ఆత్మ

అని తెలుసుకున్నాను. ఆత్మను అంటే సత్యాన్ని ఆరాధించే మార్గమే "శ్వాసమీద ధ్యాస" అని తెలుసుకున్నాను. అదే వివేకం అంటే.

అప్పుడు విగ్రహారాధన ఎందుకు వద్దన్నారు? సత్యారాధన ఎందుకు చేయమన్నారు? అన్నది ఆలోచించాను. అసలు సత్యం అంటే ఏమిటి? అని అధ్యయనం చేస్తే తెలిసింది. సత్యమే భగవంతుడు అని, సృష్టిలో ఉన్నదే సత్యమని, ఆ సత్యం నుంచి అన్ని ఉద్భవించాయని, ఆ సత్యం నుంచి ఉద్భవించినవన్నీ అదృశ్యమైపోయేవే, వాటిని అసత్యము అంటారు అని తెలుసుకున్నాను. ఒక రకంగా చెప్పాలంటే? కంటికి కనిపించేవన్నీ కూడా అసత్యాలే.

కంటికి కనిపించనిదే సత్యం, శాశ్వతమైనదే సత్యం అని తెలుసుకున్నాను. ఇవన్నీ పూర్వజన్మ సంస్కారమో! ఏమో! నాకు తెలియదు కానీ ఆ రకంగా విచారించడం జరిగింది. ఎవరైతే ఆనందంగా జీవించాలని, దుఃఖం నుంచి బయట పడాలని కోరుకుంటున్నారో! ఆ రకమైన స్థితి కావాలి అంటే సత్యాన్ని ఆశ్రయించాలి అంటే భగవంతుని ఆశ్రయించాలి, దానికి ధ్యానం చెయ్యాలి అని తెలుసుకున్నాను.

అంతకు ముందు పత్రిగారు పూజ మానాలి అని చెప్పినా కూడా భయపడేవాడిని. ఏ విగ్రహం చూసినా దేవుడనే భావంతో రెండు చేతులు దగ్గరకు వచ్చేవి. చేతులు అలా దగ్గరికి రాకుండా, ఎప్పుడైనా విగ్రహం చూసినప్పుడు నమస్కరించకుండా వెళ్లాలి అంటే ఎంతో భయపడేవాడిని.

ఎప్పుడైతే సత్యం యొక్క గొప్పతనం తెలుసుకున్నానో! అప్పటినుంచి సత్యాన్ని ఆశ్రయిస్తున్నాను, సత్యాన్ని ఆరాధిస్తున్నాను. మెల్లిగా "శ్వాస మీద ధ్యాస" ధ్యానం చేయడం వల్ల నాలోని భయం కొన్నాళ్ళకి పోయింది.

అప్పటినుంచి ఆ సత్యాన్నే అందరికీ బోధించడం మొదలు పెట్టాను. ఈ వివేకం లేకపోతే చాలా మంది సత్యానికి దూరమైపోతారు. అందుచేత గమనిస్తే విగ్రహారాధన చేసేవారు మూడు రకాలుగా కనిపిస్తారు.

ఆచారంగా వస్తుందని చేసేవారు ఉంటారు, అందరూ చేస్తున్నారని చేసేవారుంటారు, పెద్దలు, పండితులు చెప్పారని చేసేవారు వుంటారు. అందుచేత

విచారణ చేసి సత్యాన్ని తెలుసుకుని ధ్యానం చేసేవారు బాగా ఎదిగిన వారి క్రింద లెక్క.

అలాగే పత్రిగారు మాంసాహారం వద్దు అని చెప్పారు. పత్రి గారు చెప్పిన సత్యాలు లోక విరుద్ధంగా అంటే లోకంలో ఆచరించే దానికి విరుద్ధంగా వుంటాయి. అందుకే జనం చాలా కన్ఫ్యూషన్ లో ఉంటారు. ఆయన చెప్పింది అర్థం చేసుకోగలిగినవారు అతి తక్కువ శాతం ఉంటారు. అందుకే పండితుల సభలకి జనం వేలు, లక్షలు ఉంటారు, యోగుల సభకి వందల్లోనే జనం వుంటారు.

ఇప్పుడు మన దగ్గరకి కూడా చాలా తక్కువ మందే వస్తారు, ఎందుకంటే? మనం సత్యమే చెప్తాం, సత్య విరుద్ధమైనది మనం చెప్పం కాబట్టి. మేము ఎక్కువ ఆత్మ గురించి, ఆత్మ జ్ఞానం గురించి చెప్తాం. అసత్యమైన దేహానికి, ప్రపంచానికి చాలా తక్కువ ప్రాముఖ్యం ఇస్తాం. కాని ప్రపంచమంతా అసత్యంలోనే జీవిస్తున్నారు. ప్రపంచంలో ఉన్నవి అన్నీ అసత్యమే. అందుకే మేము ఈ సంసారం, సంపదలు లాంటి వాటికి లీస్ట్ ప్రయారిటీ ఇస్తాం. శాశ్వతంగా ఉండే ఆత్మకి, ఆత్మ జ్ఞానానికి, ఆత్మ ఉన్నతికి, ఆత్మ లాభానికి, ఆత్మ ఎదుగుదలకి టాప్ ప్రయారిటీ ఇస్తాం.

ఇక్కడ ఎవరిది తప్పు కాదు, ఎవరి స్థాయిలో, ఎవరి అవగాహనలో వారు ఆచరిస్తూ ఉంటారు. తెలుసుకోండి సత్యాన్ని ఆశ్రయించేవాడు మోక్షానికి దగ్గరగా ఉన్నట్లు లెక్క. అసత్యాన్ని ఆశ్రయించిన వాళ్ళు మోక్షానికి దూరంగా ఉంటారు. మోక్షానికి దగ్గరగా వచ్చిన వాళ్ళు దుఃఖం నుంచి బయట పడుతూ ఉంటారు. మోక్షానికి దూరంగా ఉన్న వాళ్ళు ఎక్కువ దుఃఖ పడుతూ ఉంటారు.

అందుచేత పెద్దలు, యోగులు, బుద్ధుడు, పత్రిగారి లాంటివారు ఏం చెప్పారంటే? ఈ అంధ విశ్వాసాలు వదలాలి అన్నారు. ఈ అంధ విశ్వాసాలు అంటే మూఢనమ్మకాలు మతపరమైనవి ఉంటాయి, కులపరమైనవి ఉంటాయి, కుటుంబపరమైనవి ఉంటాయి, ప్రాంతీయమైనవి ఉంటాయి, దేశీయమైనవి కూడా ఉంటాయి.

ఊరికే అవగాహన కోసం కొన్ని ఉదాహరణలు తెలుసుకుందాం. హిందూమతంలో ఉన్నటువంటి అంధ విశ్వాసం ఏమిటంటే? బొట్టు పెట్టుకోవడం. బొట్టు పెట్టుకుంటే పుణ్యము, పెట్టుకోకపోతే పాపం అంటూ ఏమీ లేదు, అది ఎవరి ఇష్టం వారిది.

అదే క్రిస్టియన్లైతే బొట్టు పెట్టుకుంటే పాపం అన్నట్టుగా భావిస్తారు. క్రిస్టియన్స్ ఎవరైనా బొట్టు పెట్టుకుంటే ఎంతో హీనంగా చూస్తారు. ఆ మతం యొక్క అంధవిశ్వాసమది. ఇప్పుడు పెట్టుకుంటే ఎవరికి కావాలి? పెట్టుకోకపోతే ఎవరికి కావాలి? అదే ముస్లింలలో ఉండే అంధ విశ్వాసం ఏమిటంటే ఆడవారు బురఖా కప్పుకుంటారు. అక్కడ బురఖా కప్పుకోకపోతే పెద్ద పాపం చేసినట్లే లెక్క. అది వారి మతం యొక్క విశ్వాసం. అలాగే ఏ మతం యొక్క అంధ విశ్వాసం ఉన్నవారు, ఆ మతం తాలూకు ఆభరణాలు ధరిస్తారు.

చూడండి హిందువులైతే మెళ్లో గొలుసు వేసుకుంటారు. అందులో ఆంజనేయస్వామో, లక్ష్మీదేవో, వెంకటేశ్వర స్వామివో ఉంటాయి. అదే క్రిస్టియన్లైతే సిలువ దండలు వేసుకుంటారు. వాళ్లు . ముస్లింలైతే చంద్రవంక పెట్టుకుంటారు. ఇలా ఎవరి నమ్మకం వారిది. అలాగే ఉంగరాలు ఉంటాయి. అందరూ పెట్టుకుంటారు. ఉంగరాల మీద కూడా ఆ మత విశ్వాసాలు కనిపిస్తూ వుంటాయి.

సృష్టిలో మీరు ఏం పెట్టుకున్నారు? ఏం వేసుకున్నారు? ఎలా వున్నారు? అన్నవి అనవసరం. మీరు  సత్యాన్ని ఆశ్రయిస్తున్నారా? లేదా? సత్యంలో జీవిస్తున్నారా? లేదా? అన్నది ముఖ్యం.

ఒకవేళ మీలో ఏరకమైన ప్రత్యేకతలు వున్నా అంధ విశ్వాసం వున్నట్టే! కారణం  అందరూ ఆత్మలే! అందరూ ఒకటే! ఇంక ఈ భేదాలు ఎందుకు వుంటాయి? బేధాలు చూపిస్తున్నారు అంటే అంధ విశ్వాసం ఉన్నట్టే! అంటే ఇంకా సత్యం తెలియదనేగా?  అందుకే పత్రి గారు చేతికి కట్టుకున్న తాళ్లు తీయించేస్తారు.

ఏదైతే బుద్ధుడు చెప్పాడో! అదే పత్రిగారు చేయించారు. అందుచేత

ఎవరు గొప్పవారు? ఎవరు ఉత్తమ పురుషులు? అంటే బుద్ధుడి లెక్కలో 'అంధ విశ్వాసాల అంతు చూసినవాడు' అంటే వదిలేసిన వాడు. ఉంటే ప్రమాదమేమీ లేదు, కొన్ని జన్మలు పెరుగుతాయి అంతే. పత్రిగారు చెప్తారు కదా కంగారేమీ లేదు కావాల్సినన్ని జన్మలు తీసుకోవచ్చు అని.

కానీ ఎవరికైతే నేను ఈ దుఃఖం నుంచి శాశ్వతంగా బయటపడాలి అనేటువంటి కాంక్ష ఉంటుందో! వాళ్లు ముందు ఈ అంధవిశ్వాసాల నుంచి బయటపడాలి.

## 2) "మోక్షం పొందాలనే తీవ్ర తపన వున్నవాడు" :-

బుద్ధుడు ఇంకా ఏం చెప్పాడంటే? "నిర్వాణ తత్వ విజ్ఞానమెరిగిన వాడు" అన్నారు. అంటే మోక్షం యొక్క గొప్పతనం తెలిసినవాడు అని తెలుసుకోవాలి.

అందుచేత అసలు మోక్షం ఎందుకు? మోక్షం పొందితే వచ్చే లాభం ఏమిటి? మోక్షం యొక్క గొప్పతనం ఏమిటి? ఇదంతా తెలుసుకున్నవాడై వుండాలి. అటువంటి వాడికే మోక్షం పొందాలి అనేటువంటి కాంక్ష ఉంటుంది. అటువంటి వాడిని ముముక్షువు అంటారు.

శంకరాచార్యుల వారు చెప్పినా, షిరిడి బాబా చెప్పినా, ఎవరు చెప్పినా అదే చెపుతారు. మరి ఆ కాంక్ష ఎవరికి ఉంటుంది? ఆ కోరిక ఎవరికి వుంటుంది? అంటే? దాని గొప్పతనం తెలిసిన వాడికి, ఆ లాభం తెలిసినవాడికి ఉంటుంది.

అలా ముముక్షువు స్థితికి రావాలి అంటే 350 జన్మలు దాటి వుండాలి. ఈలోపు జన్మల్లో ఉన్న వాళ్ళకి మోక్షం మీద ఆసక్తి ఉండదు. ఎంతసేపు భోగం, సుఖాలు, సరదాలు అన్న వాటిమీదే ఆసక్తి వుంటుంది.

మరీ ప్రారంభ జన్మల్లో అయితే ఖానా, పీనా, సోనా తప్ప ఇంక ఏమీ వుండదు. అన్నీ జంతు లక్షణాలే వుంటాయి. జంతువుల్ని చూడండి ఆ మూడు తప్ప వాటికి ఇంకేమైనా కావాలా? ఇంక ఏ గొడవైనా ఉంటుందా? అంటే అంతకన్నా ఇంకేమీ ఉండదు. తినడం, త్రాగడం, పడుకోవడం. అలా

జీవించేవారు తమోగుణంలో ఉన్నట్టు.

రజోగుణంలో వున్నవారు నేనే గొప్పవాణ్ణి అనిపించుకోవాలి, గొప్పవాడు కావాలి అనుకుంటారు. అందరి మీద పెత్తనం చెలాయించాలి అన్న స్థితిలోకి వస్తారు. వారిని కాదన్న వాళ్ళ మీద కోపం కూడా ఉంటుంది. ఈ రజో గుణంలోనూ, తమోగుణంలోనూ చేయకూడని పనులు ఎన్నో చేస్తారు. అందుచేత కష్టాలు వస్తాయి.

ఇంకా కొంతమంది మనం చూస్తున్నాం పెళ్ళాలు సంపాదించింది కూడా తీసేసుకుంటారు. ఇప్పుడు గవర్నమెంట్ వారు పెన్షన్ ఇస్తున్నారు. ఆ డబ్బులు కూడా మగాళ్ళకి ఇచ్చేయాలి. తండ్రి ఉంటే తండ్రికి ఇవ్వాలి, మొగుడు ఉంటే మొగుడుకి ఇవ్వాలి.

కొంతమంది పదవులు తీసుకుంటారు, కాని ప్రజల్ని పట్టించుకోరు. చేయకూడని అక్రమాలు చేసి సంపాదిస్తారు. చివరకు పైకి వెళ్ళిపోతాడు, సంపాదించడం కోసం చేసిన పాపాలు మాత్రం కూడా వస్తాయి. దానివల్ల మళ్లీ ఇంకొక జన్మ తీసుకుని ఎన్నో కష్టాలు పడతాడు.

ఇలా కొన్ని జన్మల్లో కష్టాలు పడుతూ ఉంటే ఎందుకీ కష్టాలు? అనే ఆలోచన మొదలవుతుంది. అప్పుడు మెల్లిగా గురువుని పట్టుకొని మంచిగా ఉండాలి, తప్పులు చేస్తే మళ్ళీ కష్టాలు వస్తాయని తెలుసుకుంటాడు. మంచిగా ఉండటానికి ప్రయత్నిస్తూ కొన్ని మంచి పనులు చేస్తూ వుంటారు.

సాత్విక గుణంలోకి వస్తారు. మెల్లిగా తప్పులన్నీ మానేసి పుణ్యకార్యాలు, సత్కర్మలు చేస్తూ ఉంటారు. తర్వాత మంచి జన్మలే వస్తాయి, కష్టాలు తప్పుతాయి కాని జన్మఅన్నాక చాలా బాధలుఉంటాయి, కొన్ని రకాలైనటువంటి ఇబ్బందులు ఉంటాయి.

చూడండి ప్రకృతి వైపరీత్యాలు అంటే తుఫానులు, భూకంపాలు, వరదలు లాంటివి వచ్చినప్పుడు ఎన్నోబాధలు పడతారు. అలాగే యుద్ధాలు జరిగితే ఇక చెప్పనక్కరలేదు. అలా ఎన్నో బాధలు పడ్డాక ఏం చేయాలి? అని ఒక సద్గురువుని ఆశ్రయిస్తారు. అప్పుడు ఆయన చెప్తాడు జన్మ ఉంటే నీ

పరిస్థితి ఇలాగే ఉంటుంది. అందుచేత జన్మ లేకుండా ఉండే ప్రయత్నం చెయ్యి అప్పుడు నీకు ఏ భాధా ఉండదు. శరీరం ఉంటేనే ఈ భాధలు, శరీరమే రాకపోతే ఈ బాధలేమీ ఉండవు కదా? ఆ ప్రయత్నం చేయి నాయనా దాన్నే మోక్షం అంటారు అని గురువు బోధిస్తాడు. దానికి ఏం చేయాలో కూడా గురువు బోధిస్తాడు.

అలా ఎవరైతే వీటిలో నుంచి నేను పూర్తిగా బయటపడాలి, నాకు ఈ జీవితమే వద్దు అనే తీవ్రకాంక్ష, తపన ఉంటుందో! వాళ్లే గురువు చెప్పినట్టు పట్టుదలగా తీవ్రంగా సాధన చేస్తారు, అటువంటి వారినే ముముక్షువు అంటారు.

అప్పుడు వాడు గురువు ద్వారా మోక్షమంటే ఏమిటి? మోక్షం పొందాలంటే ఏం చేయాలి? మోక్షం పొందితే వచ్చే లాభాలేమిటి? అన్నవి తెలుసుకుంటాడు.

వాడికి గురువు చెపుతాడు నాయనా మొక్షమంటే? మరల జన్మలేని స్థితి, అంటే చావు పుట్టుకలు లేని స్థితి, శాశ్వతంగా దుఃఖం నుంచి బయట పడిన స్థితి అని చెపుతాడు. దానికి “ఆత్మ సాక్షాత్కారం” పొందే ప్రయత్నం చెయ్యాలి అని గురువు చెపుతాడు. అటువంటి వారినే ముముక్షువు అంటారని తెలుసుకుంటాడు.

వాడికి కావలసింది కూడా అదే! అందుచేత సద్గురువు చెప్పినట్టు పట్టుదలగా, తీవ్రంగా సాధన చేస్తాడు.

అదే బుద్ధుడు “నిర్వాణతత్వ విజ్ఞాన మెరిగిన వాడు” అని చెప్పాడు. అంటే మోక్షం యొక్క గొప్పతనం తెలుసుకుని, ఆ ప్రయత్నంలో నిమగ్నమైనవాడు అని తెలుసుకోవాలి. అలా ప్రయత్నం చేసే వాడినే ఉత్తమ పురుషుడు అని బుద్ధుడు చెప్పడం జరిగింది.

అందుచేత మానవులందరిలో ఉత్తముడుగా కావాలంటే? మోక్షం పొందాలనే తీవ్రతపన ఉండడమే కాదు, ఆ ప్రయత్నంలో లీనమై ఉండాలని తెలుసుకోవాలి. పత్రి గారు కూడా ఇదే ఆఖరి జన్మ చేసుకోవాలంటారు.

షిరిడీ బాబా కూడా ఆత్మసాక్షాత్కారం పొందాలంటే? ముక్తి పొందాలనే

తీవ్రమైన కోరిక ఉండాలన్నారు. అంటే "ఎవడైతే తాను బద్ధుడనని అంటే బంధములో ఉన్నానని గ్రహించి, బంధాల నుండి బయట పడటానికి కృత నిశ్చయుడై అంటే తీవ్రంగా నిర్ణయించు కొన్నవాడై ఉండాలి.

ఇంకా ఇతర సుఖాలను లక్ష్యపెట్టక, తీవ్రంగా శ్రమపడి అంటే బాగా కష్టపడి, ఆత్మసాక్షాత్కారాన్నే పొందటానికి ప్రయత్నించే వాడు ఆధ్యాత్మిక జీవితానికి అర్హుడు". అని బాబా చెప్పడం జరిగింది.

అటువంటి వాడినే " ఉత్తమ పురుషుడు " అని బుద్ధుడు బోధించడం జరిగింది.

నేను అందుకే చెప్తాను 350 జన్మలు దాటకపోతే మీరు భీమవరం రారు. ఈ "ZOOM" లో రెగ్యులర్‌గా పాల్గొనలేరు. మీలో ముముక్షత్వ లక్షణాలు వున్నాయి కాబట్టే, క్రమం తప్పకుండా ప్రతీనెల, ప్రతీరోజూ ఆ కార్యక్రమాలలో పాల్గొంటున్నారు.

మీ అందరికీ తెలుసు ఏదో రకంగా ఈ జన్మ దాటినా, మళ్ళీ ఇంకొక జన్మ తప్పదు, మళ్ళీ సమస్యలు, భాధలు తప్పవు. అందుకే ఇంత శ్రద్ధ చూపిస్తున్నారు.

కానీ ఏం చేస్తారు? పని ఒత్తిడి, బాధ్యతలతో ఎంతోమంది నలిగి పోతుంటారు. అన్నీ తెలిసినా, ఇందులోకి వచ్చినా కూడా అనుకున్నది చేయలేని పరిస్థితిలో ఎంతోమంది ఉన్నారు. మరి ఎవరికి సాధ్యం అవుతుంది అంటే? బుద్ధుడు చెప్పినట్లు ఆ మోక్షం యొక్క గొప్పతనం తెలిసిన వాడికి. బుద్ధుడు అన్నారు కదా? "నిర్వాణ తత్వ విజ్ఞానమెరిగిన వాడు" అని.

అంటే నిర్వాణం సామాన్యమైన విషయం కాదు. అందుకే బుద్ధుడు వారిని ఉత్తమ పురుషుడు అన్నారు అంటే మానవుల్లో ఉత్తములు అని చెప్పారు. అంటే ఆ స్థాయికి రావడం అంటే సామాన్యం కాదు అని తెలుసుకోవాలి.

అంటే ఎన్ని ఇబ్బందులు ఉన్నా భీమవరం రాగలుగుతున్నారు అంటే బుద్ధుడు చెప్పినట్టు 'నిర్వాణ తత్వ విజ్ఞానమెరిగిన వాడు' అయ్యుండాలి. అంటే

మోక్షం యొక్క గొప్పతనం తెలిసి ఉంటేనే అంత పట్టుదలగా రాగలుగుతారు.

బుద్ధుడు చెప్పినవి మాములు విషయాలు కాదు. మనం కూడా పురుషుల్లో ఉత్తమ పురుషులు కావాలి, ఆ లక్షణాలు సంపాదించుకోవాలి. ఒకవేళ అవలక్షణాలు ఏమైనా ఉంటే సరిచేసుకునే ప్రయత్నం చేయాలి. వారు ఏదైనా సాధించగలుగుతారు. భగవద్గీతలో కూడా ఇటువంటి ప్రయత్నం చేసిన వారు, ఈ జన్మలో కాకపోయినా, ఒకటి రెండు జన్మల్లో ఖచ్చితంగా సాధిస్తారు అని బోధించడం జరిగింది.

అసలు ఏ ప్రయత్నం చేయకపోతే చాలా జన్మలు పడుతుంది. ఈ ప్రయత్నం చేస్తే చాలా తక్కువగా జన్మలో సాధించగలుగుతారు. అందుచేత ఆ నిర్వాణాన్ని, మోక్షన్ని పొందాలి అంటే దాని యొక్క గొప్పతనం తెలిసి వుండాలి. అది కొంచెం అనుభవ పూర్వకంగా తెలిస్తే కాంక్ష ఇంకా ఎక్కువ వుంటుంది.

## 3) సంసార బంధాల నుంచి బయటపడినవాడు :-

అలాగే బుద్ధుడు “భవ బంధాల నుంచి బయటపడిన వాడు” అంటే సంసార బంధాల నుంచి బయటపడిన వాడు అని తెలుసుకోవాలి. అంటే సంసారాన్ని వదిలేసి హిమాలయాలకు, అరణ్యాలకు వెళ్ళిన వాడు అని కాదు.

చాలా మంది అలా అనుకుంటారు, కానీ సంసారం మీద మమకారం వదిలినవాడు అని తెలుసుకోవాలి. చాలామంది పెళ్ళాన్ని వదిలేసి, మొగుడిని వదిలేసి వెళ్ళిపోవడం అనుకుంటారు. కాని వారిమీద ఉన్న మమకారం వదలాలి. అలాగే చదివే చదువులు మానేయడం కాదు, ఉద్యోగం వదిలేయడం కాదు, సంపాదన మానేయడం కాదు, అన్ని ఉండాలి కానీ వాటి మీద మమకారం వదలాలి. అంటే తామరాకు మీద నీటి బొట్టులా జీవించాలి. మీరు గమనిస్తే ఆ నీటి బొట్టు తామరాకు తోటే వుంటుంది, కానీ దానికి అంటుకోదు.

అలాగే సంసారంలో భార్యతో భర్త ఉంటాడు, భర్తతో భార్య ఉంటుంది, పిల్లలతో ఉంటారు, అందరి అవసరాలు కూడా చూస్తారు. కానీ వాళ్ళకి ఏదైనా జరిగితే బాధపడరు, ఏడవరు, ఇలా అయిపోయిందే మా వాళ్ళకి అని బాధపడరు. కానీ వారికి కావలసినవి చూస్తారు, అవసరమైన సేవచేస్తారు.

చూడండి మేజర్లు అయిన పిల్లలు వాళ్ళ జీవితాన్ని వాళ్ళు నిర్ణయించుకోలేరా? వాళ్ళకి ఏం కావాలో వాళ్ళకి తెలీదా? ఏమి చదవాలో వాళ్ళకి తెలీదా? ఎప్పుడు పెళ్లి చేసుకోవాలో తెలీదా? కానీ తల్లిదండ్రులకు వాళ్ళ మీద మమకారం పోదు.

అందుచేత చాలా మంది మా వాడు పెళ్లి చేసుకోమంటే చేసుకోట్లేదు అంటారు. కొంతమంది పిల్లలు వీళ్ళకి చెప్పకుండా పెళ్లి చేసుకున్నారని భాధపడతారు. మొత్తం మీద భాధ తప్పట్లా. అలా ఎవరు భాధపడతారు అంటే మమకారం ఉన్నవాడు.

బుద్ధుడు చెప్పినట్టు వారు సంసార బంధంలో నుంచి బయట పడలేదు, వారు అజ్ఞానంలోనే ఉన్నారు. అందుకే శంకరాచార్యుల వారు ఏమన్నారంటే?

**మాతా నాస్తి, పితా నాస్తి,**
**నాస్తి బంధు సహోదరః ।**
**అర్థం నాస్తి, గృహం నాస్తి,**
**తస్మాత్ జాగ్రత జాగ్రత ॥**

తా:- తల్లి, తండ్రి, బంధువులు, అన్నదమ్ములు, ధనము, ఇల్లు ఇవి అన్నీ మిధ్యయే అంటే మాయే! ఇవన్నీ నిజంగా లేవు. కావున ఓ మానవులారా, జాగ్రత్తగా ఉండండి అని శంకరాచార్యుల వారు చెప్పారు.

మిధ్యయే అంటే మాయే అంటే లేనివి ఉన్నట్టుగా కనిపిస్తున్నాయి. లేని వాటిని ఉన్నాయి అనుకుంటున్నారు. తల్లి కానీ, తండ్రి కానీ, బంధువులు కానీ, సహోదరులు కానీ, ధనం కానీ, గృహం ఇవన్నీ వున్నాయని అనుకుంటున్నారు, కాని ఏవి లేవు.

లేని వాటి మీద మమకారం పెంచుకుంటున్నావు. మమకారంతో చెయ్యకూడని పనులు చేస్తున్నావు, అధర్మంగా వ్యవహరిస్తున్నావు, సృష్టి విరుద్ధమైన పనులు చేస్తున్నావు, వాటి ఫలితంగా కష్టాలు తెచ్చుకుంటున్నావు, కష్టం వచ్చింది, కష్టం వచ్చింది అని బాధపడుతున్నావు.

దేవుడు నన్ను ఎన్ని కష్టాలు పెడుతున్నాడు? అని దేవుణ్ణి నిందిస్తున్నావు.

లేనివన్నీ ఉన్నాయని ఎవడు అనుకోమన్నాడు? వాటి కోసం చేయకూడని పనులు ఎవడు చేయమన్నాడు? కష్టాలు ఎవడు తెచ్చుకోమన్నాడు? ఎవరు బాధపడమన్నారు?

దేవుడు ఏదో చేసినట్టు దేవుడ్ని నిందిస్తావేంటి? ఎంత చెప్పినా నీకు అర్థం కాదే! ఈ శరీరం వదిలేసిన తర్వాత అంటే చనిపోయిన తర్వాత ఆ సహాయకులు వస్తారు. నిన్ను పై లోకానికి తీసుకుపోతారు. అప్పుడు తెలుస్తుంది. ఏంటిది నాకు ఎంతోమంది ఉన్నారు అనుకున్నాను. ఒక్కళ్ళూ నా కూడా రావట్లేదు, ఎంత ఆశ్చర్యం? అందరితో మాట్లాడాను, అందరితో కలిసి తిరిగాను, భార్యతో, భర్తతో కలిసి కాపురం చేశాను. ఇప్పుడు ఎవడు లేడేమిటి? అని ఆశ్చర్యపోతారు.

ఏ పిల్లవాడి కోసం అయితే ఆరాటపడ్డారో! బాధపడ్డారో! ఏ డబ్బు కోసం అధర్మంగా వ్యవహరించారో! పాపాలు చేశారో! ఏ బంధువుల కోసం మీరు చేయవలసిన పనులు మానేశారో! ఇప్పుడు వారంతా ఏరి? అందుకే పెద్దలు ఒక కథ చెప్తారండి.

చనిపోయిన వాడిని యమదూతలు ఇద్దరు చెరుకో రెక్క పట్టుకొని తీసుకెళ్తున్నారట. వీడు ఏమన్నాడంటే? ఏమండీ ఒక్కసారి ఆగండి అన్నాడు. అప్పుడు వాళ్ళు మేము ఆగకూడదయ్యా వెళ్ళిపోవాల్సిందే అన్నారు. వాడు మళ్ళా బ్రతిమాలారు, ఒక్కసారి అని. అలా చాలా సార్లు అడిగేసరికి వాళ్ళు సరే అని ఆగారు. అప్పుడు వీడు వెనక్కి తిరిగి చూశాడు. వెనక్కి తిరిగి చూస్తే ఎవ్వరూ వీడి కోసం రావట్లేదు. అప్పుడు ఆ సహాయకులతో సరే నడవండి అన్నాడు. అప్పుడు వాళ్ళు అడిగారు ఎందుకయ్యా ఇందాక నుంచి మమ్మల్ని చంపావు, ఈ మాత్రం దానికా అని.

కాదు కాదు నేను వున్నప్పుడు ఎంతో మంది కోసం నేను కష్టపడ్డాను, ఎన్నో పాపాలు చేశాను, తప్పులు చేశాను. ఈ సమయంలో వాళ్ళు ఎవరైనా నాకు సహాయంగా వస్తున్నారేమో అని చూశాను, ఎవ్వరూ రావట్లేదు. ఇప్పుడు

అర్థమైంది  అనవసరంగా వారి కోసం పాపాలు చేసాను. తీరా చూస్తే  వారు రావట్లేదు కాని పాపాలు వస్తున్నాయి. ఏవైతే నావి అనుకున్నానో అవన్నీ మిధ్య, మాయ అన్నది నాకు అర్థమైంది. అక్కర్లేని కర్మలు మూటకట్టుకున్నానని అర్థమయ్యింది అన్నాడు.

అందుచేత  పాపాలు చేయకండి, కర్మలు పెంచుకుని, జన్మలు పెంచుకోకండి, కష్టాలు తెచ్చుకోకండి, జాగ్రత్తగా ఉండండి అంటున్నారు శంకరాచార్యుల వారు. ఇది. అర్థమైనవాడు అదృష్టవంతుడు, గొప్ప జ్ఞాని. అర్థం కాని వాడు అజ్ఞాని, వాడికి ఇంకా చాలా జన్మలు పడుతుంది.

అర్థమైన వాడు అదృష్టవంతుడు, అలాంటి వాళ్లే మీరంతా. అందుకే మీరు భీమవరం వదలరు, ఇంకెక్కడ క్లాస్ జరిగినా వాటిని వదిలిపెట్టరు. ఎంత తీవ్ర సాధన చేస్తే అప్పుడు మీరు మాయలో నుంచి బయట పడతారు. మాయలో ఉన్నంత కాలం ఇవన్నీ ఉండేవే అనుకుంటారు.

అదేంటండి లేవు అంటారు, అందరూ ఉన్నారు, నాకు అన్ని ఉన్నాయి, నాకు నేను నా చేతులతో కట్టుకున్న ఇల్లు వుంది ఎన్ని కోట్లు ఖర్చు పెట్టాను అనుకుంటారు. ఇలా మాట్లాడుతారు. అదేదో వాడి ఇల్లు అనుకుంటూ వచ్చిన వాళ్ళందరిని తీసుకొచ్చి చూపిస్తాడు. అందుచేత ఆధ్యాత్మికంగా ఎదగాలి, జ్ఞానం పొందాలి అంటే ముందు సంసార బంధం నుంచి బయటపడాలి.

ఏది ముఖ్యమో అర్థం చేసుకుంటే దాన్ని బట్టి అన్నీ దానంతట అవే వస్తాయి. ఆ సంసార బంధం నుంచి ఎవరైతే బయట పడతారో వాడు ఉత్తమ పురుషుడు అన్నారు బుద్ధుడు. గుర్తుపెట్టుకోండి ఎవరైతే మమకారం వదులుతారో వాడు ఉత్తమ పురుషుడు. బుద్ధుడు చెప్పింది శంకరాచార్యులవారు చెప్పింది ఒకటే! ఎంత గొప్ప వాళ్ళండి వాళ్ళు, ఊరికే చెప్తారా?

ఎవరైనా ఉత్తమ పురుషుడు అంటే చాలా ఉన్నతమైన వాడు, బాగా బుద్ధి పెంచుకున్న వాడు, జ్ఞానం సంపాదించుకున్న వాడు అని అనిపించు కోవడానికి చూడాలి. ఈ మార్గంలోకి వచ్చినప్పుడు ఎవరైనా సరే ఆ రకంగా ప్రయత్నించాలి. నాకు పత్రిగారు పరిచయమైనప్పుడు ఆ పట్టుదలే వుండేది.

ఆయన ఏదైనా మీటింగ్ జరిగినప్పుడు సీనియర్ మాస్టర్స్ అని చెప్పి కొంతమందిని స్టేజ్ మీదకి పిలిచేవారు. మొదట్లో అంటే స్టార్టింగ్‌లో వాళ్లు మాట్లాడేవారు, నాకు ఏం అనిపించేదంటే? ఏం గొప్పగా మాట్లాడారు వీళ్ళు, ఏం గొప్ప విషయాలు చెప్పారు వీళ్ళు, వీళ్ళని సీనియర్ మాస్టర్స్ అని స్టేజ్ ఎక్కించారేంటి, మనమేం తక్కువ అని చెప్పి అనుకునేవాడిని.

నేను కూడా ఆయన దృష్టిలో సీనియర్ మాస్టర్ అనిపించుకోవాలి అనే పట్టుదల ఏర్పడింది. కృషి చేశాను, కష్టపడ్డాను, సాధన చేశాను, పుస్తకాలు బాగా చదివాను, చెప్పడం కూడా బాగా ప్రాక్టీస్ చేశాను. మెల్లిమెల్లిగా నేను కొన్ని చోట్ల చెప్పిన క్లాసులు విన్న వాళ్లు, పత్రి గారు ఆ ఊరు వచ్చినప్పుడు రాఘవరావు గారు వచ్చారండి, చాలా బాగా చెప్పారండి అని చెప్పేవారు. ఆయనకి అలాగ అక్కడక్కడ చెప్పడం జరిగింది.

చూడండి అన్నం ఎలా ఉందో తెలియాలంటే ఒక మెతుకు పట్టుకుంటే సరిపోతుంది, అలాగే ఒక కూరో, పచ్చడో, సాంబారో రుచి తెలియాలంటే కొద్దిగా నోట్లో వేస్కుంటే తెలిసిపోతుంది. అలాగే పత్రిగారుకూడా అందరి మాటల్ని బట్టి, ప్రవర్తన బట్టి తెలుసుకుంటారు. ఆయన మెల్లిమెల్లిగా నన్ను స్టేజి మీదకి పిలవడం మొదలుపెట్టారు, అలా మెల్లిగా ఆయన దృష్టిలో పడ్డాను.

తర్వాత పుస్తకాలు వ్రాయడం, భీమవరంలో మూడు రోజుల క్లాసులు నిర్వహించడం, ఆ క్లాసులు చాలా విజయవంతంగా జరగడం, అందులో చాలామంది మాస్టర్స్ గా ఎదగడం, ఇవన్నీ చూసి ఆయన దృష్టిలో ఒక ముఖ్యమైన వాడిగా పేరు తెచ్చుకోవడం జరిగింది. అలా ఉత్తముడిగా ఎదగాలి అంటే మనం ఏం చేయాలో బుద్ధుడు చెప్పడం జరిగింది.

అంతేకాదు ఈ సంసార బంధాల నుంచి బయటపడాలని బుద్ధుడు చెప్పడమే కాదు, శంకరాచార్యుల వారు కూడా భజగోవిందంలో చెప్పడం జరిగింది. అంటే భార్య మీద, భర్త మీద, పిల్లల మీద మమకారం ఉండకూడదు. దానికి ఏం చేయాలి? అన్నది శంకరాచార్యుల వారు చెప్పారు. ఆయన

ఏమన్నారు అంటే?

**కాతే కాంతా కస్తే పుత్రః**
**సంసారో యమతీవ విచిత్రః ।**
**కస్య త్వం కః కుత ఆయాతః**
**తత్త్వం చింతయ తదిహ భ్రాతః ॥**

ఓయి సోదరుడా ఎవరు నీ భార్య? ఎవరు నీ భర్త? ఎవరు నీ పుత్రుడు? ఈ సంసారం అత్యంత విచిత్రమైనది. ఇదంతా మాయ... వున్నట్టుగా వుంటుంది, కానీ తరువాత ఏమీ వుండదు. విచిత్రం అంటే అదే. ఇంతకీ నువ్వు ఎవరికి చెందిన వాడివి? ఆలోచించు. నువ్వు ఎక్కడి నుంచి ఇక్కడికి వచ్చావు? ఈ తత్వ విచారణ చేస్తే అంటే ఆత్మ విచారణ చేస్తే నీ భ్రాంతి మోహాలన్నీ పటాపంచలవుతాయి అని చెప్పారు శంకరాచార్యుల వారు.

అంటే మనం ఆలోచించాలి. ఈ భవ బంధాల్లో నుంచి అంటే ఈ సంసార బంధం నుండి బయట పడాలి అంటే, మమకారం వదులుకోవాలి అంటే ఇవన్నీ విచారణ చేయాలి. ఎవరు నీ భార్య? ఎవరు నీ భర్త? నీ పుత్రులు ఎవరు? ఆలోచించు! అందరూ ఆత్మలే. ఆత్మలైన అందరూ రకరకాల లోకాలనుంచి వచ్చారు? దేనికి వచ్చారు? ఏం చేయడానికి వచ్చారు? ఇవన్నీ విచారించాలన్నారు.

అవే మనం అస్తమానూ చెప్పుకుంటున్నాం. ఎందుకు అంటే ఎన్నిసార్లు చెప్పుకున్నా మనలో ఉన్న ఆ మమకారం పోవట్లేదు. అందుకే పదే పదే గుర్తు చేసుకుంటున్నాం. నీకు కొడుకు పుట్టాడు అనుకుంటున్నావు. వాడు అంతకుముందు జన్మలో ఒక ముసలివాడు, శరీరం వదిలాడు, వాడు అంతకుముందు చాదస్తంతో ఎంతో మందిని బాధపెట్టాడు, ఏడిపించాడు.

ఏడిపించి, ఏడిపించి చచ్చాడు. చచ్చినప్పుడు వాడి ఆత్మ బయటికి వస్తుంది. వచ్చి పైన లోకాల్లో కొన్నాళ్ళు ఉండి మళ్ళీ జన్మ తీసుకోవడానికి నీ గర్భంలో దూరాడు. ఇంతకీ వాడెవడు? ఇంతకుముందు ఎంతోమందిని

బాధపెట్టినవాడే నీ గర్భంలో దూరాడు. వాడిని నువ్వు నా కొడుకు, నా కూతురు అనుకుంటున్నావు. వాళ్ల మీద ఎంతో మమకారం పెంచుకుంటున్నవు.

పత్రి మేడం ఒకసారి ఒక విషయం చెప్పారు. ఎప్పుడంటే మా మేడంకి ఫైర్ యాక్సిడెంట్ అయినప్పుడు హాస్పిటల్ లో ఉండేది. పత్రిగారు ఏమన్నారంటే? పత్రి మేడంని తీసుకెళ్ళు అన్నారు. అప్పుడు ఆవిడ హీలింగ్ చేసేది. అప్పుడు ఆవిడ పిరమిడ్ పట్టుకొచ్చి, మేడం ఉండే బెడ్ మీద పెట్టి, ధ్యానం చేయించేది.

పత్రి మేడంను నేనే కార్లో వెళ్లి, కార్లో తీసుకొచ్చేవాడిని. అప్పుడు ఆవిడ ఒక విషయం చెప్పారు. ఒక కుటుంబంలో వాళ్ళ అబ్బాయికి ఎప్పుడు చూసినా ఒళ్లంతా విపరీతమైన నొప్పులు, దురదలు. వాడికి కొబ్బరినూనె రాస్తే బాగా ఉండేవాడు. మానేస్తే దొల్లేసి హడావిడి చేసే వాడట, మళ్లీ వ్రాసేవారు. అలా అస్తమాను వ్రాసేవారట.

ఎంతమంది డాక్టర్సుకి చూపించినా తగ్గలేదు. వీడికి ఇలాంటి జబ్బు ఎందుకు వచ్చిందో వాళ్లకేమీ అర్థం కాలేదు. తర్వాత కొన్నాళ్ళకి మేడంకి తెలిసిందట, ఆ అబ్బాయి గత జన్మలో వీళ్ళకి శత్రువట. వీళ్ళమీద కక్ష తీర్చుకోవడానికి వీళ్ళకి కొడుకుగా పుట్టి ఆ రకంగా కక్ష తీర్చుకునే వాడట. ఇంతకీ వాడికి ఏ జబ్బు లేదట, వాళ్ళని అలా ఏడిపించడానికే వాడు అలా నాటకమాడేవాడట, అప్పుడు నచ్చచెప్తే నెమ్మదిగా సర్దుకున్నాడట.

అందుచేత నా పిల్లలు, నాపిల్లలు అనుకుంటారు. కాని శత్రువులు కూడా పుత్రులుగా రావచ్చని తెలుసుకోవాలి. కొంతమంది కావాలని ఆస్తులు నాశనం చేసేస్తారు కూడా, అందుచేత మమకారం వదిలేయండి.

అందరూ కొన్ని కోరికలతో పాఠాలు నేర్చుకోవడానికి వచ్చినటువంటి ఆత్మలే. అందుచేత నా కొడుకు, నా కూతురు అనుకున్నారంటే మీరు పప్పులో కాలు వేసినట్టే. అందుకే శంకరాచార్యుల వారు ఏమన్నారంటే? అసలు నువ్వెక్కడ నుంచి వచ్చావు? వాడెక్కడ నుంచి వచ్చాడు? అసలు ఈ సంసారమే అతి

విచిత్రమైనది. అందుచేత ఈ తత్వ విచారణ చేయ్యి అన్నారు.

అందుకే చూడండి కొంతమంది భార్యా, భర్తలు ఎప్పుడూ దెబ్బలాడుకుంటూనే వుంటారు. ఎంత చెప్పినా, ఎంత మంచిగా ఉన్నా వాళ్లలో మార్పు రాదు. నేను ఇంత మంచిగా ఉన్నా. ఏమిటి వీడు ఇలా ఉన్నాడు? ఈవిడ ఇలా ఉంది? అని ఎంతో బాధపడుతూ ఉంటారు, వాళ్లకి, వీళ్ళకి చెప్పుకుంటారు.

అలాగే కొంతమంది గతంలో స్నేహం చేసి , ఉపకారం పొంది వచ్చిన వాళ్ళు కూడా ఉంటారు. వాళ్లు ఎంతో అన్యోన్యంగా ఉంటారు. ఇలా రకరకాల జీవితాలు ఉంటాయి. అందుచేత ఇవన్నీ తెలుసుకోవాలి. ఏమి తెలుసుకోకుండా ఈవిడ నా భార్య, ఈయన నా భర్త, వీడు నా కొడుకు ఇలా అనుకుంటే పప్పులో కాలేసినట్టే. అందుకే శంకరాచార్యుల వారు ఏమన్నారంటే. చాలా విచిత్రమైనది ఈ సంసారం అన్నారు.

అందుకే బుద్ధుడు ఈ విచిత్రమైన సంసార బంధం నుంచి బయటపడిన వాడే ఉత్తమ పురుషుడు అన్నారు. శంకరాచార్యుల వారు కూడా తత్వ విచారణ అంటే ఆత్మ విచారణ చెయ్యమన్నారు. అప్పుడు నీ భ్రాంతి మోహాలన్నీ పటాపంచలవుతాయి అని చెప్పారు.

అందుచేత పెద్దవాళ్ళు, గత జన్మలన్నీ చూసుకున్న వాళ్ళకి అన్నీ తెలుస్తాయి. కాని మనకేమీ తెలీదు కాబట్టి ఊరికే అక్కర్లేని దానికి దుఃఖపడుతున్నాం, అవసరం లేని మమకారాలు పెంచుకుంటున్నాం. కాబట్టి విచారణ చేసి ఈ భ్రాంతి మోహాలు అంటే నా కొడుకు, నా కూతురు, నా భార్య, నా భర్త ఇవన్నీ వదిలేయ్. ధ్యానం చేస్తే ఇవన్నీ దానంతట అవే పోతాయి అని తెలుసుకోవచ్చు.

అప్పుడు నువ్వు ఈ సంసార బంధాల నుండి బయటపడతావు. ఈ రకమైన ఆలోచన చేసి ఎవడైతే మమకారం వదిలేస్తాడో! వాడే ఉత్తమ పురుషుడు. అందుచేత వాళ్లతో ఉంటే కొన్ని అనుభవాలు, పాఠాలు నేర్చుకుంటారు.

ఏదో శారీరక బంధం ఉంది కాబట్టి వాళ్లకి ఏదైనా అవసరం వస్తే అన్ని చూసుకుంటారు. చూసుకోవాలి కూడా, వాళ్ళ అవసరాలు తీర్చాలి. నీ తల్లిదండ్రులు నిన్ను ఎలా పెంచారో, నువ్వు వాళ్ళని కూడా పెంచాలి. రెక్కలు వచ్చాక పక్షులు పిల్లల్ని ఎలా బయటికి పంపిస్తాయో! మీరు కూడా వారికి స్వేఛ్ఛనివ్వాలి. వారి జీవితం బాగుండొచ్చు బాగుండకపోవచ్చు, వారు చేసుకున్న కర్మని బట్టి జీవితం ఉంటుంది. వారి వ్రాతను మీరెవరు మార్చలేరు.

ఇంకొక విషయం, ఎన్నో పాపాలు చేశాడు, ఎంత మందినో మోసగించాడు, అధర్మంగా సంపాదించాడు వాడు మళ్ళీ జన్మ తీసుకున్నాక. వాడికి ఏది చేద్దామన్నా కలిసిరాదు, దెబ్బ కొడుతుంది. దెబ్బతిన్నాడు మళ్లీ ఇంకో ఐదు లక్షలో 10 లక్షలో ఇచ్చి బాబు ఈసారి జాగ్రత్తగా చేసుకో అంటే వాడి నెత్తి మీద శని తన్నుతూ ఉంటే వాడేం ఎదుగుతాడు?

మీరు బాధపడితే మీరేం చేయగలరు. ఇంకా అప్పు చేసి ఇంకో పది లక్షలు ఇస్తే అవీ పోతాయి. అలాంటి వాళ్ళు ఎంతోమంది ఉన్నారు. అందుచేత వాడి బ్రతుకు వాడిని బ్రతకనివ్వండి, మీరెవ్వరు వాడిని బాగు చేయలేరు. వాడి కర్మలే వాడిని బాగు చేస్తాయి. కొంతమంది గతంలో చేసుకోకపోవచ్చు, కాని ఇప్పుడైనా చేసుకోవాలి.

అందుచేత గుర్తుపెట్టుకోండి గొప్ప వాళ్ళు చెప్పినవన్నీ గొప్ప విషయాలు. జీవిత సారాన్నంతా కాశి వడపోసి మనకందించడం జరిగింది. కాస్త జాగ్రత్తగా వాటిని అర్థం చేసుకుని ఆచరించాలి. అప్పుడే జీవితం ఆనందంగా వుంటుంది. లేకపోతే ఎప్పుడూ దుఃఖపడుతూ వుంటారు. నా బ్రతుకిలా అయిపోయిందే అని బాధపడతారు.

అందుచేత అతి మమకారం పనికి రాదు. ఈ మమకారం ఉంటే చనిపోయిన తర్వాతభూమిని వదిలిపెట్టలేక ప్రేతాత్మలవుతారు. . పోనీ నిజంగా వాళ్ళతో మనకి ఏమైనా సంబంధమా? వాళ్లూ ఆత్మలే, వాళ్లు ఎక్కడి నుంచి వచ్చారో మనకు తెలీదు. మనము ఆత్మలమే, మనం ఎక్కడి నుంచి వచ్చామో

మనకి కూడా తెలియదు. మరల ఎవరి దారిన వారు వెళ్ళిపోవాల్సిందే! కానీ మమకారం వల్ల ఎంతో నష్టపోతాం. అందుచేత సంసార బంధాల నుండి బయటపడాలి.

సంసార బంధాల నుంచి బయటపడాలి అన్న దాని మీద శంకరాచార్యుల వారు చెప్పిన విషయాన్ని చెప్పుకుంటున్నాం.

**కాతే కాంతా ధనగత చింతా**

**వాతుల కిం తవ నాస్తి నియంతా**

**త్రిజగతి సజ్జన సంగతిరేకా**

**భవతి భవార్ణావ తరణే నౌక**

తాత్పర్యం:- ఓయీ నీ భార్య ఎవరు? నీకు ఎల్లప్పుడూ ధన చింతయేనా? వేరొక చింత లేదా? నిన్ను సన్మార్గమున అంటే సరైన దారిలో నడిపించే వారు ఎవ్వరూ లేరా?

నీవు ముల్లోకాలు వెతికినా కూడా సాగరం లాంటి ఈ సంసారబంధాన్ని దాటించగలిగింది సజ్జన సాంగత్యం తప్ప వేరొక నౌక లేదని తెలుసుకో! అని శంకరాచార్యులు వారు చెప్పారు.

ఆలోచించండి! శంకరాచార్యులు వారు ఏమంటున్నారంటే? సంసార సాగరంలో చిక్కుకున్నావు. ఏం చేయాలో? ఎటు వెళ్ళాలో? కూడా దిక్కు తెలియట్లేదు. సముద్రంలో ఉన్నవాడిలా ఏ దిక్కున ఉన్నాడో తెలియని పరిస్థితిలో ఉన్నాడు.

అందుచేత భార్య అంటావు, భర్త అంటావు అసలు ఎవరు నీ భార్య? ఎవరు నీ భర్త? ముందు దాని గురించి ఆలోచించు. ఆయన ఆత్మే! నువ్వు ఆత్మే! ఎక్కడి నుంచి వచ్చారు? పైలోకాల నుంచి వచ్చారు. దేని కోసం వచ్చారు? వాళ్ళ ప్రణాళిక వేరు, నీ ప్రణాళిక వేరు. ఎవరైనా సరే ఆత్మలే, ఆత్మ యొక్క లక్ష్యం తన గమ్యం చేరదం, దాని కోసమే ఈ దేహం తీసుకుని వస్తారు.

అందుచేత దాని గురించి ఆలోచించు? అంతేగాని డబ్బు గురించి,

భోగాల గురించి, సంపాదన గురించి ఆలోచనే కాని ఇంకో ఆలోచన లేదా నీకు?

లోకంలో సంపాదించడం, ఎంజాయ్ చేయడం అంటే ఎర్నింగ్, ఎంజాయ్మెంట్ తప్ప నిన్ను సరైన దారిలో నడిపించేవారు లేరా? అని శంకరాచార్యులవారు అన్నారు.

వారు ఇంకా ఏమన్నారంటే ? నువ్వు ఈ సంసార సాగరంలో చిక్కుకుని దుఃఖంలో కూరుకుపోయావు. మరి ఈ సంసార సాగరంలో నుంచి బయట పడాలి అంటే ముల్లోకాలు వెతికినా కూడా, ఈ సాగరాన్ని దాటించగలిగింది సజ్జన సాంగత్యమే అన్నారు.

సజ్జన అంటే సత్ జన, సత్యం గురించి చెప్పగలిగిన వారి సాంగత్యం. సత్యము అంటే ఆత్మ, ఆత్మ జ్ఞానం బోధించే వారి సాంగత్యం తప్ప ఇంకొక నౌక లేదు అని చెప్పారు. ఆయన ఈ సంసారాన్ని సాగరంతో పోల్చారు. సాగరం దాటాలంటే నౌక కావాలి. ఎటువంటి నౌక? సజ్జన సాంగత్యం అంటే సత్యం గురించి బోధించగలిగేవారు, అంటే ఆత్మ గురించి ఆత్మ జ్ఞానం గురించి బోధించేవారు తప్ప ఇంకెవ్వరి వల్ల కాదు అన్నారు.

కొంతమంది రోగాలనుంచి బయటపడే మార్గాలు చెప్తారు. వాళ్ళు సజ్జనులు ఎలా అవుతారు? మరికొంతమంది మనస్సుయొక్క కోరికలు గురించి సంకల్పాలు పెట్టిస్తారు. మనస్సు సత్యం కాదుకదా?

అందుచేత ఈ సంసార సాగరం నుంచి సజ్జన సాంగత్యమే దాటించగలదు. సత్యం గురించి అంటే ఆత్మ జ్ఞానం బోధించగలిగిన వారు మాత్రమే దాటించగలరని తెలుసుకోవాలి.

మరి బుద్ధుడు చెప్పినట్టు ఉత్తమ పురుషుడు కావాలి అంటే ఈ సంసార బంధం నుంచి బయట పడాలి. శంకరాచార్యుల వారు ఏం చేయాలో చెప్పారు. ఈ విషయం అంటే "త్రిజగతి సజ్జన సంగతి రేఖ భవతి భవార్జున తరుణే నౌక" అని పత్రిగారు చాలాసార్లు చెప్పారు. ఇప్పుడు మనమంతా కూడా ఆ

పనే చేస్తున్నాం, చాలా శ్రద్ధగా చేస్తున్నాం, ఎందుకు దాటలేం, దాటి తీరుతాం.

ఎందుకు శ్రద్ధ అంటున్నాను? మూడు, మూడున్నరకు లేచి, స్నానం చేసి ధ్యానంలో కూర్చోవడం అంటే మామూలు విషయం కాదు. చెప్పినవన్నీ వ్రాసుకుంటున్నారు, మళ్ళీ, మళ్ళీ చదువుకుంటున్నారు, వాటిని ఆచరించే ప్రయత్నం చేస్తున్నారు.

బుద్ధుడు ఉత్తమ పురుషుడు గురించి చెప్పడం జరిగింది.

యోగి వేమన ఏమన్నారంటే?

**ఉప్పు కప్పురంబు నొక్క పోలిక నుండు**

**చూడ చూడ రుచులు జాడ వేరు**

**పురుషులందు పుణ్య పురుషులు వేరయా**

**విశ్వదాభిరామ వినుర వేమ**

వేమన ఏమి చెప్పరంటే? ఉప్పు, కర్పూరం చూడటానికి ఒక్క రకంగానే వుంటాయి, కానీ వాటి రుచి చూస్తే చాలా తేడా ఉంటుంది. అలాగే మానవులందరు చూడటానికి ఒక్కలాగే కనిపిస్తారు. కానీ వారి బుద్ధి, జ్ఞానం చూస్తే ఎంతో తేడా ఉంటుంది. పైకి అందరూ ఒకేలా కనిపిస్తున్నా వారిలో పుణ్య పురుషులు వేరుగా ఉంటారు అని వేమన చెప్పడం జరిగింది.

అలాగే బుద్ధుడు పురుషులలో ఉత్తమపురుషుడు గురించి చెప్పారు.

నాకు 2002 నవంబర్ లో పత్రి గారి పరిచయం అయింది. ఆ సంవత్సరం డిసెంబరు ఆఖరులో విజయవాడలో యజ్ఞం పెట్టారు.

డిసెంబర్ లో నేను మా ఇంటి పైన పిరమిడ్ నిర్మించడం జరిగింది. ఆ యజ్ఞంలో పత్రిగారిని పిరమిడ్ ఓపెన్ చేయమని ఆహ్వానించాను. యజ్ఞం అయిపోయిన తర్వాత వచ్చి పిరమిడ్ ఓపెన్ చేశారు. పైన డాబా మీద ఆయన క్లాస్ ఏర్పాటు చేశాను. అప్పుడు ఆయన నన్ను ప్రక్కన కూర్చోబెట్టుకొని వేమన చెప్పిన ఈ పద్యమే పాడారు. ఆయన నన్ను ఉద్దేశించే వేమన పద్యం చెప్పారు అని నాకు అర్థమైంది.

ఆ మాటలకి నేను ఇన్స్పైర్ అయ్యి ఇంకా కష్టపడ్డాను. నా ప్రత్యేకత ఏంటో చూపించుకోవాలి అని ఇంకా ఎక్కువ కృషి చేశాను. ఆయన చెప్పిన ఒక్క మాట నాలో ఎంతో మార్పు తీసుకొచ్చింది. నాలో ప్రత్యేకత లేకపోతే ఎందుకంటారు? నాలో ఏదో ఉంది, అది నేను చూపించాలి అని ఇంకా ఎక్కువ కష్టపడ్డాను.

నేను గత 20 సంవత్సరాలుగా చేస్తున్న కృషి అందరికీ తెలియదు. కాని ఏమంటారంటే మీరు కారణ జన్ములు అని, ఇదంతా పూర్వజన్మ సుకృతం అని ఒక సర్టిఫికెట్ ఇస్తారు. మాకు ఆ సుకృతాలు లేవు, అందుకే మేము ఇలా ఉన్నాం అనుకుంటారు.

మరి 20 ఏళ్ల నుంచి వ్యాపారాలు వదిలేసి, సంసారాన్ని దూరంగా పెట్టి, నా పదవులు అన్ని రిజైన్ చేసి, అన్ని వ్యవహారాలు మానేసి, పూర్తిగా దీని మీదే దృష్టి పెట్టి, సమయం వృధాచేయకుండా, కష్టపడి కృషి చేస్తే ఎదగమా? చెప్పండి? నాకు పూర్వజన్మ సంస్కారం లేదని, నాకు ఎక్కడ వీలవుతుంది? అని మీరు నిర్లక్ష్యం చేస్తే ఎలా ఎదుగుతారు? అలాగే ఉండిపోతారు.

ఆయనతో మనం ఎక్కడ పోల్చుకోగలం? అనుకుంటూ ప్రయత్నమే చేయరు. "యద్భావం తద్భావతి" అన్నట్టుగా అలాగే ఉండిపోతారు. కాని మీరు కూడా ఇప్పుడు కృషి ఏసినా ఎందుకు అవ్వరు?

ఎవరైనా గొప్ప పిరమిడ్ మాస్టర్ అవ్వాలి అంటే 18 ఆదర్శ సూత్రాలు పాటించాలి. అంతేకాని ధ్యానం చేసేవాడు పిరమిడ్ మాస్టర్ కాదు. అందులో మొదటి పాయింట్ సరైన ధ్యానం చేయడం, సరైన ధ్యానం చేయించడం. సరైన ధ్యానం అంటే "శ్వాస మీద ధ్యాస". పత్రీజీ చెప్పింది, బుద్ధుడు చెప్పింది అదే!

ఇప్పుడు చాలా మంది మ్యూజిక్ పెట్టి చేస్తున్నారు. కొంతమంది గైడింగ్ చేస్తున్నారు. కానీ "శ్వాస మీద ధ్యాస" చేసేవారు తగ్గిపోయారు. పత్రీజీ సరైన ధ్యానం అని ఎందుకు అన్నారు? అంటే సరికాని ధ్యానాలు ఎన్నో ఉన్నాయి

కాబట్టి.

సరికాని ధ్యానాలు వదిలి, సరైన "శ్వాస మీద ధ్యాస" ధ్యానం పట్టుకున్న వాడు గొప్పవాడు అవుతాడు. ప్రతి విషయాన్ని లోతుగా అధ్యయనం చేయగలిగే శక్తి వాడికి వస్తుంది.

ఇప్పుడు మా మేడమ్ కాళీ దొరికితే చాలు అలా గంటలు గంటలు కూర్చుండి పోతుంది. ధ్యానం చేస్తే అలా చెయ్యాలి, ఎందుకు ఎదగరు? మీలో కొన్ని మార్పులు వచ్చేదాకా కష్టపడండి. విన్నది ఆచరించాలి అంటే బుద్ధి బాగా వికసించాలి. మీ బుద్ధి వికసించకపోతే ఎంత చెప్పినా వింటారు కానీ మార్పులు రావు.

అందుచేత మనకు పూర్వజన్మ సుకృతం లేకపోయినా! ఈ జన్మలో విశేషంగా కృషి చేస్తే భవిష్యత్తులో సుకృతాన్ని తయారు చేసుకోవచ్చు. గుర్తుపెట్టుకోండి పూర్వజన్మ సుకృతమే కాదు, ఈ జన్మ సుకృతం కూడా వుంటుంది. ఇంతకుముందు జన్మలో ఉన్న శరీరంతో కృషి చేశారు, అది కూడా వచ్చింది. అలాగే ఈ శరీరంతో కృషి చేస్తే అది ఈ జన్మలో కూడా ఉపయోగపడుతుంది, మరు జన్మకి కూడా ఉపయోగపడుతుంది.

ఒక్క విషయం గుర్తుంచుకోండి, మీరు ఏ పనులు చేస్తున్నప్పుడు మీ లోపల నుంచి తెలియని ఆనందం మీకు కలుగుతూ ఉంటుందో! ఆ పనులే మీ జీవిత ప్రణాళికలో మీరు ఎంచుకున్నవి. ఏ పనులు చేస్తున్నప్పుడు మీ అంతరంలో నుంచి బాధ కలుగుతూ ఉంటుందో అది మీ ప్రణాళికకు విరుద్ధంగా మీరు ఎంచుకున్నది అని తెలుసుకోవాలి.

ఇది మీ అంతరాన్ని మీరు గమనించుకుంటే మీకు అర్థమవుతుంది. ఏ పనులు చేస్తున్నప్పుడు మీకు ఆనందం కలిగిస్తుందో! ఆ రకమైన పనుల చేయటానికి టాప్ ప్రయారిటీ ఇవ్వండి. అప్పుడు మీ లైఫ్ ఎంతో సక్సెస్ అవుతుంది.

ఏ పనులు చేస్తున్నప్పుడు మీలో బాధ, వ్యధ కలుగుతూ ఉంటుందో!

ఆ పనులు మానేయండి. మీ లైఫ్ ఎందుకు సక్సెస్ కాదు? అందుచేత మీ అంతరాన్ని గమనించుకుంటూ వుండాలి. ఇది తీవ్ర ధ్యాన సాధన చేసినప్పుడు ఇంకా స్పష్టంగా తెలుస్తుంది.

బుద్ధుడు చెప్పినట్టు ప్రతి ఒక్కరు కూడా ఉత్తమ పురుషుడిగా ఎదగాలి. ఏదో బతకడం కాదు, అందరూ బ్రతుకుతారు, కాని మానవుల్లో ఉత్తమమైన వాడిగా ఎదగాలి.

బుద్ధుడు భవ బంధాలు అంటే సంసార బంధాల నుంచి బయట పడినవాడు అన్నారు. చాలామంది ఈ సంసార బంధంలో వున్నవారే! ఎంతసేపూ నా కొడుకు, కూతురు మనవడు తప్ప ఇంకొకటి ఉండదు. ఎంతసేపూ వారి చదువులు, వారి ఉద్యోగాలు, వారి పెళ్లిళ్లు, వారి పిల్లలు తప్ప ఇంకొక ఆలోచన వుండదు.

తాము ఆత్మ అని, ఆత్మకోసం, ఆత్మలాభం కోసం, ఆత్మ ఉన్నతికోసం, ఆత్మ జ్ఞానం కోసం ఆలోచించరు, కృషిచెయ్యరు. ఆత్మకు లాభించే ధ్యానం చెయ్యరు, ధ్యాన కార్యక్రమాలలో పాల్గొనరు, అలా జీవితమంతా గడిపేస్తారు. దాని అర్థం భవ బంధాల్లో చిక్కుకున్నట్టే! అలాంటి వాడిని ఉత్తమ పురుషుడు అనరు. సంసారంలో ఉన్నవారి మీద మమకారం వదిలి, అత్మకోసం కృషిచేసేవాడినే ఉత్తమ పురుషుడు అని బుద్ధుడు అన్నాడు.

ఈ భవ బంధాల్లో చిక్కుకోకూడదు అని శంకరాచార్యుల వారు కూడా చెప్పడం జరిగింది. శంకరాచార్యుల వారు ఎంత గొప్పవారండి. అటువంటి శంకరాచార్యుల వారు చెప్పినా అర్థం కాకపోతే వీళ్ళని ఏమనాలి? జన్మ వృధా కాకూడదనే వాళ్ళు చెప్తారు. జన్మను సద్వినియోగం చేసుకోమనే వాళ్ళు చెప్పేది.

మళ్ళీ గొప్పవారి ఫోటో పెట్టి, నాకు ఈ కష్టం వచ్చింది, నాకు ఈ సమస్య వచ్చింది, మా అమ్మాయి పరిస్థితి ఇలా ఉంది, మా అబ్బాయి పెళ్ళికాలేదు, ఉద్యోగం రాలేదు అని అడుగుతారు. ఇంకా మా మనవరాలు ఇలా ఉంది, ఏం చేయమంటారు? అంటూ అడుగుతారు. అలా ఫోటోకి

పూజలు చేసి, నైవేద్యాలు పెట్టి, ఈ కష్టం నుంచి నన్ను ఏదో రకంగా కాపాడు స్వామి అంటూ మొక్కులు మోక్కుతారు.

కాని గొప్పవాళ్లు చెప్పినవి ఆచరించకుండా, అర్థం చేసుకోకుండా, అదే మూఢత్వంలో కొనసాగితే నష్టపోయేది ఎవరు? బాధపడేది ఎవరు? బ్రతుకంతా బాధ తోటే ఉంటారు. డబ్బు ఉంటుంది, అన్ని సౌకర్యాలు వుంటాయి, కానీ బాధ, దుఃఖం, అశాంతి పోదు. అదీ జీవితం. పడుకుంటే నిద్ర పట్టదు. ఎందుకు అంటే గొప్ప వాళ్ళు చెప్పింది ఒకటి, వీళ్ళు చేసేది ఇంకొకటి.

శంకరాచార్యులవారు ఏమన్నారంటే?

**కస్త్వం కోహం కుత ఆయతః**
**కా మే జననీ కో మే తాతః**
**ఇతి పరిభావాయ సర్వమసారమ్**
**విశ్వం త్యక్త్వా స్వప్నవిచారం ॥**

అన్నారు. దీని అర్థం ఏంటంటే నీవు ఎవరు? నేను ఎవడను? నేను ఎక్కడి నుంచి వచ్చాను? నా యొక్క తల్లి ఎవరు? నా తండ్రి ఎవరు? సారహీనమైన, స్వప్న తుల్యమైన ఈ విశ్వాన్ని ఈ విధమైన విచారణ ద్వారా విడిచిపెట్టాలి అన్నారు శంకరాచార్యుల వారు. ఈ విశ్వంలో ఉన్నవన్నీ కూడా సారహీనమైనవి అంటే వాటిలో ఏమీ లేదు అన్నారు.

మీరు చూడండి ఒక్కోసారి బజార్లో బత్తాకాయలు కొంటూ ఉంటారు. అందులో కొన్ని పిండితే బోలెడంత రసం వస్తుంది. కాని కొన్ని ఎండిపోయి వుంటాయి. పైకి బాగానే ఉన్నా వాటిని ఎంత పిండినా ఏ రసం ఉండదు, అటువంటి వాటిని సారం లేనివి అంటారు, పడేస్తారు కూడా!

శంకరాచార్యుల వారు ఈ విశ్వం కూడా సారహీనమైనదే అంటే ఈ విశ్వంలో ఉన్నవి నీకేమీ ఉపయోగపడవు అన్నారు. ఈ విశ్వంలో ఐశ్వర్యం, డబ్బు, సంపదలు, ఎన్నో రకాల సుఖాలు, భోగాలు, కార్లు, ఫ్లైట్లు, సెల్ ఫోన్లు లాంటివి ఎన్నో ఉన్నాయి. వాటితో పాటు భార్య, భర్త, తల్లి, తండ్రి, కొడుకు,

కూతురు, బంధువులు ఇలా ఎంతో మంది ఉన్నారు. వీరందరికీ, వీటన్నిటికి ఆకర్షితులౌతున్నారు, వాటి కోసమే జీవిస్తున్నారు, అవే గొప్పవి అనుకుంటున్నారు. అవి పొందితే జీవితం ధన్యం అనుకుంటుంన్నారు, అదృష్టం అనుకుంటున్నారు, వాటిని జీవితమంతా పోగేసుకుని అందరికంటే నేను గొప్పవాడినని ఫీల్ అవుతున్నారు. కాని ఇవన్నీ కూడా సారహీనమైనవి అంటే ఉపయోగం లేనివి అని భజగోవిందంలో శంకరాచార్యులవారు చెప్పారు.

శంకరాచార్యుల వారు విశ్వమే సారహీనమైనది అన్నారు, అంటే విశ్వంలో ఉన్నవన్నీ సారహీనమైనవే కదా?

అటువంటి వాటిని పట్టుకొని మురిసిపోతున్నాం, గొప్పగా ఫీల్ అవుతున్నాం, గర్వపడుతున్నాం, అహంకరిస్తున్నాం, వాటి కోసం తప్పులు చేస్తున్నాం, పాపాలు చేస్తున్నాం, ఎంత విచిత్రం ఆలోచించండి?

మళ్ళా మీరు అడగొచ్చు, ఇవన్నీ మేము చక్కగా ఎంజాయ్ చేస్తున్నాం, అనుభవిస్తున్నాం, సుఖపడుతున్నాం. సారహీనమైనవి అంటారేమిటి? అని అడగవచ్చు. మరి ఇది ఎవరికి తెలుస్తుంది? అంటే జ్ఞానం ఉన్నవారికి తెలుస్తుంది. జ్ఞానము అంటే నేను ఆత్మ అన్న అవగాహన ఉన్నవాడు.

నువ్వు ఆత్మ అని అర్థం చేసుకున్నప్పుడు, నువ్వు దేహం కాదు అని అర్థం చేసుకున్నప్పుడు, కచ్చితంగా ఈ విశ్వంలో ఉన్నవన్నీ కూడా సారహీనమైనవే, ఉపయోగము లేనివే అని తెలుస్తుంది. ఎందుచేతనంటే? నువ్వు దేహం అనుకుంటే ఇవన్నీ చాలా అవసరం అన్నట్టుగా నీకు అనిపిస్తాయి, కాని నువ్వు ఆత్మవైనప్పుడు ఇవేవి నీకు ఉపయోగపడవు. ఎందుచేతనంటే? ఆత్మకు ఏవైతే ఉపయోగపడవో! అవన్నీ సారహీనమైనవే అని శంకరాచార్యుల వారు ఈ విషయం ఎంత గొప్పగా చెప్పారో !.

నాకు పత్రి గారు మొదట్లోనే నువ్వు దేహం కాదు అన్నారు. మతి లేదు నాకు. ఈయన ఇలా అంటారేంటి? మరి నేను ఎవరండి అన్నాను? నువ్వు ఆత్మవు అన్నారు. అంతకుముందు ఆత్మ అన్నది నేను వినలేదు.

నేను 53 సంవత్సరాలు ఏదైతే వినలేదో! అదే నేను అన్నారు ఆయన. మతి పోయింది! తర్వాత పుస్తకాలు చదివి, ఉపనిషత్తులు చదివి, భగవద్గీత, పురాణాలు ఇవన్నీ చదివిన తర్వాత ఇంకా ఎంతో మంది గొప్ప వాళ్ళ సందేశాలు విన్న తర్వాత పత్రి గారు చెప్పింది సత్యము అన్నది అర్థమైంది.

అప్పటిదాకా నేను ఈ దేహం అనే భావంతో రాత్రి పగలు కష్టపడి లక్షలు, కోట్లు సంపాదించాను. వేటినయితే గొప్పగా భావించానో! వీటిని చూసి మురిసిపోతున్నానో! అవేవి నీకు ఉపయోగపడవు నాయనా అన్నారు పత్రిగారు.

ఈ విషయం 22 సంవత్సరాల క్రితం పత్రి గారు చెప్పడం జరిగింది. ఆయన చెప్పిన సందేశం నా జీవితాన్నే మార్చేసింది. మరల ఆలోచించాను, మరి నేను ఆత్మనైతే ఇన్ని కోట్లు సంపాదించాను, ఇన్ని సంపదలు సమకూర్చుకున్నాను, ఎన్నో భూములు ఉన్నాయి, ఎన్నో బిల్డింగులు ఉన్నాయి, ఎన్నో ఆస్తులు ఉన్నాయి, సంపద ఉంది, బంగారం ఉంది అన్ని ఉన్నాయి.

ఇవి ఏమైనా నాకు అంటే ఆత్మకు ఉపయోగపడతాయా? అని ఆలోచించా. అప్పుడు ఏమీ ఉపయోగపడవు అన్నది అర్థమైంది. సంపదలే కాదు, పిల్లలు ఉన్నారు, మనవలు ఉన్నారు, వాళ్ళని చూసి మురిసిపోయేవాడ్ని. అప్పుడు ఇంకా ఈ భార్య, బంధువులు వీళ్ళంతా నాకు అంటే ఆత్మకు ఏమైనా ఉపయోగమా? అని ఆలోచించాను. నా వాళ్ళు అనుకుంటూ వాళ్ళ కోసం అధర్మంగా సంపాదించేవాడిని, ఎన్నో అబద్ధాలు చెప్పేవాడ్ని, లంచాలు ఇచ్చే వాడిని, అలా సంపాదించాను. కానీ ఏవీ ఉపయోగం లేదని తెలిసింది.

అప్పుడు అనిపించింది, ఇలా పాపం చేస్తూ సంపాదించిన డబ్బుతో వాళ్ళంతా సుఖపడతారు, మంచి భోగం అనుభవిస్తారు. కాని వాళ్ళ సుఖం కోసం నేను పాపం చేస్తే, నేను మాత్రం ఈ పాప ఫలితం అనుభవించాలి అని అర్థమయ్యింది.

నేనే కాదు నా అనుకున్న వారంతా ఆత్మలే. వాళ్ళ ప్రణాళికతో వాళ్ళొచ్చారు, నా ప్రణాళికతో నేను వచ్చాను, అసలు వాళ్ళకి నాకు సంబంధం

లేదు అన్నది అర్థమయ్యింది.

అదే శంకరాచార్యులవారు అడిగారు. ఎవరు నీ భార్య? ఎవరు నీ కొడుకు? ఎవరు నీ కూతురు? విచారణ చేయమన్నారు. చూస్తే వాళ్ళకి నాకు సంబంధం లేదు అని అర్థమయ్యింది.

ఈ ధ్యాన మార్గంలోకి వచ్చాక వాల్మీకి కథ తెలుసుకున్నాను. పాపాలు చేసి, హత్యలు చేసి, దోపిడీలు చేసి, సంపాదిస్తున్నాడు వాల్మీకి. ఒకసారి నారదుడు వచ్చి ఎందుకు ఇన్ని పాపాలు చేస్తున్నావని అడిగాడు. నా భార్యను పోషించడానికి అన్నాడు వాల్మీకి. అప్పుడు నారదుడు నీ భార్య కోసం ఇన్ని పాపాలు చేస్తున్నావు కదా? నీ పాపంలో వాటా ఏమైనా తీసుకుంటుందేమో వెళ్లి అడుగు అన్నాడు. వాల్మీకి అడిగితే నీ పాపంతో నాకు సంబంధం లేదు అంది. అప్పుడు వాల్మీకి నారదుడి కాళ్ళ మీద పడతాడు. నారదుడు పాపాలు మానేసి, ధ్యానం చెయ్యి అని చెప్పాడు. ఆ రకంగా చేసి గొప్ప మహర్షి అయ్యాడు వాల్మీకి. ఆయన రామాయణమే వ్రాయగలిగాడు.

అప్పుడు మా పిల్లలతో చెప్పాను, ఇలాంటి వ్యాపారం నేను చేయలేను, మీకు కావాలంటే మీరు చేసుకోండి అన్నాను. వాళ్ళ ఆస్తులు వాళ్ళకి పంచేసి మావి మేము ఉంచుకుని, అప్పటినుంచి పూర్తిగా ఈ జ్ఞానమార్గంలోనే మేము జీవిస్తున్నాము.

ఆత్మ అయిన నాకు ధనం, సంపదలు, ఈ విశ్వంలో ఉన్నవి, ఈ కంటికి కనిపించేవి ఏవి నాకు లాభం లేదు, జ్ఞానమే నాకు లాభం అని తెలిసింది. అప్పటినుంచి నేను, మేడం ఇద్దరం ఈ జ్ఞాన సంపాదనలో పడ్డాం.

ఒకటి రెండెళ్లు గడిచాక నాకు అనిపించింది. మా పెద్దలు 60ఏళ్ళు లోపే శరీరం వదిలారు. నాకు అప్పుడే 53 వచ్చేసింది. అప్పటికి ఆత్మైన నేను ఏమీ సంపాదించుకోలేదు. ఎంత జీవితం వేస్ట్ అయిపోయింది, ఇప్పుడు ఎలా అని ఆలోచించాను. పత్రి గారిని అడిగాను, ఏమండీ మీ పరిచయం నాకు పది సంవత్సరాల క్రితమే అయ్యి ఉంటే ఎంత బాగుండునండి అన్నాను.

అప్పుడు పత్రి గారు అయిపోయిందేదో అయిపోయింది, ఇక్కడి నుంచి అయినా జాగ్రత్తపడు అన్నారు. ఆ మాటతో ఈ జ్ఞాన సంపాదన కూడా రాత్రి పగలు కష్టపడి సంపాదించాలి అని నిర్ణయం తీసుకున్నాను. అందుకే ఏ రోజు వృధా చేసేవాడిని కాదు.

భీమవరంలో మూడు రోజుల క్లాసులు ప్రారంభించడమే కాదు. అన్ని ఊళ్లకి తిరిగి ఈ జ్ఞానాన్ని బోధించేవాడ్ని. ఎందుకు జ్ఞానమే నేను బోధిస్తున్నాను అంటే ఆత్మైన నాకు లాభించేది జ్ఞానం కాబట్టి. పత్రి గారు ఇంకో సందర్భంలో ఏమన్నారంటే? పంచింది పెంచబడుతుంది అన్నారు. ఓ... ఈ సిద్ధాంతం కూడా ఉందా అని ఈ జ్ఞానాన్ని పంచితే ఎంతో పెంచుకోగలను అని అర్థమైంది.

అందుచేత జ్ఞాన సంపాదన మీదే అప్పటి నుంచి దృష్టి పెట్టాను. నేను, మా మేడం ఇద్దరం జ్ఞాన సంపాదన మీదే దృష్టి పెట్టాము.

మేము జ్ఞానం పంచుతున్న కొద్ది మా జ్ఞానం కూడా పెరుగుతుంది అన్నది తెలుసుకున్నాం.

అంతేకాదు పత్రి గారు కూడా జ్ఞానమే పంచుతూ చాలా గొప్పవాడు అయ్యాడు. పత్రి గారు ఆఖరి శ్వాస వరకు అలాగే తిరిగాడు, మా నిర్ణయం కూడా అదే. అందుకే నాన్ స్టాప్‌గా తిరుగుతున్నాం. ఈ జ్ఞాన దానం అత్యంత గొప్పది కాబట్టి ప్రకృతి యొక్క సహకారం మాకు లభిస్తుంది. ఈ వయసులో కూడా మేము తిరగగలుగుతున్నాం. మా మేడం ఫైర్ యాక్సిడెంట్ అయినా కూడా తిరగగలుగుతుంది అంటే ప్రకృతి యొక్క సహకారమే.

అందుచేత ఈ ప్రపంచంలో ఉన్నవన్ని సారహీనమైనవి, స్వప్న తుల్యమైనవి అని అర్థం చేసుకుని ఆత్మకు లాభించే జ్ఞానాన్ని సంపాదించుకోండి.

బుద్ధుడు సంసార బంధాల నుంచి బయట పడాలి అన్నారు. ఆదిశంకరాచార్యుల వారు కూడా ఎన్నో సందేశాల్లో ఈ విషయం మీద భజ గోవిందంలో వివరించడం జరిగింది. ఆయన ఏమన్నారంటే?

**కస్త్వం కోహం కుత ఆయతః**
**కా మే జననీ కో మే తతః**
**ఇతి పరిభావాయ సర్వమాసారమ్**
**విశ్వం త్యక్త్వా స్వప్నవిచారం ॥**

తాత్పర్యం:- నీవు ఎవరు? నేను ఎవడిని? నేను ఎక్కడి నుంచి వచ్చాను? నా యొక్క తల్లి ఎవరు? తండ్రి ఎవరు? సారహీనమైన, స్వప్న తుల్యమైన ఈ విశ్వాన్ని ఈ విధమైన విచారణ ద్వారా విడిచిపెట్టాలి. ఈ విశ్వమే సారహీనమైంది అన్నారు. స్వప్న తుల్యం అంటే స్వప్నం లాంటిది అన్నారు శంకరాచార్యుల వారు.

అలాంటి విశ్వంలో ఉన్నవన్నీ కూడా స్వప్న తుల్యము అంటే సారహీనము. అందులో ఏమీ లేదు. విశ్వంలో ఉన్నవన్నీ అలాంటివే కదా? అదే తెలుసుకోవాల్సింది. చూడు నువ్వు ఉన్నావు, ఇంకా ఎంతో మంది ఉన్నారు, ఇంకా ఎన్నో ఉన్నాయి, ఎన్నో రకాలు ఉన్నాయి, ఎన్ని రకాల జీవరాశులు ఉన్నాయి, అలా చూస్తే అనంతంగా కనిపిస్తున్నాయి.

ఇలాంటి విశ్వంలో ఉన్న నువ్వు ఓ ప్రశ్న వేసుకోవాలి. నేనెవరు? నీవు ఎవరు? ముందు ఆ ప్రశ్న వేసుకోవాలి. రమణ మహర్షి గారు ఆయన దగ్గరికి ఎవరు ఏ కోరికతో వెళ్ళినా ముందు నువ్వు ఎవరో తెలుసుకో అంటారు, ఏ సమస్యతో వెళ్ళినా, ఎవరు వెళ్ళినా అదే ప్రశ్న వేసేవారట. కొంతమంది అనుకునేవారట ఏదో చెప్తారు అని వెళ్తే నువ్వు ఎవరో తెలుసుకో అంటారు? దానికి అక్కడిదాకా వెళ్లడం ఎందుకు అని అనుకునేవారట.

అలా అనుకుంటారు కానీ, నువ్వు ఎవరు అన్న దాంట్లోనే పరిష్కారం దాగి ఉంది అని అర్థం చేసుకోరు. కడ్తాల్ యజ్ఞంలో పత్రి గార్ని కొంతమంది స్టేజ్ మీద ఇంటర్వ్యూ చేశారు.

వీళ్ళంతా ఎన్నో ప్రశ్నలు వ్రాసుకుని వచ్చేవారు. వాళ్ళు రకరకాల ప్రశ్నలు వేస్తే, ఆయన ఏం చెప్పేవారంటే? ధ్యానం చేయ్యండి అనేవారు. ఎవ్వరు ఏ ప్రశ్న అడిగినా ధ్యానం చేయాలి అనేవారు. నా పిల్లోడు సరిగ్గా

చదవట్లేదు, నా మాట వినటం లేదు,  నాకు సరిగ్గా గుర్తుండట్లేదండి, నాకు శాంతి లేదండి, అలా ఏ సమస్య ఆయనని అడిగినా ఆయన ఒక్కటే సమాధానం చెప్పేవారు,  ధ్యానం చెయ్యి, ధ్యానం చేయించు అనేవారు.

దానికి ఆయన దగ్గరికి వెళ్ళేది ఏంటి అని అనుకుంటే వాడికంటే మూర్ఖుడు ఎవడు లేడు. అన్నిటికీ పరిష్కారం ధ్యానమే అన్నది విచారణ చేస్తే చివరికి ఏ సమస్యకైనా పరిష్కారం ధ్యానమే అన్న ఆన్సర్ వస్తుంది.

పత్రి గారు ఒకసారి ఏం చెప్పారంటే? నేను 50 వేల పుస్తకాలు చదివాను. వాటిని ఒక మిక్సీలో వేసి గ్రైండింగ్ చేశాను. చేస్తే అందులో నుంచి నాకు రెండు మాటలు వచ్చాయి. ఏమిటంటే **"హింసా చోడో! హంసా పకడో!".** ఈ రెండే వచ్చాయి. అప్పుడు అన్నిటికీ పరిష్కారం ఈ రెండే అని నాకు అర్థమైంది అని ఆయన అన్నారు. ఆయన చెప్పే సందేశాల సారం చూస్తే చివరికి ఈ రెండు మాటలు, హింసను వదిలిపెట్టు అంటే మాంసాహారం తీసుకోకు. హంసను పట్టుకో అంటే "శ్వాస మీద ధ్యాస" ఉంచు అన్నారు.

గుర్తుపెట్టుకోండి ఇక్కడ చాలా మందికి ఇది అర్థం కావట్లేదు. ఆయన హంసా పకోడో అన్నారు కాని మ్యూజిక్ పట్టుకో అని అనలేదు.

విచిత్రం ఏమిటంటే? ఆయన చెప్పిన హంసను అంటే శ్వాసను వదిలేసి గైడింగ్, మ్యూజిక్ పట్టుకుంటున్నారు.

ఆయన ఇంకా ఏమన్నారంటే? నువ్వు హంసని పట్టుకుంటే హంసవి అవుతావు అన్నారు. రామకృష్ణ పరమహంస, యోగానంద పరమహంస లాగ గొప్పగా అవుతావు అన్నారు.

నేను క్లాసులకు వెళ్తుంటే ఎన్నో ప్రశ్నలు అడుగుతారు, ఎన్నో సమస్యలు చెప్తారు. అప్పుడు నాకు వాటి పరిష్కారం గురించి ఆలోచించేవాడిని. పరిష్కారం చివరికి ఈ రెండు పాయింట్ల దగ్గరికి వచ్చేది. మీరు ఒక్కసారి  జీవితం శాస్త్రం, జీవత శాస్త్రం 2, జీవత సూక్ష్మాలు, జీవత సత్యాలు చదవండి, ఇవన్నీ జీవిత సమస్యల మీదే వ్రాశాను.

మీరు ఒక సమస్య తీసుకుంటే?  నాలుగు పాయింట్లు మీద అధ్యయనం

చెయ్యాలి. 1) సమస్య, 2) సమస్య వల్ల వచ్చే నష్టాలు, 3) ఆ సమస్య ఎందుకు ఉత్పన్నమైంది? దానికి కారణం ఏంటి? 4) పరిష్కారం.

సమస్య ఉత్పన్నమైనప్పుడు సమస్య నుంచి ఎలా బయటపడాలి అన్నది కాదు, ఈ నాలుగు ఆలోచించినప్పుడు కచ్చితంగా సరైన పరిష్కారం లభిస్తుంది సమస్య నుంచి బయట పడతారు.

నేను చాలా ఆధ్యాత్మిక సంస్థలలో ఉండే గురువుల్ని, స్వామీజీలని గమనించాను, అంతేకాదు వారు ఎవరిని అనుసరిస్తున్నారో! ఆ గురువుది కానీ, ఆ దేవుడి ఫోటో వెనకాల పెట్టుకుంటారు. వాళ్ళు సమస్య వల్ల, కష్టాలవల్ల వచ్చే నష్టాలు చెప్తారు, కాని ఎందుకు వస్తున్నాయో! కారణం చెప్పరు.

వారు చెప్పే పరిష్కారం వారిని ప్రార్థించు నీ కష్టాలన్నీ పోతాయి అంటారు. అలాగే కృష్ణుడు బొమ్మ పెట్టినోళ్ళు కృష్ణుడిని ఆరాధించు నీ సమస్యలన్నీ పోతాయి అంటారు. అలాగా ఎవరో ఒకళ్ళని ఆశ్రయించమంటారు. ఆ గురువుని ఆశ్రయించు ఆయనే అన్ని చూసుకుంటాడు అంటారు. అంతేగాని ఎవ్వరు కారణం గురించి చెప్పరు.

కానీ మీరు కారణం తెలుసుకుంటేనే పరిష్కారం దొరుకుతుంది. అలా ప్రతి దానికి నేను కారణం తెలుసుకున్నాను. అవే మీకు పుస్తకాల్లో ఉన్నాయి చదవండి.

అవే నేను ఆ పుస్తకాల్లో కూడా వ్రాశాను. ఏవైనా సరే కష్టాలు అన్నవి కర్మల వల్లే వస్తాయి. ఆ కర్మలు గత జన్మల్లో చేసుకున్నవి అవ్వచ్చు. అవి ఎంచుకొని వచ్చారు. ఇక్కడ సృష్టి యొక్క నియమం జ్ఞానం పెరిగితే మీకు అర్థమవుతుంది. నియమం ఏంటంటే ఎంచుకొచ్చిన కర్మలు చిన్ననాడే అనుభవించవలసినటువంటి ఏర్పాటు లేదు సృష్టిలో.

సహజంగా ఎంచుకొచ్చిన కర్మలు ముసలితనంలో అనుభవించే ఏర్పాటు వుంది. అందుకే యవ్వనంలో ఎవరికీ పెద్ద కష్టాలు వుండవు. అందుకేఉ ముసలితనంలోనే ఎక్కువ కష్టాలు వుంటాయి.

శంకరాచార్యుల వారు నీవు ఎవరు? నేను ఎవడిని? ఎక్కడి నుంచి

వచ్చాను? నా తల్లి ఎవరు? తండ్రి ఎవరు? అన్నారు.

మీరు అనుకోవచ్చు శంకరాచార్యుల వారు ఇలా చెప్పారేంటి. నా తల్లి నా తండ్రి నాకు తెలియదా? తెలుసు కానీ వాళ్ళు నీ తల్లి, తండ్రి అనుకుంటున్నావు. విచారణ చేస్తే నీకు అర్థమవుతుంది.

అది నీకు అర్థమైనప్పుడే ఈ సంసార బంధం నుంచి నువ్వు బయట పడతావ్. లేకపోతే ఈ సంసార బంధంలోనే ఉంటావు. ఆ బంధంలో ఉంటే చెయ్యి కూడని పనులు చేస్తావ్, తప్పులు చేస్తావ్, పాపాలు చేస్తావ్. దానివల్ల మళ్ళీ, మళ్ళీ జన్మలు తీసుకుంటావు. అలా నీ జీవితానికి అంతం కనబడదు.

అందుచేత శంకరాచార్యుల వారు ఏం చెప్పారు అంటే ఈ విశ్వంలో ఉన్నవన్నీ కూడా సారం లేనివి నాయనా. స్వప్న తుల్యమైనవి నాయనా. స్వప్నం అంటే కల లాంటిది అని తెలుసుకోవాలి. కల ఎంతో? ఈ జరుగుతున్నది కూడా అంతే. కల ఉన్నంత సేపు నిజం అన్నట్టుగా అనిపిస్తుంది, మెలకువ రాగానే మాయమైపోతుంది. అప్పుడు అనుకుంటావ్ ఓస్ కలా అని చెప్పి.

అందుచేత ఇప్పుడున్న జీవితం కూడా కలే అన్నది తెలుసుకోవాలి. అది అర్థమవుతే ఈ వ్యామోహాలు, వీటి మీద ఉన్న మమకారాలు వదులుకొని సంసార బంధాల్లో నుంచి బయట పడతారు. వాడు ఉత్తమ పురుషుడు అని బుద్ధుడు చెప్పడం జరిగింది.

పత్రి గారు కలల గురించి బాగా చెప్పారు. అసలు ఈ కలలు అనే ఏర్పాటు ప్రకృతిలో ఎందుకు ఏర్పాటు చేయబడింది. హాయిగా నిద్రపోతే వదిలిపోయేదానికి మళ్ళా మధ్యలో కలలు వస్తాయి. ఈ కలల వల్ల ఉపయోగం ఏమిటి? గుర్తుపెట్టుకోండి సృష్టికర్త ఏది చేసినా కూడా దానికి ఒక కారణం వుంటుంది.

కారణం లేకుండా ఏమి జరగవు. మరి ఈ కలలకు కారణం ఏమిటి? అన్నది తెలుసుకుందాం. బుద్ధుడు చెప్పిన దాంట్లో నుంచి ఇంకా లోతుగా వెళ్తే ఇంకా ఎన్నో తెలుసుకోవచ్చు.

శంకరాచార్యుల వారు చెప్పినటువంటి శ్లోకం గురించి చెప్పుకుంటున్నాం.

**కస్త్వం కోహం కుత ఆయతః**

**కా మే జననీ కో మే తతః**

**ఇతి పరిభావాయ సర్వమాసారమ్**

**విశ్వం త్యక్త్వా స్వప్నవిచారం ॥**

అని చెప్పి ఆ భజగోవిందంలో ఉన్నటువంటి శ్లోకం. దీని తాత్పర్యం ఏంటంటే నీవు ఎవరు? నేను ఎవడను? నేను ఎక్కడి నుంచి వచ్చాను? నా తల్లి ఎవరు? నా తండ్రి ఎవరు? సారహీనమైన, స్వప్న తుల్యమైన ఈ విశ్వాన్ని ఈ విధమైన విచారణ ద్వారా విడిచిపెట్టాలి అది దీని తాత్పర్యం.

ఈ సంసార బంధంనుంచి ఎందుకు బయట పడాలి? అంటే విచారణ చేయమని చెప్తున్నారు. దేని గురించి విచారించాలి? నీవు ఎవరు? నేను ఎవడను? నేను ఎక్కడి నుంచి వచ్చాను? నా యొక్క తల్లి ఎవరు? నా తండ్రి ఎవరు? ఈ ప్రశ్నలన్నిటికీ సమాధానం సంపాదించుకోవాలి.

తెలిసిందని ఊరికే అంటారు కానీ అర్థం కాదు. గుర్తుపెట్టుకోండి తెలియడం వేరు అర్థం చేసుకోవడం వేరు. తెలిసిన వాడు చెబుతాడు. అర్థం చేసుకున్నవాడు ఆచరిస్తాడు. మీ అందరికీ తెలుసు కానీ ఆచరించట్లేదు అంటే మీకు ఇంకా అర్థం కాలేదని లెక్క. ఈ విచారణ చేసేవాడికి. ఎందుకు విచారణ చేయాలి? ఈ సంసార బంధంలో నుంచి బయట పడాలి.

ఈ సంసారం మీద మమకారం పోవడం ఎందుకు? బుద్ధుడు అన్నట్టు ఉత్తమ పురుషుల కోవలోకి మనం చేరడానికి. ఎవరు ఉత్తమ పురుషుడు? మోక్ష స్థితిలో ఉన్నవాడే ఉత్తమ పురుషుడు. దేని కోసం మనం ఇంత తపన పడుతున్నామో, తాపత్రయ పడుతున్నామో అది పొందాలి అంటే ఉత్తమ పురుషుడు కావాలి. దానికి ఒక లక్షణం ఏమిటి అంటే సంసార బంధనలో నుంచి బయట పడాలి.

అందుచేత ఈ విచారణ తప్పనిసరి. నీవు ఎవరు? నీ ఎదురుగుండా ఉన్న వాళ్ళు, నీ కుటుంబంలో ఉన్న వాళ్ళు ఎవరు? నేను ఎవడిని? నేను ఎక్కడి నుంచి వచ్చాను? నా తల్లి ఎవరు? నా తండ్రి ఎవరు? ఈ విచారణ చేయాలి. ఎందుకు? ఇవన్నీ సారహీనమైనవి అంటే సారం లేనివి అంటే ఉపయోగం లేనివి. ఇది ఎవరికి తెలుస్తుంది? నేను దేహం కాదు, నేను ఆత్మను అన్నవారికి తెలుస్తుంది.

సారం లేని వీటిని పట్టుకుంటే ఆత్మ అయిన నువ్వు ఎంతో నష్టపోతావు, మోక్షానికి దూరం అయిపోతావు. సారం లేని రసం లేని ఒక బత్తాయి కొంటే గడ్డిలా ఉంటుంది, రసం రాదు, దేనికి ఉపయోగపడదు. అలాగే ఈ సారహీనమైనవన్నీ పట్టుకుంటే ఆ జన్మ వేస్ట్ అయిపోతుంది. అసలు జన్మ ఎందుకు తీసుకున్నాం ?

అందుకే శంకరాచార్యుల వారు అవి సారహీనమైనవి అన్నారు. ఇంకా ఏమని చెప్పారంటే స్వప్న తుల్యమైనవి అని కూడా అన్నారు. స్వప్నము అంటే కలల్లాంటివి అన్నారు. మీరు చూడండి కల జరుగుతున్నంత సేపు నిజమని అనిపిస్తుంది. జరుగుతున్నట్టుగానే అనిపిస్తుంది. అన్ని అనుభూతి చెందుతూ ఉంటాం. కానీ మెలుకువ రాగానే అర్థమవుతుంది అది కల అని. నిరుత్సాహ పడతాం.

ఒక్కోసారి మంచి కల వచ్చినప్పుడు బాధపడతాం కూడా. ఈ సంసారం కూడా అంతే నాయనా అంటున్నారు శంకరాచార్యుల వారు. నువ్వు వీళ్ళంతా నిజం అనుకుంటున్నావ్. నీ వాళ్ళు, నీ బంధువులు, నీ కొడుకు, నీ తల్లి, నీ డబ్బు అనుకుంటున్నావ్. ఇవన్నీ స్వప్న తుల్యం అంటే కల లాంటివే నాయనా, కల ఎంతో ఇది అంతే అంటున్నారు శంకరాచార్యులవారు.

నువ్వు పెద్ద ధనవంతుడిగా కల కన్నావు, ఎంతో పొంగిపోతావు. ఎంత అదృష్టం అనుకుంటావు, ఆ కలలోనే ఆ డబ్బుతో మేడలు కట్టిస్తావు, నీ కోరికలన్నీ తీర్చుకుంటావు, చాలా పొంగిపోతావు. మెలకువ వస్తుంది. ఏమంటావు? ఏంటి నాకేమి డబ్బు లేదా? మేడలు లేవా? అంతా ఉత్తిదేనా!

అని నిరుత్సాహ పడతావు. ఈ సంసారం కూడా అలాంటిదే! కల లాంటిదే అని గుర్తుపెట్టుకోండి.

అంతేకాదు ఈ విశ్వమే స్వప్నం లాంటిది అన్నారు. విశ్వమే స్వప్నం అయితే, విశ్వంలో ఉన్నవన్నీ స్వప్నం కాదా? ఆలోచించండి. అందుచేత వీటిని కాస్త విచారణ ద్వారా విడిచిపెట్టు నాయనా అంటున్నారు శంకరాచార్యుల వారు.

ముఖ్యంగా ఈ సంసార బంధంలో నుంచి బయట పడాలంటే సంసారమే ఒక కల లాంటిది అన్నది అర్థం చేసుకోవాలి.

చాలామంది పీడ కలవస్తే బాధపడుతుంటారు, మంచి కల వస్తే సంతోషిస్తారు. కానీ ఈ కలలు కనే ఏర్పాటు ప్రకృతిలోనే ఉంది. ఇది సృష్టిలో సృష్టికర్త చేసిన ఏర్పాటు. ఆయన ఏర్పాటు చేయకపోతే ఎవరికి కలలు రావు.

ఎందుకు ఏర్పాటు చేశాడు? ముఖ్యంగా కలల ద్వారా రెండు రకాల జీవిత పాఠాలు నేర్చుకోవడానికి. ఎందుకంటే ప్రకృతి ఏది చేసినా మానవులకు ఉపకారం కోసమే, లాభం కోసమే, ఎదుగుదల కోసమే. భగవంతుడు ఏమీ చేయట్లేదు అనుకుంటారు, కాని ఆయన చేసే ఉపకారాలు చూస్తే ఆశ్చర్య పోతారు.

ప్రకృతి రెండు రకాల లాభాలు కలిగించడానికే ఈ ఏర్పాటు.

1) పచ్చి నిజం 2) పరమ సత్యం అనే పాఠాలు నేర్చుకోవడానికి.

మీకు అర్థం కావాలంటే జరుగుతున్నదంతా కల లాంటిదే అని చెప్తుంది ప్రకృతి, అదే పచ్చి నిజం. అంటే మీరు కన్న కల ఎలాంటిదో, ఇప్పుడు జరుగుతున్న జీవితం కూడా అలాంటిదే అని ప్రకృతి మనకు చెప్తుంది. అంతేకాదు ఇంకోక పరమ సత్యం కూడా చెప్తుంది. ఏమిటంటే "య దృశ్యం, తన్నశ్యం". అంటే ఏది కనిపిస్తుందో, ఏది చూస్తున్నావో అదంతా నశించిపోయేదే అన్నది కూడా బోధిస్తుంది ప్రకృతి.

నువ్వు కనిపించేదంతా జరిగేది, ఉందేది, కరెక్ట్ అనుకుంటున్నావు. కాని ఏది చూస్తున్నావో! అంతా నశించిపోయేదే. ఉపనిషత్తులోనే గొప్ప సందేశం

"య దృశ్యం తన్నశ్యం" ఏది కనిపిస్తుందో అదంతా నశించిపోయేదే. అన్న విషయాన్ని బోధిస్తుంది.

ప్రకృతి కలల ద్వారా ఇంకో లాభం కూడా కలిగిస్తుంది. మానవులకు ఎన్నో తీరని కోరికలు ఉంటాయి. అవి తీరక ఎంతో నిరుత్సాహ పడతారు, దేవుణ్ణి నిందిస్తారు కూడా! ఆ కోరికలు తీరలేదని బాధపడతారు. కానీ ప్రకృతి ఏం చేస్తుందంటే తీరని కోరికలను కలల ద్వారా తీరుస్తుంది. ఒకటి జరుగుతున్నదంతా కల లాంటిదే. బాధపడతారు మా అబ్బాయి సరిగ్గా చదవట్లేదు, మా అమ్మాయికి ఇంకా పెళ్లి కాలేదు, నాకు వ్యాపారంలో నష్టం వచ్చింది, నేను మేడ కట్టలేకపోయాను.

గుర్తుపెట్టుకోండి మీ అబ్బాయి సరిగ్గా చదవంది కలలో. ఆ విషయం తెలియట్లేదు. ఊరికే బాధపడిపోతారు. మా అమ్మాయికి పెళ్లి కాలేదు, ఎక్కడ? కలలో! కలలో పెళ్లి కాకపోతే మీకేంటండీ. నేను మేడ కట్టలేకపోయాను ప్రక్కవారు కట్టేశారు. ఎక్కడ? కలలో. అందుచేత జరుగుతున్నదంతా కల లాంటిదే అని తెలుసుకున్నోడికి దేనికి దుఃఖపడడు.

"య దృశ్యం తన్నశ్యం" అన్నది పరమ సత్యం. ఈ సత్యం తిరుగు లేనిది. ఇక దీన్ని ఎవరూ మార్చలేరు. ఏది కనబడుతుందో అది నశించేదే, వుండేది కాదు, శాశ్వతం కాదు. ఆ ఒక్క మాటలో ఎంత అర్థం ఉందో గమనించండి!

అంతేకాదు ఇంకొకటి కూడా మనకి ప్రకృతి ఈ కలల ద్వారా బోధిస్తుంది. నీకు తీరని కోరికలు తీరుస్తుంది. వాడికి కారు కొనాలని వుంటుంది. ఒక ఆవిడకి వస్తువులు బాగా కొనుక్కోవాలని ఉంటుంది. ఏం చేస్తారు? వాడికి డబ్బు లేదు కొనలేడు, ఈవిడకి డబ్బు లేదు. ఈవిడా కొనలేదు. ఈవిడకి డైమండ్ నెక్లెస్ పెట్టుకోవాలని వుంది. ఏం చేస్తుంది? ఓ ఉంగరమే కొనుక్కునే స్థితి లేదు. డైమండ్ నెక్లెస్ ఏలా కొంటుంది? కొనలేదు, అందుకే భగవంతుడు కలలద్వారా తీరుస్తున్నాడు.

చూసుకోండి కావాలంటే తీరని కోరికలే కలల రూపంలో వచ్చి మీ

కోరికలు తీరుస్తూ ఉంటాయి. ఆ కోరికలు తీరుతున్నప్పుడు ఆ కారు కొనుక్కొని కార్లో తిరుగుతున్నప్పుడు, ఆ కల కంటున్నప్పుడు మెలుకువ వస్తే ఎంత బాధపడిపోతారో.

ఆ కల అలా ఉండిపోతే ఎంత బాగుండునో అనుకుంటారు. ఈవిడ డైమండ్ నెక్లెస్ పెట్టుకుని తిరుగుతూ ఉంటే, అందరూ చూసి మెచ్చుకుంటూ ఉంటే ఆవిడ వంకే చూస్తూ ఉంటే, ఆ కల అలా ఉండిపోతే ఎంత బాగుండునో అనిపిస్తూ ఉంటుంది. కానీ విచిత్రం మెలకువ వచ్చేస్తుంది. ఎంత నిరాశ పడతారో! అప్పుడు అనుకుంటారు కల నిజమవుతే ఎంత బాగుండును అని.

కొంతమందికి ఒక్కోసారి కలలు నిజమవుతాయి. అప్పుడు కల నిజమాయగా, కోరికలు తీరేగా అంటూ పాటలు కూడా పాడుకుంటారు.

ఒకడు ఒక సినిమా హీరోయిన్ అనుభవిస్తే చాలు అనుకుంటాడు. అది బలమైన కోరిక అయినప్పుడు ఏదో ఒక రోజు ఆవిడని అనుభవించినట్టు కల వస్తుంది.

అలా తీరని కోరికలు తీర్చుకోవడం, డబ్బు సంపాదించడం లాంటివికూడా కలలో నిజమయినట్టుగా అనిపిస్తుంది. అది ప్రకృతి చేసిన ఏర్పాటు. చాలా మంది ఏమనుకుంటారంటే? అది కల, ఇప్పుడు జరుగుతున్నది నిజము అనుకుంటారు.

గుర్తుపెట్టుకోండి శంకరాచార్యుల వారు ఇప్పుడు జరుగుతున్నది కూడా కలే అంటారు. నిద్రలో వచ్చిన కల ఎలాంటిదో మెలకువలో జరుగుతున్నదంతా కూడా అలాంటి కలే. అదే శంకరాచార్యులు చెప్పారు. ఈ విశ్వమంతా స్వప్న సదృశ్యం అన్నారు, కల లాంటిదే అన్నారు. సృష్టి ఎంత గొప్పదండి?

ఇదంత జ్ఞానం పెరిగితే అర్థమవుతుంది. అజ్ఞానంలో ఉంటే ఏమి అర్థం కాదు. మీరు చూడండి నేరం చేసిన వాళ్ళని జైల్లో పెడతారు, అంటే బంధింపబడతారు. కానీ ఇంకో విషయం మీకు తెలియదు, కర్మలు చేసిన వారందరు భూమి అనే జైల్లో బంధింపబడతారు.

మానవుడు ఏర్పాటు చేసిన జైలు ఎంతో, భగవంతుడు ఏర్పాటు చేసిన

ఈ భూమి అనే జైలుకూడా అంతే! ఈ భూమి అన్నదాన్ని భగవంతుడు ఏర్పాటు చేశాడు. జైలు అన్నదాన్ని మానవుడు ఏర్పాటు చేశాడు. మానవుడు ఏర్పాటు చేసిన జైల్లో ఎలా బంధింపబడి వాళ్ళు నలుగుతూ ఉంటారో, బాధపడుతూ వుంటారో, భగవంతుడు ఏర్పాటు చేసిన ఈ భూమి అనే జైల్లో బంధింపబడి అంతా రకరకాలుగా బాధలు పడుతూ ఉంటారు.

కష్టాలతో, సమస్యలతో, ఇబ్బందులతో బాధపడుతూ ఉంటారు. బాధలు వచ్చాయి అనుకుంటారు. కాని జైల్లో పడే బాధ అనుకోవట్లేదు. జైల్లో ఉంటే ఎన్ని బాధలో, ఈ భూమ్మీద ఉన్నా కూడా అన్నీ బాధలే. జైల్లో ఉన్నవాడు జైల్లో నుంచి ఎలా బయట పడాలని అనుకుంటాడో, ఈ భూమ్మీద ఉన్నవాడు భూమి నుంచి బయట పడాలని అనుకోడు విచిత్రం, కాని జ్ఞానులు అనుకుంటారు.

ఈ భూమి అనే జైలు నాకెందుకు? ఇంక నేను ఈ జైలుకి రాకూడదు, ఈ జైలు నుంచి శాశ్వతంగా బయట పడాలి. ఈ బంధంలో నుంచి నేను విముక్తిడ్ని అవ్వాలి అనుకుంటాడు జ్ఞాని. అజ్ఞానికి ఇవి ఏమీ తెలీదు, ఏదో జీవిస్తాడు, ఏదో చేస్తాడు, కర్మలు చేసేస్తాడు, పాపాలు చేస్తాడు, పుణ్యాలు చేస్తాడు, మళ్ళా మళ్ళా భూమిమీదకు వస్తూ ఉంటాడు. మళ్ళా బాధపడుతూ ఉంటాడు.

వచ్చిన తర్వాత ఈతి బాధలు ఉంటాయి. జన్మ దుఃఖం, జరా దుఃఖం అని. ఇలా ఎన్నో రకాలు సమస్యలు, ఇబ్బందులు ఉంటాయి.

ఎందుకంటే ఈ సంసారం ఒక కల లాంటిది అని చెప్పారు శంకరాచార్యుల వారు. ఇంకా స్వప్న సదృశ్యం అని అన్నారు. ఇది అర్థం చేసుకుంటే మీకు సంసారం మీద మమకారం ఉండదు. లేకపోతే పిల్లల మీద, భార్య, భర్త మీద, ధనం మీద మమకారం వదలరు. నా నా అంటూ ఏడుస్తారు. అందుకే అంటారు, నా అన్నది వదిలితేనే మోక్షం అని. అది మీకు అర్థం కావట్లా.

ఈ 'నా' నా అని వంకలు పెట్టుకుంటూ చాలామంది భీమవరం రావడం మానేస్తున్నారు. అడిగితే వద్దామనే ఉందండి, కాని ఏదో ఇబ్బంది.

కొంతమంది, పదేళ్ల నుంచి భీమవరం వద్దామని అనుకుంటున్నారట కాని రాలేకపోతున్నారు. అందుకే సంసార బంధాలు వదిలినవాడే ఉత్తమ పురుషుడు అన్నారు బుద్ధుడు.

పత్రిగారు నామాలు తీసేయవయ్యా అంటారు. అంటే నాది, మాది అన్నది తీసేయ్ అంటారు. అసలు నా అన్నది లేదు, మాది అన్నది లేదు, అంతా స్వప్నం, అంతా కల కాబట్టి. అందుకే విచారణ చెయ్యి అన్నారు శంకరాచార్యులు వారు. తెలుసుకొండి 'నా' ని వదిలిపెడితేనే మోక్షం. 'నా' ని పట్టుకుంటే దుఃఖం. ఈ సత్యాన్ని తెలుసుకోండి.

మోక్షం పొందకపోతే జీవితం ఎంత దుర్భరంగా ఉంటుందో అన్నది నీకు అర్థమవుతే ఆ మోక్షం పొందాలనే కాంక్ష పెరుగుతుంది. ఆ కాంక్ష వున్నవాడే, ఆ ప్రయత్నం చేస్తాడు. అలాంటి వాడిని ముముక్షువు అంటారు పెద్దలు. ఆ ముముక్షత్వం ఉన్నవాళ్లే ఈ ప్రయత్నం చేస్తారు. ఇప్పుడు మనమంతా కూడా ముక్షువులమే అంటే మోక్షం పొందాలనే ప్రయత్నం చేసేవారమే.

లేకపోతే ఇంత శ్రద్ధగా ఇన్ని సంవత్సరాల నుంచి జూమ్ లోకి ఎందుకు వస్తాము చెప్పండి? ఈ విషయాలు ఎందుకు తెలుసుకుంటాం? తెలుసుకున్నవి ఎందుకు ఆచరిస్తాము?ఈ మోక్షం పొందే ప్రయత్నం కొంచెం కష్టమే! ఈ ప్రాపంచిక జీవితంలో ఉండి, ఇన్ని రకాల బరువులు, బాధ్యతలు, పనులు ఉ న్నవాళ్ళకి ఎంత కష్టం చెప్పండి?

అయినా సరే మరి ఇంత శ్రద్ధగా మీరంతా పాల్గొంటున్నారు. కారణం మోక్షం పొందాలనే. ఆ కాంక్ష ఎందుకు ఉంది? మోక్షం యొక్క గొప్పతనం తెలుసుకున్నారు కాబట్టి. ఈ సంసార జీవితంలో ఉన్న బాధలకి ఫుల్ స్టాప్ పెట్టాలని చెప్పి తెలుసుకున్నారు. ఎన్ని వదులుకుంటున్నారు? ఎంత కష్టపడుతున్నారు?

సుఖం కోసం కూడా చూడకుండా మోక్షం కోసమే కృషి చేస్తున్నారు. అందుకే ఆ గొప్పతనం తెలిసిన వాడు ఉత్తమ పురుషుడు అని బుద్ధుడు అన్నాడు.

మరి బుద్ధుడు చెప్పిన కోవలోకే మనమంతా వస్తాం.

ఇంకా ఆయన ఏం చెప్పాడంటే? సంసార బంధాల నుంచి బయట పడిన వారు అంటే ప్రతి ఒక్కరు సంసార జీవితం జీవిస్తున్న వాళ్ళమే. మనమేమి అన్ని వదిలేసి హిమాలయాలకో, అరణ్యాలకో, ఆశ్రమాలకు వెళ్ళిపోయిన వాళ్ళం కాదు. ఈ సంసారంలో ఉండడం వల్ల ఆ సంసారంలో ఉన్న వారి మీద సహజంగానే మమకారం ఉంటుంది.

ఎవరికైనా, ఏ భార్యకైనా, ఏ భర్తకైనా, ఏ తల్లికైనా, ఏ పిల్లలకైనా తమావారంటే ఇష్టం. ఏం చేసినా వాళ్ళ గురించే చేస్తూ ఉంటారు. ఓ రకంగా చెప్పాలి అంటే వీళ్ళ జీవితాన్ని కుటుంబం కోసమే త్యాగం చేస్తారు. కష్టపడి సంపాదించింది కూడా స్త్రీ, పురుషులు పిల్లల కోసం ఆ సంసారాన్ని ఉ పయోగిస్తూ ఉంటారు.

కారణం మమకారం. వాళ్ళంటే అంత ఇష్టం. ఆ ఇష్టం వల్ల ఈ సంసార బంధంలో చిక్కుకుపోతారు. బుద్ధుడు ఏమన్నాడంటే? అలా చిక్కుకుపోయిన వాళ్ళు మోక్షాన్ని పొందలేరు అన్నాడు. ఎందుచేతనంటే? వీళ్ళ జీవితం, వీళ్ళ సమయం, వీళ్ళకున్న శక్తి యుక్తులు, ధనం అన్ని సంసారానికే వినియోగిస్తారు. పుట్టినప్పటి నుంచి చనిపోయేదాకా అంటే జన్మ అంతా వాళ్ళకోసమే కష్ట పడతారు. తమకోసం ఆలోచించరు.

చనిపోయేటప్పుడు కూడా అరాటం పోదు. దీని మీద విద్యా ప్రకాశానందగిరి స్వామి వారు ఒక కథ చెప్పేవారు.

ఒకడు బాగా ముసలోడు అయ్యాడు. అవసాన దశలోకి వచ్చాడు. ఏదో కొన ప్రాణం ఉన్నట్టు ఉంది. ఇంకెలాగ పోతాడు అని అర్థమైంది. ఆ కుటుంబ సభ్యులు ఏం చేశారంటే వాడిని తీసుకొచ్చి ఇంటి బయట పడుకోబెట్టారు. అక్కడే పశువుల పాక కూడా ఉంది.

వీడు కాసేపటికి ఉస్ ఉస్ అంటున్నాడు. వీళ్ళంతా చాలా సంతోషించారు. నాన్నకు మళ్ళా ప్రాణం వచ్చేస్తుందేమో ఉస్ ఉస్ అంటున్నాడు

అనుకున్నారు. తీరా చూస్తే ఆ పశువుల పాకలో ఉన్నటువంటి ఆ గేదె, ఆ ఇంట్లో ఉన్న పాత చీపిరి కట్టని తింటుంది. ఆ పాడైపోయిన డొక్కు చీపిరి కట్ట తినేస్తుంది అని చెప్పి దాన్ని కొడదామని ఉస్స్ ఉస్స్ అంటున్నాడు. తినకు తినకు అని. ఇంటిలో వాళ్ళు నవ్వుకున్నారు. వీడు వెళ్ళిపోవడానికి సిద్ధంగా ఉన్నా, చీపురు కట్ట మీద ఉన్న భ్రాంతి కూడా వీడికి పోలేదు అని చెప్పి అనుకున్నారు.

ఇప్పుడు మానవుడి యొక్క జీవితం ఇలా వుంది. అన్నింటి మీద అంత మమకారం పెంచుకున్నారు. పిల్లల మీద, భర్త మీద, భార్య మీద, సంసారం మీద, అన్నిటి మీద ఇంత మమకారం. వీళ్ళకి మోక్షం ఎలా వస్తుందండి. అందుకే ఎవరు ఉత్తమ పురుషుడు అంటే బుద్ధుడు చెప్పాడు సంసార బంధాలలో నుంచి బయటపడిన వాడు అన్నారు.

సంసార బంధంలో నుంచి బయట పడటం అంటే వాళ్ళతో వుండకూడదని కాదు గుర్తుపెట్టుకోండి. వాళ్ళతో ఉండాలి మమకారం వుండకూడదు. అంటే వాళ్ళని చూడొద్దని కాదు. వాళ్ళ కోసం తప్పులు పాపాలు చేయకూడదు. అధర్మంగా ప్రవర్తించకూడదు. తన జీవితాన్ని నష్టపెట్టుకోకూడదు. తన మోక్ష ప్రయత్నాన్ని ఆటంకం కలిగించుకోకూడదు.

భూమ్మీదకు వచ్చి మోక్షం పొందాలి కానీ పతనం చెందకూడదు. ఎవరు పతనం చెందుతారు? ఈ మమకారం ఉన్నవాడు. సంసార బంధంలో చిక్కుకున్నవాడు వాడు. వాళ్లు లేకపోతే నేను లేను. వాళ్లే నా సర్వస్వం. నేను నష్టపోయినా పర్వాలేదు వాళ్ళు బాగుంటే చాలు. ఇలాంటి భావాలతో వున్నవాళ్లే సంసార బంధంలో ఉన్నవాళ్ళు.

ఇటువంటి సంసార బంధంలో నుంచి ఎవరైతే బయట పడతారో వారినే ఉత్తమ పురుషుడు అన్నారు. వాడే మోక్షం పొందగలడు. వాడే దుఃఖంలో నుంచి శాశ్వతంగా బయట పడగలడు. ఈ సంసార బంధంలో నుంచి బయట పడాలి అంటే విచారణ చేయమన్నారు శంకరాచార్యుల వారు.

అంటే నీవు ఎవరు? నేను ఎవడిని? నేను ఎక్కడి నుంచి వచ్చాను? నా యొక్క తల్లి ఎవరు? తండ్రి ఎవరు? ఇవన్నీ విచారణ చేయమన్నారు. తెలుసుకోమన్నారు. విచారణ చేయడం అంటే తెలుసుకోవాలి. నిజంగానే ఆవిడ నా తల్లా? ఆయన నా తండ్రా? ఎప్పుడు తెలుస్తుంది? ముందు నువ్వు ఎవరో తెలుసుకుంటే? నువ్వు ఎవరు? నువ్వు ఆత్మవు.

ఆలోచించండి? నీ తల్లి ఆత్మను కందా? తల్లి బిడ్డ శరీరాన్ని తయారు చేసింది. తల్లి గర్భంలో తయారు అవుతున్న శరీరంలో ఆత్మైన నువ్వు పైలోకాల్లో నుంచి వచ్చి ప్రవేశించినప్పుడే ఆ శరీరానికి జీవం వచ్చింది, అంటే ప్రాణం వచ్చింది, అంటే కదలికలు మొదలయ్యాయి. ఆ తల్లి శరీరంలో తయారయ్యే శిశువులో ఆత్మ అయిన నువ్వు ప్రవేశించకపోతే, తల్లి ఆ శిశువుకు జన్మనిచ్చినా అది మృత శిశువే అవుతుంది, జీవం ఉన్న శిశువు కాదు.

వెంటనే స్మశానానికి తీసుకెళ్లి కప్పెట్టేస్తారు. నా కొడుకు అని వుంచుకోదుగా తల్లి. ఎందుకు వుంచుకోదు? వుంచితే అది కుళ్ళిపోతుంది. కుళ్ళిపోయే శరీరం తల్లికి కొడుకు ఎలా అవుతాడు? తల్లికి కూతురు ఎలా అవుతుంది? ఆలోచించండి? మరి కొడుకు అయితే ఎందుకు తీసుకెళ్లి కప్పెట్టేస్తారు? వుంచుకోవచ్చుగా? ఉంచుకోరు. ఎప్పుడైతే ఆత్మవైన నువ్వు ఆ తల్లి గర్భంలో ఉన్న ఆ శిశువులో ప్రవేశిస్తావో! అప్పుడు ఆ శిశువుకి చలనం వస్తుంది.

ఆ చలనం వచ్చినప్పుడు తల్లి అంటూ ఉంటుంది లోపల తన్నుతున్నాడు అని. అప్పటిదాకా అనదు. కాని తంతున్నాడు అంటే ఆత్మ ప్రవేశించింది అనేగా? అంటే నువ్వు ప్రవేశించావు. ఇప్పుడు చెప్పండి ఆ తల్లికి నువ్వు పుట్టావా? అంటే కాదు అని చెపుతావు. ఆవిడ నీ శరీరానికి తల్లి, అంతే కానీ నీకు కాదు. నువ్వు శరీరం అయితే ఆవిడ నీకు తల్లి.

నువ్వు శరీరమా? శరీరంలో ప్రవేశించిన ఆత్మవి. అందుచేత ఆవిడ నీ తల్లికాదు, ఈ విచారణ చెయ్యమనే అదిశంకరాచార్యులవారు చెప్పేది.

నువ్వు పూర్ణాత్మ నుంచి వచ్చినటువంటి అంశవి. ఆ పూర్ణాత్మే నీకు తండ్రి, తల్లి. ఆయనే లేకపోతే నువ్వు ఎక్కడున్నావ్? నీకే తెలియదు, ఆత్మ కనిపించదు. ఆ గర్భంలో ఉన్నటువంటి శిశువులో ఆత్మ ఎప్పుడు ప్రవేశించిందో నీకు తెలియదు. ప్రవేశిస్తున్నప్పుడు నీకు కనిపిస్తే ఇవన్నీ అర్థం అవుతాయి. కనిపించకపోవడం వల్ల ఇవి నీకు అర్థం కావటం లేదు.

నా పిల్లవాడు పెరుగుతున్నాడు అనుకుంటూ ఉంటారు. ఇంకా విచిత్రం ఏంటంటే తల్లి గర్భంలో ఆ శిశువు ఉన్నప్పుడు చాలా చిన్న సైజు వుంటుంది. ఇంకా తక్కువ నెలలో ఉన్నప్పుడు ఇంకా చిన్న సైజు. బయటికి వచ్చిన తర్వాత, అంటే జన్మించిన తర్వాత రోజు రోజుకి ఎదుగుతూ ఉంటుంది. ఒక చిన్న శిశువులోనూ ఆత్మ ఇముడి ఉంది. ఈ శరీరం ఎంత పెద్దదైనా ఆత్మ శరీరం అంతా విస్తరించి ఉంటుంది. ఆత్మ యొక్క గొప్పతనం అది తెలుసుకోండి.

తల్లి గర్భంలో ఉన్న శరీరంలో ఆత్మ ఏదో ఒక లోకం నుంచి వచ్చి ప్రవేశించింది! ఆ ఆత్మ నీ కొడుకు ఎలా అవుతాడు? నీ కూతురు ఎలా అవుతుంది? కానీ అలా అని వదిలేయమంటారా? అది కాదు. సృష్టిలో కొన్ని ధర్మాలు ఉన్నాయి. పత్రిగారు చెప్తారు మనకి. సంఘ ధర్మం, సంసార ధర్మం ఇలా.

నీ తల్లిదండ్రులు ఆత్మైన నువ్వు ఎదగడానికి, జ్ఞానం పొందడానికి, పూర్ణాత్మగా ఎదగడానికి, భూమ్మీదకి రావడానికి, నీకు ఎలా అవకాశం కల్పించారో! అలాగే నువ్వు కూడా ఇంకా కొన్ని ఆత్మలకి అవకాశం కల్పించాలి. అదే సంసార ధర్మం. నీ తల్లి తండ్రులు ఎలా పెంచారో! అలాగే రెక్కలు వచ్చేదాకా పెంచి పోషించాలి.

వారు ఎప్పుడైతే పెద్దవాళ్ళు అవుతారో, మేజర్లు అవుతారో వారి ప్రణాళిక ప్రకారం వాళ్ళ జీవిత అనుభవాలు పొందుతారు, పాఠాలు నేర్చుకుంటారు, ఎదుగుతారు. అంతే కాని నా కొడుకు, నా కొడుకు అంటూ, నా కూతురు నా కూతురు అంటూ, నా తల్లి నా తండ్రి అంటూ, నిన్ను నువ్వు మర్చిపోయి, నీ

లక్ష్యం ఏంటో మర్చిపోయి, నీ ప్రణాళిక ఏంటో నువ్వు మర్చిపోయి, జీవించడం అన్నది ఎంతో అజ్ఞానంతో కూడుకున్న విషయం.

అలాంటి వాళ్ళు మోక్షాన్ని పొందలేరు. లక్ష్యాన్ని సాధించలేరు. అటువంటి వాడు ఉత్తమ పురుషుడు ఎలా అవుతారు? అందుకే బుద్ధుడు సంసార బంధం నుంచి బయట పడాలి అన్నారు. బయట పడాలంటే శంకరాచార్యుల వారు చెప్పినట్టు విచారణ చేసి ఇవన్నీ తెలుసుకోవాలి. అప్పుడు నువ్వు బయట పడతావ్. బయట పడతావు అంటే మమకారాన్ని వదులుతావు.

ఎందుకు చెప్పారు శంకరాచార్యులు? పిచ్చోళ్లారా ఇవన్నీ ఉన్నాయి అనుకుంటున్నావు, వుండేవి అనుకుంటున్నావు, ఇవన్నీ శాశ్వతం అనుకుంటున్నావు. ఇవన్ని గొప్పవి అనుకుంటున్నావు. వాటికే ఎక్కువ ప్రాముఖ్యం ఇస్తున్నావు కానీ ఇవన్నీ సారహీనమైనవి, ఏమి సారం లేనివి, స్వప్న తుల్యమైనవి అంటే స్వప్నం లాంటివి.

అందుచేత ఈ విశ్వాన్ని, ఈ విశ్వంలో ఉన్న వాటిని విచారణ ద్వారా విడిచిపెట్టాలి. మరి ఇప్పుడు మనం తీవ్ర సాధన చేస్తున్నాం. బుద్ధి పెంచుకుంటున్నాం. వివేకం పొందుతున్నాం. ఇలాంటి విచారణ చేసే ప్రయత్నం చేస్తున్నాం. బుద్ధుడు, శంకరాచార్యుల వారు, పత్రి గారు ఇలాంటి వాళ్ళు చెప్పిన బోధల్ని పాటిస్తున్నాం. దుఃఖంలో నుంచి ఎందుకు బయట పడమండి కచ్చితంగా బయట పడతాం.

ఈ సంసార బంధాలలో నుంచి ఎవరు బయట పడగలరు అన్నది శంకరాచార్యుల వారు భజ గోవిందంలో ఏం చెప్పారంటే?

**కస్త్వం కోహం కుత ఆయతః**
**కా మే జననీ కో మే తాతః**
**ఇతి పరిభావాయ సర్వమసారమ్**
**విశ్వం త్యక్త్వా స్వప్నవిచారం ॥**

ఆయన చెప్పింది ఇందులో ఏమిటంటే, నీవు ఎవరు? నేను ఎవడను?

నేను ఎక్కడి నుంచి వచ్చాను? నా యొక్క తల్లి ఎవరు? నా తండ్రి ఎవరు? ఇవి తెలుసుకోమంటున్నాడు ఆయన. సారహీనమైన, స్వప్న తుల్యమైన ఈ విశ్వాన్ని ఈ విధమైన విచారణ ద్వారా వదిలిపెట్టాలి అన్నారు.

ఇంకా స్వప్న తుల్యమైనవి అని చెప్పారు. అంటే ఆ స్వప్నావస్థలో వచ్చే కలలు లాంటివి అని ఆయన చెప్పారు. చూడండి కల కంటున్నప్పుడు నిజమని అనిపిస్తుంది, నిజంగా జరుగుతున్నట్టుగానే ఉంటుంది.

ఆ కలలో ఎవరైనా మనల్ని కొడితే బాధపడతాం. ఆ కలలో ఏదైనా యాక్సిడెంట్ అయి దెబ్బలు తగిలితే ఆనొప్పి కూడ అనుభవిస్తూ ఉంటాం. లేకపోతే మనల్ని అన్యాయంగా ఎవరైనా కేసు పెట్టి, అరెస్ట్ చేసి, మేనేజ్ చేసి, థర్డ్ డిగ్రీ ద్వారా కొట్టిస్తూ ఉంటే అది కూడా అనుభవిస్తూ ఉంటాం, నా జీవితం ఇలా అయిపోయిందేమిటి అని బాధపడుతూ ఉంటాం?

కానీ నిద్రనుంచి మేలుకోగానే అర్థమవుతుంది, అరే ఇది నిజం కాదా? కలా? అన్నది అర్థం అవుతుంది. ఎంతో రిలాక్స్ ఫీల్ అవుతాం. అదే మంచి కల వచ్చింది అనుకోండి, మీరు మంచి వ్యాపారం చేస్తున్నారు. కోట్లు లాభం వచ్చాయి, ఎంతోమందికి పని చూపించారు, మీ వల్ల ఎంతో మంది బ్రతుకుతున్నారు. మీరు కూడా వాళ్ళందరినీ చూసుకుంటూ, అంత మందిని నేను పోషిస్తున్నాను అని తృప్తి పడుతూ ఉంటారు. ఈ కల సంతోషంగా వుంటుంది.

ఆ భోగాలు అనిభవిస్తున్నపుడు సంతోషంగా వుంటారు. అప్పుడు నిద్రలో నుంచి మేలుకున్నపుడు, అరే ఇదంతా కలా? నిజం కాదా? అని తెలుస్తుంది. అప్పుడు మీకు అనిపిస్తుంది, ఇంకా కాసేపు ఉంటే ఎంత బాగుండేది? ఈ కల. చెదిరిపోయిందే? అని చెప్పి కొంచెం బాధపడతారు కూడా. అందుచేత ఈ కలల గురించి కొంచెం తెలుసుకుందాం.

ప్రకృతి మనకి మానవ జీవితంలో ఉన్నటువంటి 'ఒక పచ్చి నిజము, ఒక పరమ సత్యం' బోధించడానికే ఈ కలలు అనే ఏర్పాటు ప్రతి ఒక్కరికి

చేయడం జరిగింది. 'పచ్చి నిజము, పరమ సత్యము' ఈ రెండు మనకు తెలియజేయడానికి. ఏమిటి పచ్చి నిజం? జరుగుతున్నదంతా కల లాంటిదే అని తెలుసుకోవడానికే ఈ కలలు. ఇది ఎప్పుడూ గుర్తుపెట్టుకోవాలి.

ఇది ప్రకృతి చేసిన ఏర్పాటు. ప్రకృతి మీకు బోధిస్తుంది. ఎన్ని జన్మల్లో కలుకంటున్నా మానవులు ఇది అర్థం చేసుకోవట్లేదు, అర్థం చేసుకున్న వాడు జ్ఞాని. మీకు ఇంకా అర్థం కాకపోతే మీరు అజ్ఞానంలో ఉన్నట్టే లెక్క. గుర్తుపెట్టుకోండి జరుగుతున్నదంతా కలే!

ఎందుచేతనంటే? మానవుడు 70, 80 సంవత్సరాలు కష్టపడి ఎంతో సంపాదిస్తాడు. ఎన్నో సమకూర్చుకుంటాడు. అంతేకాదు భార్య, భర్త, పిల్లలు, బంధువులు, స్నేహితులు ఇలా ఎంతో మంది ఆప్తులు పెరుగుతూ ఉంటారు. వాళ్ళతో ఎంతో అనుబంధం ఉంటుంది. సరదాగా గడపడం, ఎంజాయ్ చేయడం, ఇంచక్కా మంచి కాలక్షేపం చేయడం, పార్టీలు, ఫంక్షన్లు, ఎంజాయ్‌మెంట్, ఎంటర్‌టైన్‌మెంట్ ఇలా ఎన్నో అనుభవించడం. రకరకాల ఆహారం భుజించడం చేస్తూ వుంటారు.

ఇంకా రకరకాల ప్రదేశాలు సందర్శించడం, నచ్చినటువంటి విద్యలు నేర్చుకోవడం లాంటివి ఎన్నో చేస్తూ ఉంటారు. విచిత్రం ఏంటంటే ఇన్ని రకాల అనుభవాలు, అనుభూతులు పొంది, ఇన్ని పరిచయాలు చేసుకుని, ఇన్ని సంపాదించి, ఇవన్నీ చేస్తూ, రాత్రి పగలు కష్టపడి పని చేస్తే, చనిపోగానే ఏదీ ఉండదు, ఏదీ కూడా రాదు. ఇది చాలా విచిత్రం, అప్పుడు అనిపిస్తుంది, ఏంటి అంతా కలలా ఉందే అనుకుంటారు.

ఎందుకంటే చనిపోగానే ఆ పై నుంచి ఇద్దరు సహాయకులు వస్తారు. రాబాబు భూమ్మీద నీ పని అయిపోయింది వెళ్ళిపోదాం అంటారు. వీడికి మతి పోతుంది, ఇంత కష్టపడి, ఇన్ని సంపాదించుకుని, సమకూర్చుకుని, ఇంతమందిని, పరిచయస్తులను ఏర్పరుచుకుని, ఎంజాయ్ చేస్తుంటే! వీళ్ళు వెళ్ళిపోదాం అంటారేమిటి? అప్పుడు వాడికి మతి ఉండదు.

వెళ్ళాలా? ఉండిపోవాలా? ఎంత మిమాంస. అంటే ఆటైంలో అంత మిమాంస ఉంటుంది. అప్పుడు, వాళ్ళు రమ్మనగానే ఏంటిది ఇదంతా కలలా ఉందే? నాది అనుకున్నది లేదు, నా వాళ్ళు అనుకున్న వాళ్లు లేరు, నా పిల్లలు లేరు, నా భార్య లేదు, వీళ్ళు వచ్చేయమంటున్నారు. చూస్తే జరిగిందంతా ఒక కలలా అనిపిస్తుంది . జరుగుతున్నప్పుడు నిజం అనుకున్నాడు, ఇప్పుడు చనిపోయాక ఏదీ లేదు, వాడికి మతి ఉండదు.

వాడి జీవితంలో కన్న కలలన్నీ గుర్తొస్తాయి. ఆ కలకంటున్నంత సేపు అంతా ఉన్నట్టుగా అనిపిస్తుంది. మేల్కోగానే ఏదీ లేదు. అలాగే జీవించి వున్నంత సేపు అన్నీ వున్నట్టుగా వుంటాయి, జరుగుతున్నట్టుగా వుంటాయి, కష్టాలు పడుతున్నట్టు వుంటుంది, భోగాలు అనుభవిస్తున్నట్టు వుంటుంది, అన్ని కొనుక్కున్నట్టుగా వుంది, గర్వపడటం వుంది, బాధపడటం వుంది, కానీ ఇప్పుడు ఏమి లేవు. అవన్నీ వదిలేసి వచ్చేయమంటున్నారు వాళ్ళు.

మేలుకోగానే కలల్లోనివన్నీ ఏం చేశారు? ఎక్కడికి వెళ్ళిపోయాయి? నీకు సంబంధం లేదు నాయనా అంటారు వాళ్ళు. నిజం అనుకుని, వాళ్ళంతా నిజంగా నా పిల్లలు అనుకుని, నా భార్య అనుకుని, నా భర్త అనుకుని, వాళ్ళ కోసం తప్పులు చేశారు, పాపాలు చేశారు, అధర్మంగా ప్రవర్తించారు. అరే వీళ్ళు ఎవరు లేరు ఇప్పుడు అనుకుంటారు.

అప్పుడు అర్థమవుతుంది అనవసరంగా ఇవన్నీ చేశానే అని. అధర్మంగా మోసాలు చేసి సంపాదించాను, ఎందుకు వచ్చిన గొడవ అలా సంపాదించాను అని అనుకుంటాడు. జీవించి ఉన్నప్పుడు ఇది తెలుసుకోవాలనే ప్రకృతి మనకి ఈ కలలు అన్నవి ఏర్పాటు చేయడం జరిగిందండి.

ఎంత హెచ్చరిస్తుందండి ప్రకృతి, భగవంతుడు. తెలుసుకోక అజ్ఞానంలో ఎన్ని తప్పులు చేస్తున్నాము, ఎన్ని పాపాలు చేస్తున్నాము, ఇదంతా నిజం అనుకుంటున్నావు, పిచ్చోడా...అది నిజం కాదు నాయనా, అది కలమ్మా. ఈ మాత్రం దానికి ఎందుకు కోపాలు? వాడి మీద కోపం, ఇంకోడి మీద కక్ష.

ఇంకోడి మీద ద్వేషం. కలలో ద్వేషం ఏంటండీ? కలలో కోపాలు ఏంటండీ? ఎవడు వుండడు. కాని నువ్వు చేసిన కర్మలు ఉంటాయి గుర్తుపెట్టుకోండి.

ఇది కలని తెలుసుకోకుండా, నిజమనుకుంటూ నువ్వు చేసినటువంటి ఆ తప్పుడు కర్మలు, పాప కర్మలు అవే నీ కూడా వస్తాయి. ఇంక అన్ని అదృశ్యం అయిపోతాయి కలల్లాగా. అందుచేత గుర్తుపెట్టుకోండి. ప్రకృతి ఎంత గొప్ప ఏర్పాటు చేసింది అందరికి. ఎన్నో తెలుసుకోవాలండి? అవన్నీ తెలుసుకోవడమే జ్ఞానం. జ్ఞానం అంటే ఏంటి? ప్రకృతి బోధించే వన్నీ తెలుసుకోగలిగితే, ఇంతకన్నా జ్ఞానం ఏమీ లేదు.

ఎందుచేతనంటే కల ఉన్నంత సేపు నిజం అనిపిస్తుంది. మెలకువ రాగానే ఏమీ ఉండదు, ఓస్ కలా అంటాం. అలాగే నిజ జీవితం కూడా, ఇప్పుడు జరుగుతున్న జీవితం నిజమనే అనిపిస్తుంది, కానీ చనిపోగానే ఏదీ వుండదు. అప్పుడు అనుకుంటారు ఏమిటి ఇదంతా కలా అని.

ఒక రకంగా చూస్తే ఈ జరుగుతున్నదంతా నీటి మీద రాతలా వుంటుంది. నీటి మీద రాతలా ఉందే అని అనుకుంటారు. నీటి మీద వ్రాత వ్రాస్తున్నప్పుడే కాని, మరుక్షణం వుండదు, నీరే ఉంటుంది. నిజ జీవితంలో కూడా అంతే! అన్నీ ఉన్నట్టుగా ఉంటాయి, కాని చనిపోగానే ఏది రాదు, ఏదీ ఉండదు. అందుచేత ప్రతి ఒక్కళ్ళు జరిగేదంతా కలే కానీ, నిజం కాదు అని తెలుసుకోవాలి. ఇప్పుడు ఏదైతే జరుగుతుందో! ఏదైతే నిజం అనుకుంటున్నారో! చనిపోయాక ఒక్కటి వుండదు, కూడా రాదు. అంతా కల మాయమైనట్టుగా మాయమైపోతుంది.

అందుచేత ఏది జరిగినా బాధపడవలసిన పనిలేదు, సంతోష పడవలసిన పని లేదు. అందుకే భగవద్గీతలో ద్వందాల్లో నుంచి బయట పడమన్నాడు. గెలుపు– ఓటములు, నిందా – స్తుతులు, మాన–అవమానాలు, సుఖ – దుఃఖాల కు ప్రతిస్పందించొద్దు. ఎందుకు అంటే? కలలో ఉన్న వాటి కోసం ఈ ప్రతిస్పందన ఎందుకు? పిచ్చోడు కాకపోతే. ఎవడు గెలిచాడు?

ఎవడు ఓడాడు?

నిన్ను ఎవరు నిందించారు? అది నిజమా? ఎవరు ప్రశంసించారు? పొంగిపోవడానికి. శాలువా కప్పితే పొంగిపోతాం, విమర్శిస్తే కృంగిపోతాం. ఇవన్ని కలల్లోనివి, అందుచేత జరిగేదంతా కలే కానీ నిజం కాదు అని తెలుసుకోవాలి. ఇది జ్ఞానికే అర్థమవుతుంది, అందుచేత తప్పులు చేయకూడదు, పాపాలు చేయకూడదు, ధర్మం తప్పకూడదు.

చూడండి పుట్టిన తర్వాత ఎన్నో చేస్తూ ఉంటాం, చేసి చేసి నిష్క్రమిస్తాం, అంటే చనిపోతాం, ఇదంతా కలే. కొంచెం ఆలోచించండి మీ చిన్నప్పుడు జరిగినవి ఇప్పుడు చూపించగలరా? ఉన్నాయా? చూపించలేము కదా. అలాగే ఇప్పుడు జరిగేదంతా చనిపోయాక ఏమీ ఉండదు. జాగ్రత్తగా గుర్తుపెట్టుకోండి..

ఇది మీకు అర్థమయితే మీలో ఎంతో మార్పు వస్తుంది. సరైన విధంగా జీవిస్తారు, ఎంతో జ్ఞానం సంపాదించుకుంటారు. అసలు ఎందుకు వాటన్నిటి మీద మమకారం, వాటి కోసం మీ జీవితాన్ని వేస్ట్ చేసుకుంటున్నారు, వృధా చేసుకుంటున్నారు.

భీమవరం రమ్మంటే ఎన్ని కారణాలు చెప్తారండి, ఎన్ని బాధ్యతలు అంటారు. ఇదంతా కలే నాయనా అర్థం చేసుకో, కాస్త ఖాళీ చేసుకుని జ్ఞానం సంపాదించుకుంటే అంతా అర్థమవుతుంది.

జ్ఞానం లేకపోతే అర్థం కాదు. ఎందుకా మమకారం? ఎందుకు ఆరాటం? ఎందుకు ఆశ? ఏంటో నా బాధ్యత, బాధ్యత అంటావు? నువ్వు ఆత్మవు, నువ్వు దేహం కాదు. అందుచేత ఈ జ్ఞానం సంపాదించుకో! ఈ బంధాల్లో నుంచి బయట పడు, అదే బుద్ధుడు చెప్పేది. వాడే ఉత్తమ పురుషుడు.

ఆది శంకరాచార్యుల వారు ఏమన్నారంటే?

**కస్త్వం కోహం కుత ఆయతః**

**కా మే జననీ కో మే తాతః**

**ఇతి పరిభావాయ సర్వమసారమ్**

**విశ్వం త్యక్త్వా స్వప్నవిచారం ॥**

తాత్పర్యం :- నీవు ఎవరు? నేను ఎవడను? నేను ఎక్కడి నుంచి వచ్చాను? నా తల్లి ఎవరు? నా తండ్రి ఎవరు? ఇవన్నీ కూడా ఆయన ఏం చెప్పారంటే సారహీనమైనవి అని. అందులో ఏమి లేదు, అవి స్వప్న తుల్యమైనవి, అంటే స్వప్నం లాంటివే! కలలు లాంటివే,! అందుచేత ఇటువంటి వాటినన్నిటిని కూడా విచారణ చేస్తూ, ప్రశ్నించుకుంటూ ఉండాలి.

ఇలా ప్రశ్నించుకుంటే అప్పుడు నీకు ఏమీ లేదు అన్నది అర్థమవుతుంది. అప్పుడు వాటి మీద మమకారం వదిలిపెడతారు. మరి ఇవన్నీ ఎందుకు వున్నాయి అనే డౌట్ రావచ్చు? ఎందుకు ఉన్నాయి అంటే? అవన్నీ ఉంటాయి. వాటి ద్వారా కొన్ని అనుభవాలు పొందాలి, కొన్ని పాఠాలు నేర్చుకోవాలి, అందుకోసమే ఇవన్నీ. భార్య, భర్త, పిల్లలు, సంసారం ఇవన్నీ కూడా నేర్చుకోవడానికే తప్ప వాళ్ళంతా నిజమని కాదు.

అందుచేత అవి ఒక కల లాంటివి. కల ఉన్నంత సేపు ఎలా నిజమని అనిపిస్తుందో! ఇవి కూడా జరుగుతున్నంత సేపు నిజమనిపిస్తాయి, కానీ వుండవు. అందుచేత వాటి మీద ఉన్నటువంటి మమకారం వదిలేయాలి. ఎందుచేతనంటే నువ్వు డబ్బు మీద కానీ, వీటి మీద కానీ మమకారం వుంటే తప్పులు చేస్తావ్, పాపాలు చేస్తావ్, చేయకూడని పనులు చేస్తావ్.

మమకారం లేకపోతే తప్పులు, పాపాలు చేయవు. అందుకే శంకరాచార్యుల వారు ఇది చెప్పారు. ఇవన్నీ నిజంగా ఉంటే? నువ్వు మమకారం పెంచుకున్నా అర్థముంది. ఉండని వాటి మీద మమకారం ఏమిటి? అందుచేత ఇవన్నీ కల లాంటివే అని తెలుసుకుంటూ వాటిలో నుంచి బయట పడే ప్రయత్నం

చేయాలి. ఎందుకంటే మీరు చూడండి కల కంటున్నంత సేపు నిజమని అనిపిస్తుంది. కానీ ఆ నిద్రలో నుంచి మేలుకోగానే ఏమీ ఉండదు, అంతా కలేనా అని అంటారు.

అలాగే అజ్ఞానములో వున్నంతసేపు ఇప్పుడు జీవితంలో జరుగుతున్న దంతా నిజమనే భావంలోనే ఉంటారు. కానీ ఆత్మ జ్ఞానం పొందగానే జరుగు తున్న జీవితం అంతా కల అని తెలుసుకుంటారు. అందుకే ఆత్మ జ్ఞానం సంపాదించుకోవాలి. కారణం నువ్వు అజ్ఞానంలోనే ఉంటే ఇదంతా నిజం అనుకుంటూ ఎన్నో తప్పులు, పాపాలు చేస్తావు, రుచికి ప్రాముఖ్యం ఇస్తావు.

ఆ జంతువులను చంపి, మాంసాహారం తింటూ ఎంతో పాపం మూట కట్టుకుంటావు. అందుచేత నువ్వు జ్ఞానం సంపాదించుకుంటే నీకు అర్థమవుతుంది. ఆ జంతువులన్ని ఒకటే. అవి ఆత్మ స్వరూపమే. మనము ఆత్మ స్వరూపమే. మనలాంటి అనుభవం కోసం భూమ్మీదకి వచ్చిన జంతువులే అని చెప్పి భావిస్తావు. వాటిని హింసించవు, పాపం మూట కట్టుకోవు. నీకు ఆత్మ జ్ఞానం కలిగినప్పుడు.

అందుచేత నిద్రలో నుంచి లేవగానే కలగన్నది ఏది ఉండదు. కలేనా అంటావ్. అలాగే ఆత్మ జ్ఞానం పొందగానే ఈ జరుగుతున్న జీవితం అంతా కల అని తెలుసుకుంటావు. అలాగే మూడో కన్ను తెరుచుకున్నా, జరుగు తున్నదంతా కల అని తెలుస్తుంది. ఆత్మ జ్ఞానమే కాదు మూడో కన్ను తెరుచుకున్న జరుగుతున్నదంతా కల అని తెలుస్తుంది.

అంతేకాదు ఆత్మ జ్ఞానికి జీవితమంతా 'నీటి మీద గీత' లాంటిదే అన్న పచ్చి నిజం కూడా అర్థమవుతుంది. అంతేకాదు నిద్రపోయిన వాడికి కళ్ళు తెరిస్తే జరిగింది కల అని అర్థమవుతుంది. అలాగే చనిపోయిన వాడికి, అంటే శరీరం వదిలిన వాడికి చనిపోయాక, జరిగిన జీవితం అంతా కల అని అర్థమవుతుంది.

అంతేకాదు ఆత్మ జ్ఞాని 'చచ్చినా చావం' అన్న వేదాంతం తెలుసు

కుంటాడు. అంటే "యద్రృశ్యం తన్నస్యం" అన్న వేదాంతాన్ని తెలుసు కుంటాడు. అజ్ఞానికి తెలియదు. చచ్చిపోతాం, చచ్చిపోతాం అనుకుంటాడు. నువ్వు చచ్చినా చావవు నాయనా అని పత్రి గారు చెప్తూ ఉంటారు. మనకు చావే లేదు, చచ్చిపోయినా నువ్వు ఉంటావు, చచ్చిపోయినా నీకు ఇంకా జీవితం ఉంది, చచ్చిపోయినా నీకు ఇంకా జన్మలు ఉన్నాయని తెలుసుకో! అంటారు.

అంతేకాదు 'యద్రృశ్యం' నీకు ఏదైతే కనిపిస్తుందో! 'తన్నశ్యం' అవన్నీ నశించిపోయేవే! అన్న వేదాంతం కూడా ఆత్మజ్ఞానికి అర్థమవుతుంది. అంతేకాదు కలల్లో కూడా ఆనందం పొందుతూ ఉంటారు. అనుకున్నవన్నీ జరుగుతుంటే ఆనందం కాక ఇంకేంటి. అలాగే జీవితంలో కూడా ఆనందం పొందుతూ వుంటారు. నువ్వు అనుకునేవన్నీ జరుగుతుంటే ఆనందం కాక ఇంకేంటి. కల్లో ఎలా ఉంటుందో! నీ జీవితంలో కూడా అలాగే ఉంటుంది.

కలలో ఆనందం పొందుతూ వుంటాడు, కాని కళ్ళు తెరవగానే ఏమీ వుండదు. నిద్రపోయినోడు కళ్ళు తెరిస్తే కల అని ఎలా అర్థమవుతుందో, మేలుకొని వున్నవాడు ఈ రెండు కళ్ళు మూసి, మూడో కన్ను తెరిస్తే అంతా కల అని అర్థమవుతుంది.

ఈ విషయాన్నే ప్రకృతి మనకి కలల ద్వారా బోధించి, కలలాంటి ఈ జీవితం కోసం అనవసరంగా తప్పులు, పాపాలు చేయకు, జీవితాన్ని నష్టపరుచుకోకు, జ్ఞానాన్ని సంపాదించుకో అని మనల్ని హెచ్చరిస్తుంది ప్రకృతి. ఎంత గొప్ప ఏర్పాటండి? కష్టాలు ఉన్నవాళ్ళు కొంతమంది అంటారు. భగవంతుడు నన్ను ఎందుకు సృష్టించడం, నాకు ఎందుకు ఇన్ని కష్టాలు పెట్టడం, నన్ను సృష్టించకపోతే గొడవే లేదుగా, నేను ఏమైనా అడిగానా అంటూ ప్రశ్నలు వేస్తారు.

ఇలా ప్రశ్నలు వేస్తారు కానీ ప్రకృతి నేర్పుతున్న పాఠాలు ఎందుకు అర్థం చేసుకోరు? ఎన్ని పాఠాలు నేర్పుతుంది, ఎంతమంది ద్వారా పాఠాలు నేర్పుతుంది, ఇవన్నీ ఎవరు నేర్చుకోగలరు? ఒక జ్ఞాని నేర్చుకుంటాడు.

అందుచేత ముందు జ్ఞానం సంపాదించుకోవాలి, అప్పుడు మీకు ఇవన్నీ అర్థమవుతాయి, దుఃఖం ఉండదు.

మీకు ఇంకో విషయం కూడా అర్థమవుతుంది, ఏమిటంటే? ఈ జీవితమే కాదు, ఈ ప్రపంచమంతా  ఒక నాటక రంగం లాంటిదే అని అర్థమవుతుంది.

ఆ నాటకంలో మనమంతా నటులం అంటే పాత్రధారులం. ఆ నాటకం జరుగుతున్నంత సేపు అందరూ స్టేజి మీద ఉంటారు, వారి వారి పాత్రలను పోషిస్తూ ఉంటారు, నాటకం అయిపోగానే మళ్ళా స్టేజ్ మీద ఎవరు ఉండరు, ఎవరికి వాళ్ళు నిష్క్రమిస్తారు, స్టేజి ఖాళీ అయిపోతుంది. అలాగే మనమంతా కూడా ఈ ప్రపంచం అనే నాటక రంగంలో మన పాత్ర పోషించడానికి వచ్చినటువంటి నటులం.

మనం నటిస్తున్నాం గుర్తుపెట్టుకోండి, మన పాత్ర ఎంతసేపు వుంటుంది? నీ పాత్ర అయిపోగానే నిష్క్రమిస్తావు, మళ్ళా కనపడవు. చూడండి కొంతమంది గెస్ట్ ఆర్టిస్టులు ఉంటారు, కొంతమంది చివరి వరకు ఉంటారు, ఇంకా కొంతమంది మధ్యలో వెళ్ళిపోతూ ఉంటారు. అలాగే ఈ ప్రపంచం అనే నాటక రంగం నుంచి మన పాత్ర అయిపోగానే నిష్క్రమిస్తాం, అంటే చనిపోతాం.

చనిపోతే  తెగ ఏడుస్తారు,  తెగ బాధపడతారు. పోషించిన నా పాత్ర అయిపోయింది, ఇంక నా పని అక్కడ ఏమీ లేదు, అందుచేత నిష్క్రమిస్తున్నాను అని నాటకంలో పాత్రధారి అనుకుని నిష్క్రమిస్తాడు. నిష్క్రమించడం అంటే ఆ పాత్రలో నుంచి నిష్క్రమించడం.

అప్పుడు  మీకు ఆ డైరెక్టర్ మళ్ళీ ఇంకో పాత్ర ఇస్తాడు. ఒకసారి తల్లి పాత్ర, ఒకసారి అత్త పాత్ర, ఇలా రకరకాల పాత్రలు పోషించవలసి వస్తుంది.

అలాగే ఒకసారి కొడుకు పాత్ర, ఒకసారి ధనవంతుడు పాత్ర, ఓసారి పేదవాడి పాత్ర, ఓసారి ఉద్యోగి పాత్ర, ఓసారి ఆఫీసర్, ఓసారి బంట్రోతు,

ఓసారి రాజు, ఓసారి సంగీత విద్వాంసుడు, అలా ఎన్ని పాత్రలలో నటిస్తారు. మీరు చూడట్లేదా సినిమాలు? సావిత్రి ఎన్ని పాత్రలు పోషించిందో! కోడలు పాత్రే ఆవిడ తీసుకుంటుంది, సూర్యకాంతం అత్తపాత్రే తీసుకుంటుంది. అత్తపాత్ర తీసుకున్న సూర్యకాంతం కోడల్ని బాధించాల్సిందే! పాత్ర బాగా పోషించాలి, లేకపోతే ఆవిడని సెలెక్ట్ చేసుకోరు.

అలాగే కోడలుగా పాత్ర తీసుకున్న సావిత్రి బాధపడుతున్నట్టు నటించాల్సిందే. లేకపోతే మళ్ళా ఛాన్స్ రాదు ఆ సినిమాలో నటించడానికి. అలాగే ఈ పాత్రల్లో బాధలు అనుభవించడానికి కొంతమంది, భోగం అనుభవించడానికి కొంతమంది వుంటారు.

అందరి లైఫ్ ఒకే రకంగా ఉండదు, ఎవరి రోలు వాళ్ళదే. మనం కూడా రకరకాల పాత్రలు తీసుకొని వచ్చాం, మన పాత్ర అయిపోగానే నిష్క్రమిస్తాం.

నాటకంలో అవుతే స్టేజిలో నుంచి దిగిపోతారు. కానీ నిజ జీవితంలో ఈ భూమిమీద నుంచే నిష్క్రమిస్తారు. దానినే చనిపోవడం అంటారు. చనిపోయాము అంటే ఇంక అక్కడ లేనట్టు కాదు, ఉంటారు మళ్ళా ఇంకో పాత్ర తీసుకొని భూమిమీదకు వస్తారు.

నాటకంలో కానీ, సినిమాలో కానీ మూడు గంటల పాత్ర ఉంటుంది. నిజ జీవితంలో ఒక జన్మ ఉంటుంది. అలా ఒక పాత్ర ఒక జన్మలో పోషిస్తారు. అందుచేత ఈ విషయమే షేక్స్పియర్ కూడా చెప్పారు. పత్రి గారు కూడా ఈ విషయం చాలా సార్లు చెప్పారు. ఆయన ఏమన్నాడంటే?

"All the world is a stage, we are all mere actors, distruct and fume, do our part, and then depart".

ఈ ప్రపంచమే ఒక నాటకరంగం. మానవుడు చిన్న చిన్న స్టేజిలు వేసుకుంటే! భగవంతుడు భూమిలాంటి ఒక పెద్ద స్టేజ్ వేశాడు. దీన్ని బట్టి భగవంతుడు ఎంత గొప్పవాడో అర్థం చేసుకోవచ్చు. మానవుడు వేసిన స్టేజి

50 మందో! లేకపోతే 100 మందో  నటిస్తారు లేకపోతే 500 మంది నటించవచ్చు.

కానీ భగవంతుడు గొప్పవాడు కాబట్టి కొన్ని వందల కోట్ల మంది పాత్రలు పోషించడానికి వీలుగా చాలా గొప్ప స్టేజ్ వేశాడు. ఆ విషయమే షేక్స్పియర్ చెప్పాడు  "ఆల్ ది వరల్డ్ ఈజ్ ఏ స్టేజ్" అని.  మనమంతా పాత్రధారులం, ఊరికే నటించడానికి వచ్చిన వారం. అంటే మన పాత్ర పోషించడానికి వచ్చిన వారం.

నటించడానికి వచ్చి  ఇదంతా నాది, నాది అంటావు.  నా భార్య, నా భర్త, నా పిల్లలు, నా ధనం, నా, నా అంటూ ఉంటావు. నాటకంలోనివన్నీ నిజంగా 'నావి,' 'నా వాళ్ళు' అనుకుంటే ఎంత మూర్ఖుడండి.

వాడికి రాజు పోర్షన్ వచ్చింది, సింహాసనం మీదే ఉంటాడు, ఎంత దర్జా ఒలక పోస్తాడు,  ఎన్ని ఆర్డర్లు వేస్తాడు. ఆ సినిమా అయిపోయాక ఆర్డర్లు వేయమనండి, ఆ సేవకుడే చెంప మీద కొడతాడు.

ఆ సినిమాలో, ఆ నాటకంలో భార్యను ముద్దు పెట్టుకుంటాడు, ఏమీ అనదు. తన్మయత్వం చెందుతున్నట్టుగా నటిస్తుంది. అది నిజం అనుకుని సినిమా అయిపోయాక ఆవిడని పిలిచి ముద్దు పెట్టుకుంటాననంటే ఊరుకుంటుందా? చెంప మీద కొడుతుంది. నాటకంలో ఉన్నవాడు ఇది నాటకం అని గుర్తుపెట్టుకొని, ఒళ్ళు దగ్గర పెట్టుకొని నటిస్తూ ఉండాలి. అలాగే ఈ జీవితమే ఒక నాటకం, ఈ ప్రపంచమే ఒక నాటక రంగం అన్నది ఎప్పుడూ గుర్తుపెట్టుకోవాలి.

మనమంతా పాత్రధారులం అని ఆయన చెప్పాడు. ఆ స్టేజ్ మీద ఏదో హడావిడి చేసి మన పాత్ర పోషించి, మళ్ళా నిష్క్రమిస్తాం. అదే షేక్స్పియర్ చెప్పాడు. ఎంత అద్భుతం అన్నీ నిజం అనుకుని ఎన్ని తప్పులు చేస్తారో! పాపాలు చేస్తారో! ఎంత హింస చేస్తారో! తరువాత వాటిని అనుభవించ వలసి వచ్చే సరికి బాధపడిపోతారు. నాటకంలో జరిగే దానికి బాధ ఎందుకు?

నాటకంలో నష్టం వచ్చింది, ఏడుపు ఎందుకు? కృంగిపోతే ఎలా? లాభం వచ్చింది పొంగిపోతే ఎలా?

చివరకు ఏమీ ఉండదు అన్ని మాయమైపోతాయి. అందుచేత అన్నిట్లో నుంచి నేర్చుకోవాలి. నేర్చుకోవడానికే ఈ పెద్ద జైల్లో పెట్టారు, అయ్యో.... జైల్లో ఉన్నానని బాధపడితే ఎలా? నేర్చుకో ఆ జీవితం నుంచి కూడా ఏ పాఠాలు నేర్చుకోవాలో అవి నేర్చుకో! అలా ప్రతిదీ నేర్చుకోవడానికే.

అందుచేత కనిపించేదంతా స్వప్న తుల్యము అన్నారు శంకరాచార్యుల వారు. అందుచేత తెలుసుకొండి! ఈ బంధాలన్నీ కూడా స్వప్నంలో ఉన్నటువంటి బంధాలే! అందుకే ఆ భవ బంధాల నుంచి బయట పడమని బుద్ధుడు బోధించడం జరిగింది. వాడే ఉత్తమ పురుషుడు అని కూడా చెప్పడం జరిగింది, మనం కూడా ఉత్తమ పురుషులు అవ్వాలి, మనం కూడా భవబంధాల నుంచి బయట పడాలి, ఆ మమకారంలో నుంచి బయట పడాలి.

ఇటువంటి విచారణ చేయాలి. అజ్ఞానంలో ఉంటే? ఏమి అర్థం కాకపోతే జీవితం ఓ రకంగా ఉంటుంది. ఇవన్నీ అర్థం చేసుకుని జ్ఞానం పొంది జీవిస్తే, ఆ జీవితం ఇంకో రకంగా ఉంటుంది. అందుకే నేను జ్ఞానం, జ్ఞానం అంటాను. ఇదేదో నిజం అనుకుంటూ నాకు రోగం వచ్చేసింది. నాకు ఈ కష్టం వచ్చింది. నాకు ఈ బాధ వచ్చింది అంటూ ఏదో సంకల్పాలు పెట్టడం, ఇది పెట్టడం, అది పెట్టడం వల్ల ప్రయోజనం లేదు.

అందుచేత ఈ మమకారాలు వదిలేయాలి, పిల్లల మీద కానీ, భార్య మీద గాని, భర్త మీద గాని, తల్లి, తండ్రి ఇలా ఎన్నో పాత్రలు ఉన్నాయి, ధనం మీద మమకారం అన్నీ వదిలేయాలి.

ఈ పార్ట్ లో కలల గురించే చెప్పుకుంటున్నాం. అసలు ఈ కలలు ఎలా కంటారు? కలలు ఎందుకు వస్తాయి? అసలు ఎలా వస్తాయి అన్నది ఇప్పుడు కొంచెం తెలుసుకుందాం.

కలలు కనడం మనసుకు సహజమైన స్థితి. మనసు చేసే పని అని

మనకు అర్థమవుతుంది. అది మెలుకువ, గాఢ నిద్రల మధ్య స్థితి. ఇంద్రియాలు వాటి గ్రహణ శక్తిని వాడుకోవడానికి ఆటంకం వచ్చినప్పుడు, అంటే అవి చేసే పనులు చేయలేనప్పుడు కళ్ళు చూడవు, చెవులు వినవు, నోరు మాట్లాడదు, చేతులు పని చేయవు, కాళ్ళు పని చేయవు. నిద్రపోయేటప్పుడు జరిగేది ఇదే.

మనసు దాని లోతులలో నిద్రాణంగా ఉన్న జ్ఞాపకాలను పునః స్మరణ చేసుకుంటుంది. అటువంటి మనసును మనం ఏమంటామంటే సబ్కాన్షియస్ మైండ్ అంటాం. ప్రతి ఒక్కరికి కూడా తీరని కోరికలు మనసు లోతుల్లో దాగి ఉంటాయి. ఆ కోరికలు ఏం చేస్తాయి అంటే నెరవేరే అవకాశం కోసం మనసు వేచి ఉంటుంది.

జ్ఞానేంద్రియాలు బాహ్య ప్రపంచంలో జరుగుతున్నది గ్రహించలేని స్థితిలో ఉన్నప్పుడు స్మారక మనసు సేద తీసుకుంటూ ఉంటుంది. స్మారక మనసు, అపస్మారక మనసు రెండు రకాలు ఉంటాయి. కాన్షియస్ మైండ్, సబ్కాన్షియస్ మైండ్. సబ్కాన్షియస్ అంటే అపస్మారక స్థితిలో ఆ నిద్రపోయే టైం లో స్మారక మనసు కూడా సేద తీసుకుంటూ ఉంటుంది.

అప్పుడు అపస్మారక మనసులో దాగి ఉన్న కోరికలు పునః స్మరణ చేసుకోవడం వల్ల ఆ కోరికలు వెనక్కి వస్తూ ఉంటాయి. లోపల ఉన్నవి బయటకు వస్తూ ఉంటాయి. వాటినే కలలు అంటారు. మనం దీని గురించి సింపుల్ గా చెప్పుకునే వాళ్ళం. వీటినే మూడు అవస్థలు అంటారు.

1) జాగృతావస్థ

2) స్వప్నావస్థ

3) శుషుప్తి అవస్థ అని.

జాగృత్తావస్థలో శరీరము ఇంద్రియాలు పనిచేస్తాయి అని చెప్పుకున్నాం. రాత్రి నిద్ర పోయినప్పుడు ఈ ఇంద్రియాలు, శరీరం పని చేయవు. మనసు ఒక్కటే పని చేస్తుంది. ఆ మనసు ఏం చేస్తుంది అంటే? మనసు అని చెప్పి మనం చెప్పుకున్నాం. ఆ అపస్మారక మనసు ఏం చేస్తుందంటే జాగృత్తావస్థలో

జరిగిన సంఘటనలని అంటే కోరికల్ని కల్పనలు చేస్తూ ఉంటుంది.

అందుకే కొంచెం గందరగోళంగా ఉంటాయి కలలు. కాసేపు అది, కాసేపు ఇది బయటకు వస్తూ ఉంటాయి. ఒక్కోసారి క్లియర్‌కట్ గా వుంటాయి. ఒక్కోసారి ఉండవు. వాటినే కలలు అంటామని చెప్పి మనం చెప్పుకున్నాం. స్వప్నావస్థలో వస్తాయి కాబట్టి స్వప్నము అని కూడా అంటారు. ఈ కలల్లో చాలా రకాలు ఉన్నాయి. మనం సామాన్యంగా పొందే మంచి చెడు కలలే కాకుండా ఇంకా రెండు రకాల కలలు ఉన్నాయి.

1) భవిష్యత్తులో జరిగేవి సూచించేది. అందుకే మనోళ్ళు కొంతమంది నాకు జరిగేది తెలుస్తూ ఉంటాయండి అంటారు. అంతేకాదు భవిష్యత్తులో జరిగే వాటిని తెలిపే కలలు మనకు మార్గదర్శకం కూడా అవుతాయి.

2) విశేష భయాన్ని కలిగించేదివి. అంతేకాదు ఈ భయంకర కలలు ఎలా వస్తాయి అంటే ఆశాభంగం వలన కలిగినవి, విపరీత చింతనలు అంటే విపరీతంగా ఆలోచిస్తూ ఉంటారు. దుఃఖం కలిగించే విషయాల్ని విపరీతంగా ఆలోచిస్తూ ఉంటారు. వీటి వలన భయంకరమైన కలలు వస్తూ ఉంటాయి.

అలాగే మానవుడు బాగా అలసిపోయినా, బాగా అజీర్తితో ఉన్న భయానక కలలు రావచ్చు, రాకపోవచ్చు. ఏది ఏమైనా కలలు కలలే అంటే కల్లలే. దానికి పెద్ద ప్రాముఖ్యం ఇవ్వాల్సిన పని లేదు. చాలా మందికి గుర్తుండవు. ఎవరికైనా గుర్తున్నా అవి మనసులోని ఊహలే కాబట్టి వాటికి ప్రాముఖ్యం ఇవ్వాల్సిన పని లేదు. మనం కొన్ని విషయాలు చెప్పుకున్నాం ఎందుకు ఈ కలలు వస్తూ ఉంటాయి అని చెప్పి.

అప్పుడే చెప్పుకున్నాం నిద్రపోయి లేస్తే అది కల అని తెలుస్తుంది. జీవించి ఉన్నవాడు చనిపోతే ఆ జీవితమే ఒక కల అన్న సంగతి అర్థమవుతుంది. ఇవన్నీ మనం చెప్పుకున్నాం. అంతేకాదు ఈ నిద్రావస్థలో వివిధ శరీరాలతో కనే కలలు, వివిధ రకాలుగా ఉంటాయి. అవి మనం తర్వాత ఇంకోసారి తెలుసుకుందాం.

ఎందుచేతంటే పత్రి గారు చెప్తారు. నువ్వు ధ్యానం విశేషంగా చేస్తే, నీ శరీరంలో నుంచి సూక్ష్మ శరీరం వస్తుంది. ఆ శరీరంతో గీజా పిరమిడ్ లోకి వెళ్లి అక్కడ కూర్చో అంటారు. అప్పుడు అందులో నుంచి కారణ శరీరం బయటకు వస్తుంది అంటారు. కారణ శరీరంతో, కారణ లోకాల్లో ఉన్నటువంటి పిరమిడ్ లో కూర్చో అంటారు. అప్పుడు దాంట్లో నుంచి మహా కారణ శరీరం బయటకు వస్తుంది అంటారు.

ఆ కారణ లోకాల్లో, పిరమిడ్ లో కూర్చుని ధ్యానం చేయాలి. కూర్చోవడం అంటే ఊరికే కూర్చోవడం కాదు. పిరమిడ్ లోకి వెళ్లి అక్కడ ధ్యానం చేయాలి. అప్పుడే దాని లోపల ఉన్న శరీరం బయటకు వస్తుంది. మొత్తం ఏడు శరీరాలు అని చెప్తారు సార్ మనకి. అప్పుడు మహాకారణ లోకాల్లోకి వెళ్తాం. అక్కడే నువ్వు తీవ్రాతి తీవ్ర సాధన చేసినప్పుడు రకరకాల శరీరాలతో కనే కలలు గురించి తర్వాత తెలుసుకుందాం.

## 4. తృష్ణారహితుడు:-

తృష్ణా రహితుడు అంటే కోరికలు లేని వాడు ఉత్తమ పురుషుడు అని బుద్ధుడు చెప్పాడు. నిజంగా చాలామంది ఈ కోరికల గురించే జీవిస్తున్నారు, కోరికలు లేకుండా ఎవరు ఉండరు.

అవసరాల కోసం ఉండే కోరికలు వేరు, ఆడంబరాల కోసం ఉండే కోరికలు వేరు. అవసరాలు తప్పనిసరి. భూమ్మీద శరీరం నిలబడాలంటే, అవసరాలు తప్పనిసరి. కానీ ఆడంబరాల కోసం ఉండే కోరికలే మానవుడికి నష్టాన్ని కలిగిస్తాయి. ఎవరు ఉత్తమ పురుషులు? ఎవరు నిర్వాణాన్ని పొందే ప్రయత్నం చేస్తూ ఉంటారో వాళ్ళు ఉత్తమ పురుషులు. ఆ ప్రయత్నం ఎవరు చేస్తారు అంటే కోరికలు లేని వాళ్లే చేస్తారు.

కోరికలు ఉంటే కోరికలు తీర్చుకునే ప్రయత్నమే చేస్తారు. వాళ్ళు ఇంకా ఈ విశ్వంలో ఉన్నవి, ఈ ప్రపంచంలో ఉన్నవి అనుభవించాలి, సరదాలు తీర్చుకోవాలి, ఐదు ఇంద్రియాలతో భోగాలు అనుభవించాలి అనేటువంటి

కోరికలు వుంటే నిర్వాణం పొందడానికి ఎందుకు ప్రయత్నిస్తారు? మోక్షం పొందాలని ఎందుకు అనుకుంటారు? జన్మ లేని స్థితి ఎందుకు కావాలని అనుకుంటారు? జన్మ ఉంటేనేగా ఇవన్నీ అనుభవించేది, ఈ సరదాలు తీర్చుకునేది, ఈ కోరికలు తీర్చుకునేది. అందుచేత కోరికలు ఉన్నవాళ్ళకి మోక్షం రాదు, మోక్షం కావాలనుకునే వాళ్ళకి కోరికలు ఉండకూడదు.

ఇప్పుడు మన సొసైటీలో కూడా ఎంతో మంది కోరికల గురించే ధ్యానం చేస్తున్నారు. రోగాలు తగ్గాలనే కోరిక, సరదాలు తీరాలనే కోరిక, డబ్బు సంపాదించాలనే కోరిక, సమస్యలు పోవాలనే కోరిక, ఇంకా ఎన్నో కోరికలు. ఆడపిల్లలకు పెళ్లిళ్లు కావాలని, మగపిల్లలకు ఉద్యోగం రావాలని కోరికలు, భర్త గురించి కోరికలు, భార్య గురించి కోరికలు. భార్య నేను చెప్పినట్టు వినాలనే కోరిక, భర్త అనుకూలంగా ఉండాలనే కోరిక, ఇలా రకరకాల కోరికలతోటే ధ్యానం చేస్తున్నారు.

వాళ్ళకి ఎవరో చెప్పారు నువ్వు ధ్యానం చెయ్ నీ కోరికలన్నీ తీరిపోతాయి అని. ఇంకా కొంతమంది చెప్తారు నువ్వు సంకల్పం పెట్టి ధ్యానం చెయ్ తొందరగా తీరిపోతాయి అంటారు. అందుచేత ఈ సంకల్పాలు పెట్టే వాళ్ళు కూడా చాలా మంది ఉన్నారు. కానీ బుద్ధుడు స్పష్టంగా చెప్పాడు ఎవరు ఉత్తమ పురుషుడు? మోక్షం పొందే అర్హత ఉన్నవాడు? అంటే తృష్ణా రహితుడు అంటే కోరికలు లేని వాడు అన్నాడు.

ఇక్కడ మరి ఎలాగండి అనేటువంటి మాట అంటారు. కానీ పత్రి గారు ఏమంటారంటే నువ్వు చేయవలసింది చేస్తే పొందవలసింది ఆటోమేటిక్ గా పొందుతావు అంటారు. నువ్వు కోరవలసిన పని లేదు. చేయవలసింది చేస్తే నువ్వు పొందవలసింది ఆటోమేటిక్ గా పొందుతావు అని పత్రిగారు ఎన్నో సార్లు చెప్పడం జరిగింది.

ఆయన ఏమన్నారంటే? ప్రారంభ జన్మల్లో కోరితే రాదు, అర్హతను బట్టి వస్తుంది అన్నారు. మధ్యస్థ జన్మల్లో కోరితే రాదు కావలసింది వస్తుంది

అన్నారు. చివరి జన్మల్లో కూడా కోరింది రాదు, నీ ద్వారా లోకానికి ఏది అవసరమో అవే నీకు సమకూరుతూ ఉంటాయి అన్నారు. అంటే నిజంగా కనుక చూస్తే కోరికలు అన్నవి ఎక్కడా తీరవు. కానీ మానవులు కోరుతూనే వుంటారు.

మరి ప్రపంచంలో పూజలు చేసేవారు కొంతమంది అయితే, ప్రార్థనలు చేసేవారు కొంతమంది, నమాజ్ చేసేవాళ్ళు కొంతమంది, ఇలా అందరూ కోరికల గురించే ఈ ఆరాధనలు చేస్తున్నారు. కానీ మానవుని యొక్క అసలైన కోరిక మోక్షం పొందడమే, జన్మ రాహిత్యమే, చావు పుట్టుకలు లేని స్థితి పొందడమే. చివరి జన్మలోకి వచ్చిన వారికే ఆ కాంక్ష ఉంటుంది. ఆ తపన వుంటుంది. అటువంటి వాళ్ళు తృష్ణ రహితుడు కావాలి. కోరికలు లేని వాడు కావాలి. అదే బుద్ధుడు చెప్తున్నాడు.

మీరు చూడండి భగవద్గీతలో కృష్ణుడు ఏమి చెప్పాడో, బుద్ధుడు అదే చెప్పడం జరిగింది.

**శ్లో॥ యస్య సర్వే సమారంభాః కామసంకల్పవర్జితాః ।**
**జ్ఞానాగ్నిదగ్ధకర్మాణం త మాహుః పణ్డితం బుధాః ॥ (భ.గీ.4-19)**

తాత్పర్యం:- ఎవరి యొక్క సమస్త కర్మలు, కోరిక, సంకల్పము అన్నవి లేకుండా వుంటాయో, జ్ఞానమనే అగ్ని చేత కర్మలన్నీ దగ్ధమై ఉంటాయో, అట్టి వానిని పండితుడని విజ్ఞులు చెప్తారు. మీరు చూడండి బుద్ధుడు ఉత్తమ పురుషుడు అన్నాడు. కృష్ణుడు పండితుడు అన్నాడు.

పురుషుల్లో ఉత్తమమైన వాడిని ఉత్తమ పురుషుడు అని బుద్ధుడు అన్నారు. మానవులందరికంటే ఉన్నతమైన వాడిని పండితుడు అని శ్రీకృష్ణుల వారు అన్నారు. ఓ రకంగా చెప్పాలంటే జ్ఞానంలో పండిన వారు, పరాకాష్టకు చేరుకున్న వారు అని తెలుసుకోవాలి. అంటే ఎవరి యొక్క సమస్త కర్మలు కోరిక, సంకల్పము అన్నవి లేకుండా ఉంటాయో అంటే కర్మ చేసేటప్పుడు ఏ కోరిక లేకుండా అంటే నాకు ఈ ఫలితం రావాలి, నాకు ఈ లాభం కలగాలి

అన్న కోరిక లేకుండా చేయాలి. అలాగే ఇంకా కొంతమంది ధ్యానమనే కర్మ చేస్తారు సంకల్పాలు పెడతారు. మరి కొంతమంది ఆ సంకల్పం గురించే ధ్యానం చేస్తారు.

కానీ శ్రీకృష్ణుల వారు ఏమన్నారంటే నువ్వు చేసే ఏ కర్మ అయినా సరే కోరికతో చేయకూడదు, సంకల్పాలు పెట్టి చేయకూడదు. నువ్వు చేయవలసింది చెయ్యి.. పొందవలసింది పొందుతావు అన్నారు. నువ్వు ఏమీ చేయకుండా ఏమీ రాదు. ఏదైనా చేస్తేనే వచ్చేది. ఈ ప్రకృతిలో ఎవరు ఏది చేసినా దానికి తగ్గ ఫలితం తప్పనిసరిగా పొందుతావు. మంచి చేస్తే మంచి ఫలితం ఉంటుంది. చెడు చేస్తే చెడు ఫలితం ఉంటుంది.

అందుచేత కోరడం మీద దృష్టి పెట్టకు, చేయడం మీద దృష్టి పెట్టు. అందుచేత నువ్వు కోరినా, సంకల్పాలు పెట్టినా, నువ్వేమి పండితుడు కాలేవు, గొప్పవాడు కాలేవు. సామాన్యుడి కిందే లెక్క.

అంతేకాదు ఈ శ్లోకంలోనే ఇంకా ఏం చెప్పారంటే జ్ఞానాన్ని అగ్నిలా ప్రజ్వలింప చేసుకొని కర్మలను కూడా దగ్ధం చేసుకుని వుండాలి అన్నారు. అలాంటి వాడిని పండితుడు అంటారు అని చెప్పడం జరిగింది.

అంతేకాదు శ్రీకృష్ణుల వారు ఇంకా కొన్ని సందర్భాల్లో కోరకూడదు అని చెప్పి చెప్పడం జరిగింది. 12వ అ. 17 వ శ్లోకంలో

**శ్లో॥ యో న హృష్యతి న ద్వేష్టి న శోచతి న కాంక్షతి ।**
**శుభాశుభ పరిత్యాగీ భక్తిమాన్ య స్స మే ప్రియః ॥ (భ.గీ.12-17)**

తాత్పర్యం:- ఎవడు సంతోషింపడో, ద్వేషింపడో, శోకమును పొందడో, ఎవడు కోరడో, ఎవడు శుభాశుభములను వదిలిన వాడో, అంటే పాపము పుణ్యము రెండూ వదిలిన వాడో. అట్టి భక్తుడు నాకు ఇష్టుడు అన్నాడు. దీన్ని బట్టి ఎవరైనా సరే భగవంతుడికి ఇష్టుడు అవ్వాలి అంటే కోరికలు కోరకూడదు.

బుద్ధుడు చెప్పిన విషయాలన్నీ మనం పాటించగలిగితే ఎవరి జీవితమైనా ఎంతో గొప్పగా మారిపోతుంది. ఆయన చెప్పిన బోధలన్నీ పాటించేవాడు ఉత్తమ పురుషుడిగా ఎదుగుతాడు.

ఆయన ఉత్తమ పురుషుని యొక్క లక్షణాలు చెప్తూ తృష్ణ రహితుడు అయి ఉండాలన్నారు. అంటే కోరికలు లేని వాడు కావాలన్నారు, కోరికలకు బానిస కాకూడదు, వాడే తృష్ణా రహితుడు. అవసరాలు మానక్కర్లేదు. శారీరక అవసరాలు ప్రతి ఒక్కళ్ళకి వుంటాయి. కుటుంబ అవసరాలు ఉంటాయి, అన్నీ చూసుకోవచ్చు. అవి చూసుకుంటూ నిర్వాణాన్ని పొందే ప్రయత్నం చేయాలన్నారు. అంటే దుఃఖం నుంచి శాశ్వతంగా బయట పడాలని చెప్పారు.

నిజంగా ఈ కాంక్ష, ఈ తపన 300 350 జన్మలు దాటితేనే కలుగుతుంది. యోగులు ఆ స్థితికి ఎదిగిన వారే, వారి మార్గంలో పయనిస్తే మనం కూడా వారిలాగే గొప్పవారు కాగలుగుతాం. శ్రీకృష్ణుల వారు కూడా భగవద్గీత ద్వారా అందరికీ అదే బోధించడం జరిగింది. ఆయన కర్మ చేయడానికే నీకు అధికారం ఉంది కానీ, దాని ఫలితం కోరే అధికారం లేదు అన్నారు.

ఈ రోజు శ్రీకృష్ణుల వారు చెప్పిన మరికొన్ని విషయాలు తెలుసు కుందాం. నేను ఒక్కటే చెప్తున్నాను. అంతటి గొప్ప వాళ్ళు చెప్పిన విషయాలు అశ్రద్ధ చేయకూడదు. నిర్లక్ష్యం చేయకూడదు. నిర్లక్ష్యం చేస్తే నష్టపోయేది మనమే. ఈ కోరికలు గురించి ఆయన ఇంకా ఏం చెప్పాడంటే

**శ్లో॥ అనపేక్షః శుచి ర్దక్ష ఉదాసీనో గతవ్యథః ।**

**సర్వారంభ పరిత్యాగీ యో మద్భక్త స్స మే ప్రియః ॥ (భ.గీ.12-16)**

తాత్పర్యం:- కోరికలు లేనివాడు, అంతర్శుద్ధి కలవాడు, వివేకవంతుడు, దేని యందు ఆసక్తి లేనివాడు, దుఃఖించని వాడు, సమస్త కార్యాలు పరిత్యజించిన వాడు, నా యందు అంటే ఆత్మ యందు భక్తి కలవాడు, ఎవడు కలడో అతడు నాకు ఇష్టుడు.

శ్రీకృష్ణుల వారు ఆయనకి ఇష్టమైన వారిలో ఉండవలసిన కొన్ని

లక్షణాలు చెప్తూ అందులో కోరికలు లేని వాడు అని చెప్పడం జరిగింది. అలాగే బుద్ధుడు కూడా ఉత్తమ పురుషుడి యొక్క లక్షణాలు చెప్తూ తృష్ణా రహితుడు అని చెప్పారు.

ఇంకా ఏం చెప్పారంటే? ఆయన అంతర్ శుద్ధి కలవాడు. అంటే అంతరంలో ఉండేది మనసు. ఎవరి మనసు అయితే శుద్ధంగా ఉంటుందో వారి అంతరం శుద్ధంగా ఉన్నట్టే. ఆ ప్రయత్నమే మనమంతా చేస్తున్నాం. అందుకే ప్రతి రోజు ఇంత తీవ్రంగా ధ్యానం చేస్తున్నాం. అంతరం శుద్ధంగా లేకపోతే బాహ్య ప్రవర్తన సృష్టి విరుద్ధంగా ఉంటుంది, బుద్ధి సరిగ్గా పని చేయదు. అంతర్శుద్ధి లేకపోతే కోరికలు కూడా ఎక్కువ ఉంటాయి.

అందుకే శ్రీకృష్ణుల వారు అంతర్ శుద్ధి అని చెప్పడం జరిగింది. ఇంకా ఏం చెప్పారంటే వివేకవంతుడు, వివేకం కలవాడు అంటే ఏ విషయమైనా తొందరపడి నిర్ణయాలు తీసుకోకూడదు. కొంచెం వివేకం ఉపయోగించి నిర్ణయాలు తీసుకోవాలి. నేను ముఖ్యంగా ఈ స్థాయికి రావడానికి కారణం పత్రి గారి పరిచయం అయ్యాక ఆయన ఎన్నో విషయాలు చెప్పారు.

ఆ విషయాలన్నీ కూడా పైకి చూస్తే లోక విరుద్ధంగా కనిపిస్తాయి. కానీ అవన్నీ అక్షర సత్యాలు. ఆయన విగ్రహం దేవుడు కాదు అన్నారు. ఆత్మే దేవుడు అన్నారు. నేనేం కంగారు పడలేదు. ఈ మాట చెప్పారు అంటే ఏదో కారణం ఉంటుంది. నాకు తెలియకపోవచ్చు అని కాస్త వివేకం ఉపయోగించి తెలుసుకునే ప్రయత్నం చేశాను. మరి కొన్ని గ్రంథాలు చదివాను కూడా.

ఉపనిషత్తుల్లో స్పష్టంగా చెప్పబడింది. అసలు వేదాల్లో విగ్రహ ప్రస్తావనే లేదు. ఏది చూసినా ఏది చదివినా ఆఖరికి భగవద్గీతలో కూడా ఆత్మే భగవంతుడు అన్న విషయం స్పష్టంగా కనపడింది. అప్పుడు ఆత్మను పట్టుకున్నాను. మరి నిజంగా నా జీవితంలో విపరీతమైన మార్పులు వచ్చాయి. నా జీవితాన్ని మార్చుకున్నాను, ఇప్పుడు కొన్ని వేల మందికి నేను సరైన దారి చూపించ గలిగాను.

నేను ఆనందంగా జీవించగలుగుతున్నాను. అందరూ ఆనందంగా జీవించే ప్రయత్నం చేశాను. ఇదంతా వివేకం వల్లే. శ్రీకృష్ణుల వారు వివేకవంతుడు కావాలని అన్నారు. పత్రి గారు ఇంకో విషయం చెప్పారు. నమ్మలేని సత్యాలే ఆయన చెప్పినవన్నీ. నువ్వు దేహం కాదు నువ్వు ఆత్మవు అన్నాడు. ఇది చాలా ఆశ్చర్యం. నేను దేహం కాకపోవడం ఏంటి? నేను ఆత్మ ఏంటి? అది ఎక్కడ ఉంది ?కంగారేం పడలేదు.

ఆయన చెప్పాడంటే ఏదో కారణం ఉంటుంది. అని కాస్త వివేకం ఉపయోగించాక విచారణ చేస్తే ఆయన చెప్పింది సత్యమే అన్న సంగతి తెలుసుకున్నాను. నేను దేహం అనుకున్నంత సేపు అశాంతి తోటి, దుఃఖం తోటి జీవించాను. నేను ఆత్మను అని తెలుసుకున్నప్పటినుంచి సగం దుఃఖం అప్పటికప్పుడే పోయింది. ఎంతో మార్పు వచ్చింది.

అందరూ వేరు వేరు అనే భావం పోయి అంతా ఒకటే. వేరు అనుకుంటే ఈర్ష, ద్వేషం, అసూయ, గర్వం, అహంకారం ఇవన్ని ఉంటాయి. నేనే గొప్ప అనుకుంటాం. అంతా ఒకటే అని తెలిసినప్పుడు అంతా సమానం అనుకున్నప్పుడు ఇంక నువ్వు గర్వపడేది ఏంటి. నీకు అహంకారం ఏముంటుంది? మరి ఎన్నో మార్పులు వచ్చాయి.


శ్రీ కృష్ణుడు చెప్పినట్టు నేను ఆ వివేకం ఉపయోగించాను. ఇంకా శ్రీకృష్ణుల వారు ఏమన్నారంటే దేని యందు ఆసక్తి లేనివాడు, ఈ ఆసక్తి ఎప్పుడు వుండదంటే పత్రి గారు చెప్పినట్టు నేను ఆత్మను అన్నది అర్థం చేసుకున్నప్పుడు ఉండదు. కారణం ఏంటంటే ఆత్మే పరబ్రహ్మ. ఇది కూడా మనం తెలుసుకున్నాం.

అంటే నేనే ఆ బ్రహ్మను కదా? అహం బ్రహ్మోస్మి కదా? ఆ బ్రహ్మే నేనైనప్పుడు, ఆ సమస్త సృష్టి ఆయనదే అయినప్పుడు, నేను ఆయనే అయినప్పుడు, అంతా నాదేగా. ఇంకా దేని మీద ఆసక్తి ఉంటుంది. ఏది నాకు కావాలని వుంటుంది. నాది కానిది ఏదైనా ఉంటే దాని మీద ఆసక్తి ఉంటుంది. అన్ని

నావైనప్పుడు ఇంకా దేని మీద ఆసక్తి ఉంటుంది. ఇదంతా మన జ్ఞానం పెరిగే కొద్దీ వచ్చే మార్పులు.

శ్రీకృష్ణుల వారు చెప్పినట్టు ఆ స్థితి మనకి వస్తుంది. అప్పుడు మనం ఆయనకి ఇష్టుడు అవుతాం. ఇంకేం చెప్పాడంటే ఆయన దుఃఖించని వాడు. నీకు ఇంక దుఃఖం ఎందుకు కలుగుతుంది ఇవన్నీ తెలుసుకున్నప్పుడు, ఈ జ్ఞానం పొందినప్పుడు. ఇంకా ఆయన ఏమన్నారంటే సమస్త కార్యాలు పరిత్యజించిన వాడు. ఈ ప్రాపంచిక పనుల మీద ఆసక్తి ఉండదు. ఆత్మ మీదే ఆసక్తి. ఆ మాటలే మాట్లాడతారు. ఆత్మకు లాభించే పనులే చేస్తారు. ఆత్మగా జీవిస్తారు.

అటువంటి వాళ్ళంతా భగవంతుడికి ఇష్టులు అవుతారు. వారు మోక్షాన్ని పొందినట్టే. అదే శ్రీకృష్ణుల వారి సందేశం. అందుచేత అంతటి గొప్ప వాళ్ళు ఒకళ్ళు ఏది చెప్తారో, అందరూ అదే చెప్తారు. అదే మనం తెలుసుకుంటున్నాం. ఆచరణలో పెట్టుకుంటున్నాం. మెల్లిగా బుద్ధుడు చెప్పినట్టు ఉత్తమ పురుషుడి లక్షణాలు సంపాదించుకుని, ఉత్తమ పురుషులు అవుదాం.

## పత్రీ గారి పుస్తకములు

1) **జ్ఞానరసగుళికలు (పత్రీజీ) - రూ.160/-**
2) **పరమగురువుల ప్రబోధాలు (పత్రీజీ) - రూ.160/-**
3) **ధ్యానం (పత్రీజీ) - రూ.60/-**
4) **జ్ఞాన సందేశాలు - రూ.160/-**
5) **పత్రీజీ సందేశాలు - రూ.160/-**
6) **విజ్ఞానసారం - రూ.160/-**
7) **యోగుల సందేశాలు - రూ.160/-**

## YouTube ఛానెల్‌లో ప్రసారమయ్యే తటవర్తి దంపతుల కార్యక్రమాలు

**a) Channel Name : Tatavarthy Veera Raghava Rao.** ఇందులో 2500 పైగా వీడియోలలో తటవర్తి దంపతుల సందేశాలు ఇవ్వడం జరిగింది.

**b)** అలాగే **PMC** వారు కూడా బ్రహ్మర్షి తటవర్తి వీరరాఘవరావు గారి యొక్క **YouTube Channel** ప్రారంభించారు. **Channel Name : Brahmarshi Tatavarthy Veera Raghavarao**

**c)** తటవర్తి దంపతుల దగ్గర ట్రైనింగ్ అయిన మాస్టర్ల సందేశాల కొరకు **Tatavarty Spiritual Trainees** ఛానెల్‌లో చూడండి.

**d) Direct** గా **YouTube app** లోకి వెళ్ళి **search bar** లో **Tatavarthy Veera Raghava Rao** అని టైపు చేస్తే తటవర్తి దంపతుల అన్ని వీడియోలు చూడవచ్చు.

## తటవర్తి దంపతుల Website ద్వారా పొందే సమాచారము

**website address : www.tst.org.in**

**a)** తటవర్తి దంపతుల ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమాల వివరములు మరియు **Google Maps Location** తెలుసుకోవచ్చు.

**b)** తటవర్తి దంపతుల మొత్తం పుస్తకాలు **PDF** రూపంలో కలవు. వాటిని ఉచితంగా **Download** చేసుకోవచ్చు. ఈ పుస్తకాలు తెలుగు, కన్నడ, హిందీ మరియు ఇంగ్లీషు భాషలలో వున్నాయి.

**c)** తటవర్తి దంపతుల సందేశాలు **Concept** వారీగా **YouTube Play lists** రూపంలో ఇవ్వడం జరిగింది.

**d)** తటవర్తి దంపతుల సందేశాల సారాంశము కొటేషన్స్ రూపంలో ఇవ్వడం జరిగింది.

**e)** తటవర్తి దంపతుల ఫోటోలు కూడా చూడవచ్చు.

**5.** భీమవరంలో ప్రతి నెలా 1, 2, 3 తేదీలలో జరిగే ఉచిత ఆత్మజ్ఞాన శిక్షణా తరగతుల రిజిస్ట్రేషన్ కొరకు సంప్రదించవలసిన నెంబరు : **సింధూర, 8555995217**

# తటవర్తి వీరరాఘవరావు గారి రచనలు

1) జీవితశాస్త్రం (మొదటి భాగం) - రూ.130/-
2) జీవితశాస్త్రం (రెండవ భాగం) - రూ.130/-
3) జీవిత సత్యాలు - రూ.130/-
4) భగవంతుడంటే - రూ.130/-
5) సత్యమార్గం - రూ.160/-
6) ఆత్మ శాస్త్రం - రూ.130/-
7) ధ్యాన శాస్త్రం - రూ.130/-
8) భగవద్గీతా సారం - శ్రీ కృష్ణ సందేశం -రూ.160/-
9) ధ్యాన శక్తి - రూ.130/-
10) తెలుసుకోండి - రూ.130/-
11) జీవిత సూక్ష్మాలు - రూ.130/-
12) మరణించకముందే మరణించాలి- రూ.130/-
13) "గైడింగ్" ధ్యానం ఎందుకు కాదు? - రూ.120/-
14) గీతాసందేశం - రూ.120/-
15) ఉపమాన ధ్యాన సందేశాలు -రూ.110/-
16) మెహర్‌బాబా సందేశాలు - రూ.100/-
17) కర్మ సిద్ధాంతం - రూ.80/-
18) ధ్యానమంటే ? - రూ.80/-
19) త్రివిధాలు - రూ.80/-
20) ఉత్తమ పురుషుడు - రూ.80/-
21) శాస్త్రాల అర్థం- అంతరార్థం - రూ.70/-
22) ఆత్మజ్ఞానం ఎందుకు? - రూ.70/-
23) జ్ఞాన జ్యోతి - రూ.70/-
24) జ్ఞాన కుసుమాలు - రూ.70/-
25) మరణం తర్వాత కూడా వచ్చేవి - రూ.70/-
26) షిరిడీ సాయి సందేశాలు - రూ.70/-
27) విద్యార్థుల వికాసానికి ధ్యాన విద్య- రూ.70/-
28) బుద్ధుని సందేశాలు - రూ.70/-
29) భూతదయే దైవత్వం - రూ.70/-
30) దుఃఖ నివారణామార్గం - రూ.60/-
31) బ్రహ్మాజ్ఞానం - రూ.60/-
32) ధ్యానం (పత్రీజీ) - రూ.60/-
33) ధ్యానం వల్లనే జ్ఞానం - రూ.60/-
34) అతీంద్రియ శక్తులు - రూ.60/-
35) ఆలోచించండి - రూ.60/-
36) నిర్వాణ మార్గం - రూ.60/-
37) సంకల్పమంటే? - రూ.50/-
38) ఈ జీవితం ఎందుకు? - రూ.50/-
39) ఆశ్చర్యం... ఆశ్చర్యం - రూ.50/-
40) ఆర్థిక పరిస్థితి పెంచుకోవాలంటే- రూ.50/-
41) సత్యం - రూ.40/-
42) చక్రాలు - రూ.40/-
43) గురువును గుర్తించడం ఎలా? - రూ.40/-
44) భాగవత సన్నివేశాల అంతరార్థం- రూ.40/-
45) మౌన ధ్యానం - రూ.40/-
46)మనం ఇహలోకవాసులమా? పరలోకవాసులమా? -రూ.20/-
47) శాకాహారమే మానవాహారం - రూ.15/-
48) అహింస మరియు శాఖాహారం- రూ.15/-

## తటవర్తి రాజ్యలక్ష్మి గారి రచనలు

1) మరోజన్మ - రూ.160/-
2) జ్ఞానమాల - రూ.70/-
3) దత్తాత్రేయుని 24 మంది గురువులు -రూ.70/-
4) మానవుని కర్తవ్యాలు - రూ.50/-
5) చిత్తవృత్తులు ఎలా ఏర్పడతాయి? - రూ.50/-
6) ప్రీతి,భీతి, నీతి - రూ.40/-

పుస్తకముల కొరకు : తటవర్తి వీర రాఘవరావు, తటవర్తివారి వీధి, భీమవరం-1. ప॥గో॥జిల్లా. ఆం.ప్ర. సెల్ : 9440309812, 9490171853



ఉత్తమ పురుషుడు అంటే చాలా ఉత్తమమైనవాడు, బాగా బుద్ధి పెంచుకున్నవాడు, జ్ఞానం సంపాదించుకున్నవాడు అని తెలుసుకోవాలి.

అంధవిశ్వాసాలు అంటే మూఢ నమ్మకాలు. అంతు చూసిన వారు అంటే మూఢ నమ్మకాలు వదిలేసిన వారు. నిర్వాణ తత్వ విజ్ఞాన మెరిగినవారు అంటే మోక్షం యొక్క గొప్పతనం తెలిసినవారు. భవబంధముల అంటే సంసార బంధం నుండి సదా బదులు చేసిన వారు అంటే బయటపడిన వారు. తృష్ణా రహితుడు అంటే కోరికలు లేనివాడు. ఈ లక్షణాలు ఎవరికైతే వుంటాయో వారు మానవులందరి కంటే గొప్పవాడు వారే ఉత్తమ పురుషుడు.

– తటవర్తి వీరరాఘవరావు

రూ.70/-